

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha


PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 121 పేజీలు : 10+4 వెల : 6.50



అత్యధిక ప్రసవాలు ఆస్పత్రులలోనే: మంత్రి హరీష్ 6లో

తెలంగాణకు ఎంతో చేసిన కేంద్రం: బండి సంజయ్ 7లో

## వివేకా హత్య కేసు

# అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్

ఎట్టకేలకు మంజూరు చేసిన హైకోర్టు

సుప్రీం కోర్టులో సవాల్ చేయనున్న సిబిఐ

అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డి సహా ఈ కేసులో ఇప్పటికే పలువురి అరెస్టు

సుప్రీం కోర్టు, హైకోర్టులో తీవ్రస్థాయి విచారణ

సిబిఐ విచారణకు డుమ్మా కొట్టిన అవినాష్

అనేక నాటకీయ పరిణామాల మధ్య ముందస్తు బెయిలు మంజూరు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభిస్తుందా...? లేదా...? అనే అంశంపై ఆరు రోజులుగా నెలకొన్న ఉత్కంఠ^కు హైకోర్టు బుధవారం ఉదయం తెరదించింది. వివేకా హత్య కేసులో పలుమార్లు అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం తెలిసిందే. ఈ కేసులో అవినాష్ రెడ్డి తండ్రి భా స్కర్ రెడ్డి సహా ఆయన అనుచరులను కూడా అరెస్టు చేయడం విదితమే. అయితే అవినాష్ రెడ్డిని విచారణకు పిలిచిన ప్రతీసారి ఆయనను సిబిఐ అరెస్టు చేస్తుందనే వార్తలు వచ్చినా అలా జరగలేదు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అవినాష్ రెడ్డి మొదట తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఈలోపు హైకోర్టుకు వేసవి సెలవు =లు ప్రకటించారు. దీంతో అవినాష్ రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడా వేసవి సెలవులు ప్రకటించడంతో ఆయన వెకేషన్ కోర్టును ఆశ్రయించగా దీనిపై ఇప్పటి కిప్పుడు విచారించలేమని, తెలంగాణ హైకోర్టు వెకేషన్ కోర్టుకు వెళ్లమని సుప్రీం కోర్టు పేర్కొంది. అయితే తన ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు అయినా సిబిఐ అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని అవినాష్‌రెడ్డి కోరినా అందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. దీని తరువాత అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో మళ్లీ పిటిషన్ దాఖలు చేయగా దీనిని అత్యవసరంగా విచారించలేమని, సిబిఐ అరెస్టు నుంచి కూడా

≫2

## దేశంలో లక్షకోట్లతో గోదాముల సామర్థ్యం పెంపు

మీడియాతో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, మే 31:** గిడ్డంగుల ఏర్పాటు విషయంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల నిలువ కోసం గిడ్డంగుల సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సహకార రంగంలో పెద్ద ఎత్తున గోదాములను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా 700 లక్షల టన్నుల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ పథకం కింద రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం

≫2



బుధవారం హైదరాబాద్‌లో విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

## అర్చకులకు గౌరవభృతి

# 5వేలకు పెంపు

భృతి అర్హత వయసు 75 నుంచి 65 కు తగ్గింపు

మరో 2796 దేవాలయాలకు ధూప, దీప పథకం విస్తరణ

ఆలయాల నిర్వహణ వ్యయం రూ.10వేలకు పెంపు

వేద పాఠశాలల నిర్వహణ కోసం రూ. 2లక్షలు వార్షిక గ్రాంట్

బ్రాహ్మణ పరిషత్‌కు యేటా రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం

తెలంగాణ అర్చకులకు, బ్రాహ్మణులకు కెసిఆర్ వరాల జల్లు

విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే31:** బ్రాహ్మణ సమాజం సంక్షేమం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి నిర్మించిన తెలంగాణ బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా జరిగింది. శేరిలింగంపల్లి మండలంలోని గోపన్‌పల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనంను బుధవారం ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ విధానం సర్వజనసమాదరణ, పేదరికం ఎవరి జీవితాల్లో ఉన్నా వారిని ఆదుకోవాలనే మానవీయ

≫2



# నెమ్మది, నెమ్మదిగా రుతుపవనాలు

నైరుతికి అడ్డంకిగా అల్పపీడనం!

నాలుగు రోజులు ఆలస్యంగా రాష్ట్రంలోకి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** అరేబియా సముద్రంలో జూన్ మొదటి వారంలో ఏర్పడనున్న అల్పపీడనం నైరుతి రుతుపవనాల రాకకు అడ్డంకిగా మారవచ్చని వాతావరణశాఖ అంచనా వేసింది. ఇందువల్ల రాష్ట్రంలోకి ప్రవేశించడం మరో నాలుగైదు రోజులు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ 5వ తేదీన ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడే అల్పపీడనం బలపడి వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉంది. దీని వల్ల కేరళకు నైరుతి రుతుపవనలా రాక ఇబ్బంది లేకపోయినా పురోగతిలో మందకొడితనం కనిపించే అవకాశం ఉందని

≫2

# రేపు బిజెపి సారథ్యంలో 'ఆవిర్భావం'

దేశవ్యాప్తంగా వివిధ రాజ్‌భవన్‌లలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకావిష్కరణ

'ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్' నినాదంతో ముందుకు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు విషయంలో బిజెపి పాత్ర అత్యంత కీలకమని, రాష్ట్ర సాధన కోసం బిజెపి పాల్గొనని ఉద్యమమే లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నాడు కాకినాడు తీర్మానం మొదలుకుని, రాష్ట్ర సాధన వరకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తరువాత, రాష్ట్రాలభివృద్ధి కోసం బిజెపి సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. మొదటి నుంచి బిజెపి చిన్న రాష్ట్రాలకు అనుకూలమే అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత యేడాది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఢిల్లీలో నిర్వహించామన్నారు. ఈసారి గొల్కొండ కోటలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 2వ తేదిన గొల్కొండ కోటపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేయడంతో పాటు సాయుధ బలగాల పరేడ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శంకర్ మహదేవన్, డా. ఆనంద శంకర్ బృందం, మంజులా రామస్వామి బృందం ద్వారా ప్రదర్శనలు ఉంటాయన్నారు. వీరితో పాటు మంగ్లీ, మధుప్రియలు తెలంగాణ సంప్రదాయాన్ని, ఉద్యమాన్ని ప్రతిబింబించే పాటలు పాడతారన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం (లా ఔర్ కహాని థీమ్‌తో పేయింటింగ్, ఫోటో పోటీలు నిర్వహించామన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు ఇలా ప్రతి ఒక్కరూ సర్వస్వాన్ని త్యాగం చేసి పోరాడారని అన్నారు. ఏ ఒక్క కుటుంబమో, ఏ ఒక్క వ్యక్తి కారణంగానే తెలంగాణ రాలేదన్నారు. 1200 మంది అమరుల త్యాగఫలితమే తెలంగాణ అన్నారు. ఉద్యమ సమయంలో జరిగిన ప్రతి ఉద్యమంలోనూ బిజెపి పాత్ర ఉందన్నారు. పార్లమెంటులోనూ సుష్మాస్వరాజ్ నేతృత్వంలోని బిజెపి నాటి అధికార కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ బిల్లు పెట్టే పరిస్థితి తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్రసాధన కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తాను నిరవధిక దీక్ష చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.



రాష్ట్రసాధన అనంతరం ఈ 9 సంవత్సరాలలో తెలంగాణకు కేంద్రం అందించిన సహకారాన్ని వివరిస్తూ త్వరలోనే తెలంగాణ ప్రజల వఉందు పూర్తి వివరాలతో ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. విభజన అంశాల పరిష్కారంలో కేంద్రం అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందన్నారు. రాజ్యాంగ బద్ధంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందన్నారు. ఈవిషయంలో విభేదాలకు తావిచ్చేలా, ప్రజలను రెచ్చగొట్టేలా ఎవరూ వ్యాఖ్యానించకపోవడమే మంచిదన్నారు. దక్షిణ భారతం-ఉత్తర భారతం అంటూ విభేదాలను

≫2



# ఘోర ప్రమాదం

కొత్త జంట సహా నలుగురు సజీవ దహనం

**భోపాల్, మే 31:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాతపడ్డారు. పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా హర్దా జిల్లాలో తెల్లవారుఝామున ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. వేగంగా వెళుతోన్న కారు అదుపుతప్పి కారు చెట్టును ఢీకొట్టడంతో ఇటేవలే వివాహమైన జంటతో సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురుసజీవ దహనమయ్యారనిపోలీసులు తెలిపారు. అగ్నిమాపక

≫2

# ఇడి విచారణకు అంజన్ కుమార్

నేషనల్ హెరాల్డ్ కేసు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసులో సికింద్రాబాద్ మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ బుధవారం నాడు ఢిల్లీలోని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఇంతకుముందు ఒకసారి ఇదే కేసులో ఈడీఎదుట విచారణకు హాజరైన అంజన్ కుమార్ మరోమారు హాజరు కావడం గమనార్హం. అంజన్ కుమార్ యాదవ్ యంగ్ ఇండియన్ ఫౌండేషన్ అనే ఛారిటీ సంస్థకు 20 లక్షల రూపాయల విరాళం ఇచ్చారు. ఈ ఛారిటీ సంస్థ నేషనల్ హెరాల్డ్ పత్రికతో సంబంధం వుందని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకు లకు ఇందులో సంబంధం వుందని వచ్చిన ఆరోపణలపై ఈడీ విచారిస్తుం డడం తెలిసిందే. ఇందులో భాగంగా గత నవంబర్ నెల 23న అంజన్ కుమార్ ఒకసారి ఈడీ ఎదుట విచారణకు హాజరుకాగా తాజాగా మరోదఫా హా జరయ్యారు. అప్పట్లో అంజన్ కుమార్ యాదవ్‌తో పాటు షబ్బీర్ అలీ, గీతా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గాలి అనిల్ కుమార్‌లు హాజరయ్యారు. వీరందరి వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేసింది. బుధవారం విచారణలో అంజన్ కుమార్ యాదవ్‌తో పాటు మరికొందరు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ విచారణపై అంజన్‌కుమార్ స్పందిస్తూ తానుఈడీ ఎదుటవిచారణకు హాజరై వారడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చానని తెలిపారు.

## దేశంలో 27.5 లక్షల మంది

# టెన్త్‌లో ఫెయిల్!

వివిధ బోర్డులు అనుసరిస్తున్న విధానాలే కారణం

స్కూళ్లలో టీచర్ల కొరత, శిక్షణ పొందిన అధ్యాపకులు లేకపోవడం మరో కారణం

కేంద్ర విద్యా శాఖ అధ్యయనంలో వెల్లడి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 27.50 లక్షల మంది విద్యార్థులు 10వ తరగతిలో ఫెయిలయ్యారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ విద్యాశాఖల బోర్డులు అనుసరిస్తున్న విధానాల్లో వ్యత్యాసాల వల్ల ఆయా బోర్డుల పరిధిలో పిల్లల ఉత్తీర్ణతా శాతాల్లో తేడాలున్నాయని అధ్యయనంలో తేలినట్టు కేంద్ర విద్యశాఖ వెల్లడించింది. ప్రమాణాల పరంగా క్షేత్రస్థాయిలోనూ పరిస్థితులు కూడా ఒకేవిధంగా లేకపోవడం ఈ సవాళ్లలో భాగమని పేర్కొంది. పలు కారాణా వల్ల కేవలం ఏడాదిలో దేశవ్యాప్తంగా 35 లక్షల మంది 11వ తరగతిలోకి అడుగుపెట్టలేక పోయారని తెలిపింది. అందులో 27.50 లక్షల మంది 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించకపోగా.. మరో 7.5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని కేంద్ర విద్యాశాఖ జరిపినఅధ్యయనంలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యాశాఖకు సంబంధించి మూడు సెంట్రల్ బోర్డులున్నాయి. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ(సీబీఎస్ఈ), కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జిమినేషన్(సీఐఎస్‌సీఈ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐఓఎస్) బోర్డులున్నాయి. ఇవే కాకుండా అన్ని రాష్ట్రాల్లో వివిధ స్టేట్ బోర్డులు 57 కలిపి మొత్తం 60 స్కూల్ బోర్డులున్నాయి. వివిధ రాష్ట్రాల్లో విద్యార్థులు ఉత్తీర్ణతా శాతాల్లో స్పష్టమైన తేడాలు కనిపించడంతో దేశవ్యాప్తంగా ఉన్న బోర్డుల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ఉపక్రమించినట్టు కేంద్ర విద్య శాఖ సెక్రటరీ సంజయ్‌కుమార్ వెల్లడించారు. అందులో భాగంగా ఉన్న 60 బోర్డుల్లో ప్రమాణాలను విద్య శాఖ పరిశీలించింది. వాటిలో సీబీఎస్‌సీకి సంబంధించిన 50 శాతం మంది విద్యార్థులు ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్ లోనే ఉన్నారు. మరో 50 శాతం మంది మిగిలిన 55 బోర్డుల పరిధిలో ఉన్నట్టు విద్యా శాఖ తేల్చింది సీనియర్ సెకండరీ ఎగ్జామ్స్‌లో మేఘాలయలో 57 శాతం ఉత్తీర్ణత ఉండగా.. కేరళలో అత్యధికంగా 99.85 శాతంగా ఉంది. దేశ వ్యాప్తంగా డ్రాపౌట్స్ అవుతున్న వారిలో 85 శాతం కేవలం 11 రాష్ట్రాల్లోనే ఉంది. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక, అస్సాం, పశ్చిమ బెంగాల్, హరియాణా, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నాయి.రాష్ట్రస్థాయి బోర్డుల్లో ఫెయిల్ కావడానికి స్కూల్స్‌లో సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం..

≫2



బుధవారం కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యాంటి నార్కోటిక్స్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ప్రారంభించిన హోం మంత్రి మహమూద్ అలీ. చిత్రంలో డిజిపి తదితరులు

## సైబర్ నేర నివారణకు

# కొత్త విభాగాలు

కమాండ్ కంట్రోల్‌లో ప్రారంభించిన హోం మంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖ మరో ఘనతను సొంతం చేసుకుంది. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నివారణ, కరుడుగట్టిన నేరగాళ్ల ఏరివేతలో దేశంలోనే మొదటి స్థానంలో వున్న టి. పోలీసు కొత్తగా నార్కోటిక్, సైబర్ నేరాలను అరికట్టేందుకు రెండు విభాగాలను నెలకొల్పింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని టవర్ బిలో యాంటి నార్కోటిక్స్ బ్యూరో, టవర్ బిలోని 2, 3వ అంతస్తులో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో పేరిట నెల కొల్పిన కొత్త

≫2

# అర్చకులకు గౌరవభృతి 5వేలకు పెంపు



బుధవారం హైదరాబాద్‌లో విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభం సందర్భంగా హోమం పూర్ణాహుతిలో పాల్గొన్న సిఎం కెసిఆర్

≫ సంకల్పంతో తెలంగాణప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. బ్రాహ్మణ సదనాన్ని ప్రారంభించుకున్న శుభ సందర్భంలో బ్రాహ్మణ సంక్షేమ కోసం సిఎం కెసిఆర్ వరాల జల్లును కురిపించారు. ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల అందజేస్తున్న గౌరవ భృతిని రూ. 2500నుంచి రూ.5వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ భృతిని పొందే అర్హత వయస్సును సైతం 75 నుంచి 65 సంవత్సరాలకు తగ్గిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645దేవాలయాలకు దూప,దీప, నైవేద్య పథకం వర్తిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా మరో 2796 దేవాలయాలకు సైతం ఈ పథకాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పెంపుతో రాష్ట్రంలో 6,441 దేవాలయాలకు దూప, దీప, నైవేద్యం పథకం కింద నిర్వహణ వ్యయం అందుతుందన్నారు. ఇప్పటి వరకు ధూపదీప నైవేద్య పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అందజేస్తున్న రూ. 6 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ మొత్తాన్ని రూ.10వేల రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం కూడా మీ అందరిని ఎంతో సంతోషపెడుతుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. వేద పాఠశాలల నిర్వహణ కోసం ఇస్తున్న 2లక్షల రూపాయలను ఇకపై వార్షిక గ్రాంట్‌గా అందజేయనున్నట్లు తెలిపారు. ఐటిఎం, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంటు పథకాన్ని కూడా వర్తింపజేసే నిర్ణయాన్ని కూడా తీసుకుంటామని తెలిపారు.

కులానికి పెద్దలైనా బ్రాహ్మణుల్లోనూ ఎంతోమంది పేదలున్నారని, వారిని ఆదుకోవవం తెలంగాణ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. బ్రహ్మజ్ఞానం పొందిన వారికి బ్రాహ్మనత్వం సిద్దిస్తుందని, వేద, వాంగ్మయ, విజ్ఞానాన్ని లోకానికి అందించేవారు, సర్వజన హితం, సర్వజన సుఖం కోరేవారు బ్రాహ్మణులని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానం సర్వజన సమారాధన అని, పేదరికంలో ఉన్న వారందరినీ ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను 2017 ఫిబ్రవరిలో రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని, ప్రతి సంవత్సరం 100కోట్ల రూపాయల నిధులను బ్రాహ్మణ పరిషత్‌కు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులను బ్రాహ్మణుల సంక్షేమానికి ఉపయోగిస్తున్నామని అన్నారు. అనువంశిక అర్చకుల సమస్యను త్వరలో కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు వివేకానంద స్కాలర్ షిప్‌ను అందిస్తున్నామని, ఇప్పటి వరకు 780మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌తో లబ్ధిపొందినట్లు తెలిపారు. పేద బ్రాహ్మణుల జీవనోపాధి నిమిత్తం బ్రాహ్మిణ్ ఎంపవర్‌మెంట్ స్కీమ్ ఆఫ్ తెలంగాణ స్టేట్ పథకాన్ని ప్రారంభించి, అర్హులైన బ్రాహ్మణులకు రూ.5లక్షల గ్రాంట్‌ను అందిస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 150కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించిందన్నారు.

విప్రహిత బ్రాహ్మణ సదన్ కోసం 9ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించామని, 12కోట్ల వ్యయంతో ప్రస్తుతం నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ బ్రాహ్మణ సదన్ ఆధ్యాత్మిక, దార్మిక, వైదిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రానికి వచ్చే పీఠాధిపతులు, ధర్మాచార్యుల విడిది కేంద్రంగా బ్రాహ్మణ సదన్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. పేద బ్రాహ్మణుల కళ్యాణాల కోసం బ్రాహ్మణ సదన్‌లోని కళ్యాణ వేదిక ఉపయోగపడుతుందన్నారు. కుల,మతాలకు అతీతంగా పేదల ఇళ్లలో శుభాశుభ కార్యక్రమాల కోసం పురోహిత సేవలు కోరితే ఈ సదనం నుంచి పురోహిత బ్రాహ్మణులు వెళ్లి ఉచితంగా వారి ఇంట్లో కార్యక్రమాన్ని జరిపించి రావాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. వివిధ క్రతువులు, ఆలయ నిర్మాణాలు, ఆగమ శాస్త్ర నియమాలు, దేవతా ప్రతిష్టలు వివిధ వ్రతాలకు సంబంధించిన ఓ సమగ్రమైన లైబ్రరీ ఈ సదనంలో ఏర్పాటు కావాలన్నారు.ఆయా వైదిక కార్యక్రమాలకు సంబంధించిన అరుదైన పుస్తకాలు,డిజిటల్ వీడియోలు ఈ లైబ్రరీలో లభిస్తాయన్నారు. వేదశాస్త్ర విజ్ఞాన కేంద్రంగా, ఆధ్యాత్మిక చైతన్య క్షేత్రంగా, నిత్యం భారత,భాగవత, రామయాణాది కావ్య ప్రవచనాలకు వేదికగా, కళలకు కొలువుగా బ్రాహ్మణ సదనం విలసిల్లాని ఆయన అభిలాషించారు. సూర్యపేటలో డాక్టర్ ఎ.రామయ్య ఇచ్చిన ఒక ఎకరం స్థలంలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వం నిర్మాణం చేసిందని, త్వరలోనే ప్రారంభోత్సవం చేపడుతామని పేర్కొన్నారు. ఖమ్మం, మధిర,బీచుపల్లి ప్రాంతంలో బ్రాహ్మణ భవనం నిర్మాణ దశలో ఉందన్నారు. మెదక్ జిల్లా కొచ్చారంలో మల్లినాథ సూరి పేరున సంస్కృత విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి. రమణాచారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సిఎస్ ప్రారంభోపన్యాసంతో సభ ప్రారంభమైంది. అనంతరం ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషనన జాతీయ అధ్యక్షులు కేరళకు చెందిన ప్రదీప్ జ్యోతి మాట్లాడారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అత్యంత గొప్పగా బ్రాహ్మణ సంక్షేమం కోసం చేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారీ, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మికాంతరావు, మాజీ చీఫ్ సెక్రెటరీ, ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, మాజీ డిజిపిలు అనురాగ్ శర్మ, అరవిందరావులతో పాటు పురాణం సతీష్, దేవి ప్రసాద్, జస్టిస్ భాస్కర్‌రావు, దేశపతి శ్రీనివాస్, శృంగేరీ పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతీ స్వామి, కంచికోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సర్వసతి తదితర పీఠాధిపతులు, ద్వాదశ జ్యోతిర్లింగ అర్చకులు పాల్గొన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 438137
2nd Prize Rs.7000/- 75940
3rd Prize Rs.3500/-
05631 07474 14026 16132 18747
20224 31010 71336 92742 96089
4th Prize Rs.200/-
0414 1704 1945 2208 3100 6783 8910
8915 9171 9659
5th Prize Rs.100/-
0145 0229 0876 3009 3861 5007 7059
8436 9132 9328
6th Prize Rs.50/-
0044 1282 2975 5212 6130 7065 9174
0081 1410 3044 5274 6154 7291 9215
0132 1496 3203 5290 6318 7449 9433
0138 1611 3295 5311 6348 7487 9441
0225 1648 3492 5360 6365 7509 9495
0443 1827 3530 5412 6369 7548 9661
0485 1885 3836 5476 6380 7592 9695
0569 1916 4135 5511 6391 7614 9704
0704 2121 4168 5611 6433 7814 9714
1000 2369 4357 5630 6690 7909 9941
1115 2403 4422 5747 6693 8377
1121 2431 4475 5839 6710 8452
1167 2556 4527 5896 6748 8520
1217 2852 4837 5902 6794 8663
1236 2910 4982 6105 6950 8924

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 623994
2nd Prize Rs.7000/- 31364
3rd Prize Rs.3500/-
20153 21847 27931 34544 45670
54217 57485 64080 70026 78050
4th Prize Rs.200/-
0009 0029 0094 5638 6763 7558 7976
7999 8127 8510
5th Prize Rs.100/-
0332 0713 2586 5996 6950 7128 7302
8721 8801 9424
6th Prize Rs.50/-
0111 1506 3056 4265 6373 7414 9022
0162 1522 3170 4266 6436 7462 9100
0319 1640 3184 4525 6498 7477 9156
0455 1669 3253 4557 6500 7665 9279
0456 1682 3302 4891 6528 7897 9330
0545 1854 3351 5095 6638 7934 9457
0576 1890 3493 5143 6707 7989 9561
0580 2108 3655 5196 6756 8030 9645
0726 2128 3719 5209 6790 8063 9656
0875 2267 3858 5211 6877 8126 9762
0886 2488 3896 5303 7141 8165
1140 2538 3929 5369 7189 8397
1147 2650 4003 5457 7214 8608
1306 2777 4092 5845 7278 8850
1328 2881 4110 6255 7353 8851

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 721326
2nd Prize Rs.7000/- 71223
3rd Prize Rs.3500/-
05307 10255 24091 32254 35531
36855 51545 53123 80997 88204
4th Prize Rs.200/-
0183 1040 2112 2509 2571 3593 5184
5790 7822 9641
5th Prize Rs.100/-
0080 0661 2313 3854 4470 4885 5144
5616 6544 9030
6th Prize Rs.50/-
0105 2019 3391 4498 6256 7833 8908
0374 2408 3447 4506 6264 7847 8923
0606 2428 3505 4719 6334 7851 8985
0616 2598 3568 4788 6607 7983 9096
0918 2653 3707 4869 6734 8045 9221
0960 2669 3803 5094 6798 8098 9352
0985 2801 3806 5204 6946 8156 9559
1077 2853 3808 5266 6999 8262 9589
1262 2931 3871 5501 7130 8412 9702
1588 2938 4094 5520 7305 8459 9976
1614 3056 4156 5584 7332 8503
1694 3120 4199 5673 7383 8533
1767 3133 4429 5974 7540 8674
1998 3187 4436 6089 7642 8753
1999 3250 4454 6165 7709 8772

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 829541
2nd Prize Rs.7000/- 70796
3rd Prize Rs.3500/-
24187 30179 43913 51690 52489
61605 74326 79120 85087 94202
4th Prize Rs.200/-
1102 1296 1769 2876 3604 3659 4726
7833 8050 8451
5th Prize Rs.100/-
1472 2032 2230 3595 4528 6667 8426
8889 9706 9794
6th Prize Rs.50/-
0155 1751 2979 5122 6580 7918 9247
0193 1791 3222 5456 6587 8095 9581
0374 2001 3262 5557 6593 8150 9599
0467 2184 3297 5586 6604 8166 9675
0525 2385 3328 5591 6608 8308 9682
0566 2432 3384 5766 6681 8317 9782
0794 2499 3769 5807 6734 8448 9809
0914 2588 3794 5840 6804 8519 9875
1070 2676 3986 5894 6833 8565 9939
1149 2686 4072 6027 6858 8780 9955
1153 2725 4138 6028 6861 8911
1313 2765 4143 6043 7290 8916
1358 2778 4555 6357 7682 9081
1460 2803 4879 6572 7737 9169
1703 2893 4955 6578 7744 9222

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 962485
2nd Prize Rs.7000/- 38109
3rd Prize Rs.3500/-
05054 07704 18884 42787 55326
56668 60257 73958 86225 91522
4th Prize Rs.200/-
0158 0400 0591 1312 1591 2461 4923
5032 7116 7500
5th Prize Rs.100/-
1226 1752 2698 4488 4639 5164 5363
5548 7288 9619
6th Prize Rs.50/-
0149 1733 3082 4930 6701 7866 9163
0167 1745 3527 5016 6758 7902 9169
0240 2043 3542 5030 6782 7931 9356
0428 2121 3608 5516 6844 8042 9389
0433 2235 3712 5529 6852 8048 9418
0454 2311 3789 5787 6929 8315 9682
0526 2334 3806 6003 6963 8402 9689
0531 2422 3916 6170 7073 8485 9916
0570 2447 4057 6221 7106 8586 9944
0604 2570 4364 6400 7124 8640 9971
0712 2588 4567 6406 7230 8945
1282 2621 4583 6524 7447 9020
1324 2866 4586 6531 7473 9028
1388 2941 4606 6569 7673 9056
1462 3035 4710 6599 7682 9148

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 432753
2nd Prize Rs.7000/- 06050
3rd Prize Rs.3500/-
17184 42122 46832 61810 77031
78280 84173 86675 97424 97793
4th Prize Rs.200/-
1184 3010 3555 3932 6315 6868 7801
8365 8789 9327
5th Prize Rs.100/-
0017 1241 1878 3255 4267 5022 6666
7521 9049 9254
6th Prize Rs.50/-
0250 1390 2690 4219 5242 7258 8912
0387 1495 2996 4226 5565 7300 9180
0388 1544 3027 4371 5609 7371 9440
0402 1588 3128 4509 5824 7416 9600
0616 1652 3360 4591 5880 7532 9601
0667 1662 3382 4732 5923 7535 9607
0697 1870 3407 4746 5970 7935 9686
0729 1937 3427 4760 6123 8250 9731
0788 2273 3449 4764 6231 8319 9923
0934 2275 3456 4775 6268 8526 9990
1033 2329 3462 4866 6412 8538
1034 2336 3562 4892 6537 8554
1037 2352 3879 4895 6964 8624
1090 2401 3941 4922 7035 8715
1338 2618 4194 5116 7151 8800

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 237284
2nd Prize Rs.7000/- 47002
3rd Prize Rs.3500/-
08700 09514 14615 34094 58913
62783 71207 73007 84370 89630
4th Prize Rs.200/-
0746 2346 4075 4278 4986 5421 6067
6601 6965 9040
5th Prize Rs.100/-
0134 3748 3900 4679 5038 6843 7255
7535 9266 9623
6th Prize Rs.50/-
0396 2268 4078 5459 6834 8294 9048
0446 2354 4248 5907 6893 8326 9292
0618 2495 4322 6126 7026 8335 9369
0688 2544 4337 6173 7032 8390 9616
0941 2767 4376 6191 7118 8487 9622
0975 2846 4453 6198 7164 8515 9629
1273 2849 4828 6208 7339 8556 9656
1711 2934 4874 6393 7357 8564 9663
1798 3030 4880 6416 7375 8587 9870
1804 3111 4914 6466 7505 8781 9919
1887 3534 5059 6547 7814 8796
1892 3548 5070 6570 7845 8861
1972 3674 5278 6760 7851 8936
2063 3994 5338 6763 8078 8943
2091 4064 5367 6780 8184 9018

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 945988
2nd Prize Rs.7000/- 60081
3rd Prize Rs.3500/-
06132 14753 22763 41868 43871
55034 70490 78584 80951 92274
4th Prize Rs.200/-
2358 3388 3854 4176 4353 4700 5129
5686 9353 9562
5th Prize Rs.100/-
0796 1009 1884 2979 3736 3913 4224
4554 6905 7831
6th Prize Rs.50/-
0088 2047 3237 4900 6155 7626 8964
0137 2287 3350 4923 6412 7629 8972
0246 2329 3468 5064 6652 7630 9179
0345 2618 3507 5080 6734 7675 9372
0354 2688 3806 5180 6742 7858 9419
0766 2715 3981 5204 6794 7865 9636
0942 2816 4265 5369 6798 7880 9706
1093 2857 4313 5637 6825 7937 9733
1263 2874 4318 5638 6831 8315 9778
1273 3018 4434 5646 6855 8341 9810
1453 3040 4457 5661 6874 8391
1485 3043 4626 5779 6884 8434
1921 3102 4641 5875 7057 8441
1954 3107 4660 5969 7264 8510
1966 3154 4671 6092 7274 8637

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 166140
2nd Prize Rs.7000/- 56507
3rd Prize Rs.3500/-
15110 26070 31669 36386 57159
65383 69225 79973 84210 94404
4th Prize Rs.200/-
1455 2048 2322 3306 4316 4460 5024
5073 5838 6949
5th Prize Rs.100/-
0620 1211 1594 2609 4613 4628 5035
5408 7945 9189
6th Prize Rs.50/-
0035 1477 3109 4629 6605 7689 9030
0183 1549 3154 4631 6615 7712 9048
0260 1683 3221 4904 6641 7740 9073
0370 1755 3273 4928 6689 7888 9108
0534 1797 3428 5191 6826 7990 9175
0683 1970 3515 5230 6894 8027 9226
0767 2139 3687 5325 6986 8032 9348
0770 2258 3699 5361 7007 8299 9619
0808 2287 3742 5516 7119 8359 9655
0902 2467 3963 5637 7376 8520 9971
0923 2676 3994 5935 7432 8752
1115 2721 4098 5998 7561 8833
1151 2774 4248 6024 7577 8890
1203 3033 4301 6167 7668 8913
1237 3048 4461 6515 7676 9025

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 146822
2nd Prize Rs.7000/- 34112
3rd Prize Rs.3500/-
11326 16845 27104 51602 72109
77017 86208 90598 91979 95178
4th Prize Rs.200/-
0484 1862 2564 3630 4114 4876 5277
6587 7076 9322
5th Prize Rs.100/-
3915 3925 5046 6792 7773 7810 7814
8506 8726 9728
6th Prize Rs.50/-
0119 1553 2598 4335 5911 7194 8919
0166 1634 2781 4340 6085 7196 8926
0298 1639 2903 4344 6213 7265 9031
0350 1772 3065 4393 6254 7507 9088
0368 2020 3334 4474 6303 7561 9388
0751 2080 3447 4490 6365 7632 9496
0752 2098 3683 4529 6368 7699 9518
0783 2159 3729 4579 6506 8066 9565
0799 2185 3811 4631 6584 8309 9713
0853 2189 3857 4733 6610 8362 9997
0873 2230 3958 4837 6834 8365
1324 2326 3991 4921 6870 8737
1364 2374 4094 5012 7003 8833
1397 2452 4190 5250 7031 8882
1533 2558 4231 5343 7052 8885

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:31/05/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 824828
2nd Prize Rs.7000/- 79179
3rd Prize Rs.3500/-
13386 24210 35602 46530 57136
57810 68251 81426 81733 92441
4th Prize Rs.200/-
0930 1272 1464 1589 2322 3027 4475
7067 7750 9227
5th Prize Rs.100/-
1138 1779 3702 4903 5313 5608 6518
8462 9941 9974
6th Prize Rs.50/-
0015 2020 3526 5447 6631 7831 9331
0332 2180 3789 5527 6640 7885 9368
0358 2664 4254 5576 6645 8011 9416
0488 2737 4317 5627 6714 8075 9462
0661 2831 4321 5654 6984 8215 9475
0714 2877 4366 5686 7083 8491 9543
0863 2955 4602 5689 7178 8504 9587
1105 3054 4797 5833 7204 8755 9593
1198 3094 4953 5954 7272 8788 9631
1287 3121 5065 6116 7353 8789 9687
1324 3149 5227 6217 7457 8900
1372 3311 5246 6220 7521 8912
1490 3436 5290 6229 7586 9023
1977 3456 5322 6463 7747 9288
1978 3523 5372 6540 7782 9313

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 745509
2nd Prize Rs.7000/- 89214
3rd Prize Rs.3500/-
12388 23248 23590 34538 45830
56225 67375 78767 89450 91294
4th Prize Rs.200/-
0301 1538 2259 2588 2955 3606 4690
6013 8341 8705
5th Prize Rs.100/-
0489 2290 2408 3243 7144 7301 7398
7822 8710 8728
6th Prize Rs.50/-
0016 1374 2600 4611 5715 7369 8871
0143 1409 2902 4792 5722 7562 8948
0210 1445 2945 4805 5811 7689 8979
0421 1564 3153 4849 5839 7699 9090
0652 1717 3188 4894 5950 7726 9134
0658 1722 3254 4940 6335 7948 9542
0832 1845 3288 5027 6408 7950 9560
1093 1865 3579 5069 6430 8045 9665
1100 1875 3768 5184 6627 8291 9714
1161 1924 3773 5196 6669 8293 9841
1229 2165 3815 5231 6993 8441
1232 2392 3850 5463 7005 8564
1318 2454 3896 5496 7231 8731
1330 2466 4259 5526 7306 8795
1343 2536 4511 5554 7365 8867

# అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్

≫ మినహాయింపు ఇవ్వలేమని ధర్మాసనం పేర్కొంది. దీంతో అవినాష్ రెడ్డి మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా రెండు రోజుల పాటు వాదనలు జరిగాక చివ రగా ఈ కేసును తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో అత్యవసరంగా విచారించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈలోపు సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని మూడు సార్లు విచారణకు పిలవగా అయన అనేక కారణాలు చూపుతూ దుమ్మా కొట్టారు. ఇదే సమయంలో అవినాష్ తల్లి అనారోగ్యం పాలవడంతో ఆమెను కర్నూలులోని విశ్వ భారతి ఆసుపత్రిలో వారం రోజుల పాటు చేర్చి చికిత్స అందించారు. ఇదే సమయంలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు కర్నూలుకు వెళ్లగా అక్కడి పరిస్థితుల నేపథ్యంలో వెనుదిరిగారు. ఇలా అనేక నాటకీయ పరిణామాల మధ్య మే నెల 26వ తేదీన అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో వాదన లు మొదలయ్యాయి. మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది, ఆ తరువాత వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది, చివరకు సిబిఐ తరపున అదన పు సోలిసిటర్ జనరల్ తమ వాదనలను వినిపించారు. ఈ వాదనలు ముగిసేసరికి రెండు రోజుల సమయం పట్టింది. దీంతో మే నెల 27వ తేదీన అవినాష్ రెడ్డి ముం దస్తు బెయిల్‌పై వాదనలు పూర్తయిన తరువాత దీనిపై మే నెల 31వ తేదీన తీర్పును వెలువరిస్తామని, అప్పటి వరకు కడప ఎంపిని అరెస్టు చేయరాదని ధర్మాసనం మ ధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో అవినాష్ రెడ్డికి తాత్కాలిక ఊరట లభించింది. కాగా దీనిపై హైకోర్టు ధర్మాసనం బుధవారం ఉదయం తీర్పును వెలువరిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం విధించిన షర తులు ఇలావున్నాయి. ఆయన దేశం విడిచి వెళ్లరాదు. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి వుంటుంది. సిబిఐ విచారణకు అవినాష్ రెడ్డి సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయరాదని హైకోర్టు ఆదేశించింది. ఒకవేళ అవినాష్ రెడ్డిని సిబిఐ అధికా రులు అరెస్టు చేస్తే ఐదు లక్షల రూపాయల పూచీకతుపై విడుదల చేయాలి. హైకోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయవచ్చని హైకో ర్టు పేర్కొంది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సిబిఐ సవాల్**

ఇదిలావుండగా అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడంపై సిబిఐ అధికారులు అసంతృప్తితో వున్నారని సమాచారం. దీనిపై వారు బుధవారం నాడు హైకోర్టు వద్ద న్యాయవాదులతో కలిసి వచ్చినా మీడియాతో ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే దీనిపై తీర్పు కాపీని పూర్తిగా పరిశీలించిన తరువాత సుప్రీం కోర్టులో సవాల్ చేయాలని వారు నిర్ణయించుకున్నట్లు సమాచారం

**హైకోర్టులో సునీతా రెడ్డి మోమో దాఖలు...అవినాష్ రెడ్డి న్యాయవాదిపై చర్యలకు డిమాండ్**

కాగా అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభించిన సమయంలోనే వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి బుధవారం నాడు తెలంగాణ హైకోర్టులో మెమో దాఖలు చే శారు. ఈ మెమోలో అవినాష్ రెడ్డి న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అవినాష్ రెడ్డి తల్లికి ఎలాంటి ఆపరేషన్ జరగలేదని, ఈ విషయంలో ఆయన తరపు న్యాయవాది అబద్దం చెప్పారని సునీతా రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అవినాష్ రెడ్డిపైనా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అయితే సునీతా రెడ్డి మెమోను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు.

# నేర నివారణకు కొత్త విభాగాలు

≫ విభాగాలను రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖ శా ంతి భద్రతలతో పాటు అనేక అంశాలలో దేశంలోనే మొదటి స్థానంలో వుందని, కొత్తగా ఏర్పాటైన యాంటి నార్కోటిక్స్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలతో మరి ంత బలోపేతం అవుతుందని తెలిపారు. దేశంలో మాదకద్రవ్యాల కేసులు ఎక్కువవుతుండడం అన్ని వర్గాలను ఆందోళనకు గురిచేస్తుందని, ఇదే సమయంలో ఎందరో అమాయకులు డ్రగ్స్ ఉచ్చులో చిక్కుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వీటికి ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం వుందని హోం మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు సిఎం కెసిఆర్ అనేక సాహోసపేత నిర్ణయాలను తీసుకున్నారని, ఇం దులో భాగంగానే యాంటి నార్కోటిక్స్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలు ఏర్పాటయ్యాయని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల కేసులను విచారించేందుకు నార్కోటిక్ బ్యూరో పనిచేస్తుందని, ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనిచేస్తుందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల ఉచ్చులో యు వత చిక్కుకోకుండా చూసేందుకు నార్కోటిక్ బ్యూరో తమ వంతు కృషి చేస్తుందని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేయూతనందిస్తుందని మహమూద్ అలీ అన్నారు. నార్కోటిక్ బ్యూరో అధిపతిగా సిటీ కొత్వాల్ ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇంఛార్జిగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీపెన్ రవీంద్ర బాధ్యతలను నిర్వర్తిస్తారని హోం మంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఏడాది క్రితం ఏర్పాటైన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ మెరుగైన ఫలితాలను ఇస్తోందని, కొత్తగా రాష్ట్రస్థాయిలో ఏర్పాటవుతున్న నార్కోటిక్ బ్యూరో కూడా ఇదే స్థాయిలో ఫలితాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నివారణలోనూ కొత్త విభాగం మంచి ఫలితాలను సాధిస్తుందని ఆయన అన్నారు. కొత్తగా ఏర్పాటైన రెండు విభాగాల్లో పనిచేసేందుకు తగినంత సుశిక్షుతులైన సిబ్బంది, అధికారులను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో ఈ తరహా విభాగాలు ఏర్పాటవడం ఇదే తొలిసారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్, సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్ రవీంద్ర, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్, సిఐడి చీఫ్ మ హేష్ భగవత్, నిఘా విభాగం అధిపతి అనిల్ కుమార్, సీనియర్ పోలీసు అధికారులు అభిలాష్ బిస్త్, స్వాతి లక్రా తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో యాంటి నార్కోటిక్స్ బ్యూరో అధిపతిగా సిటీ కొత్వాల్ ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో బాస్‌గా సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్ రవీంద్రలు బాధ్యతలు చేబట్టారు. ఈ సందర్భంగా వీరిద్దరిని హోం మంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీ కుమార్ తదితరులు అభినందించారు.



రాజస్థాన్‌లోని పుష్కర్‌లో బ్రహ్మ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేసిన ప్రధాని మోడీ

# రేపు బిజెపి సారథ్యంలో 'ఆవిర్భావం'

≫ ప్రోత్సాహించేందుకు పనిచేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. తమిళనాడుకు చెందిన సెంగోల్‌ను ప్రతిష్ఠించడం, కాశీ- తమిళ్ సంగమం, తమిళ్- సౌరాష్ట్ర సంగమం, కాశీ-తెలుగు సంగం, కశ్మీర్- తెలుగు సంప్రదాయాలను కలిపి వితస్తా కార్యక్రమం వంటివెన్నో చేపడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో బిజెపి నేతల మధ్య విబేదాలు లేవన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా ఈ వివాదాలను సృష్టిస్తున్నారన్నారు. నాయకులు పార్టీకి ఎంత ముఖ్యమో, ప్రజల్లోనూ పార్టీని గెలిపించాలనే ఆలోచన అంతే ముఖ్యమన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాజ్‌భవన్‌లలోనూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు.

# దేశంలో లక్షకోట్లతో గోదాముల సామర్థ్యం పెంపు

≫ తెలిపింది. సంబంధిత వివరాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. దేశంలో ప్రస్తుతం గిడ్డంగుల సామర్థ్యం 1450 లక్షల టన్నులుగా ఉందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. రాబోయే అయిదేళ్లలో దాన్ని 2.150 లక్షల టన్నులకు పెంచాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సహకార రంగంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిలువ కార్యక్రమంగా దీన్ని అభివర్ణించారు. ప్రతి జిల్లాలో 2 వేల టన్నుల సామర్థ్యంతో గోదాములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాల వృథాను తగ్గించేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు అనురాగ్ తెలిపారు. గిడ్డంగుల సదుపాయం లేక ఆహార ధాన్యాలు వృధా అవుతున్నాయన్నారు. ఈ గోదాముల ఏర్పాటు ద్వారా నష్టానికి తమ ఉత్పత్తులను రైతులు విక్రయించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. దిగుమతులు తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని తెలిపారు. రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు ఆహార భద్రతకు ఢోకా ఉండదని చెప్పారు. దేశంలో ఏటా 3100 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండుతుండగా కేవలం 47 శాతం ఉత్పత్తులను మాత్రమే నిలువ చేయడానికి ఆవకాశం ఉంటోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తులస్టోరేజి పథకానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కేంద్ర మంత్రి వివరించారు ఇందుకుగాను సుమారు లక్షకోట్ల రూపాయలు ఖర్చువుతుందన్నారు. రెండువేల టన్నుల సామర్థ్యంతోప్రతి బ్లాక్‌లోను గోదాములు నిర్మిస్తామని చెప్పారు. సహకార రంగంలోనే ఈ గోదాముల వ్యవస్థను పటిష్టంచేస్తామన్నారు. దేశంలోప్రస్తుతం లక్షకుపైగా ప్రాథమికవ్యవసాయ సహకార సొసైటీలుపనిచేస్తున్నాయని వాటిలో 63వేలు మాత్రమే కొనసాగుతున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

**1-6-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
ద్వాదశి ఉ.10-59; స్వాతి తె.05-20
వర్జ్యం ఉ.10-27 ల 12-05
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్మహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం. శత్రు సమస్యలు తీరిపోతాయి.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కర్కాటకం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు తీరుతాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా వుంటుంది. సామాన్య ధన లాభం.

**మకరం:** వృథా సంచారం చేస్తారు. పని వత్తిడి ఎక్కువగా ఉంటుంది.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు లాభదాయకం.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఘోర ప్రమాదం

≫ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైందని పేర్కొన్నారు. మృతుల్లో ముగ్గురు మగవాళ్లు, ఒక మహిళ ఉన్నారని తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన జంటకు ఆరు నెలల క్రితమే వివాహమైందని చెప్పారు. తదుపరి విచారణ కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతవారమే మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో స్లీపర్ బస్సు ట్రాలీని ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. మరో 15 మంది గాయపడ్డారు. బస్సు అహ్మదాబాద్‌కు ప్రయాణికులతో వెళుతుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది.

# రుతుపవనాలు

≫ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కేరళ పరిసరాల్లో వర్షాలు కురుస్తుండడం, అరేబియా సముద్రంలో నైరుతి గాలుల వేగం పెరగడంతో జూన్ రెండు, మూడు తేదీల్లోనే రుతుపవనాలు కేరళకు వచ్చే వీలుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వేళ అల్పపీడనం బలపడి తుపానుగా మారితే నైరుతి రుతుపవనాల విస్తరణపై ప్రభావం చూపనుంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న తరువాతనే జూన్ 10 తర్వాత రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని భావిస్తోంది. మరోపక్క నైరుతి రుతుపవనాల్లో ఎట్టకేలకు కదలిక వస్తోంది. వారం రోజుల క్రితం రుతుపవనాలు అండమాన్ సముద్రం, దక్షిణ బంగాళాఖాతంలోకి సకాలంలోనే ప్రవేశించాయి. తర్వాత అవి ఊహించిన దానికంటే నెమ్మదిగా కదులుతున్నాయి. గురువారం నుండి అవి చురుకుదనాన్ని సంతరించుకోనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఒకటి, రెండు రోజుల్లో ఈ రుతుపవనాలు మాల్దీవులు, కొమరిన్ ప్రాంతాలతో పాటు, నైరుతి, ఆగ్నేయ, మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు, అనంతరం మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

# టెన్త్‌లో ఫెయిల్!

≫ శిక్షణ పొందిన వారు లేకపోవడం కారణాలుగా అధ్యయనం వెలుగు చూశాయి. వివిధ స్టేట్ బోర్డు ఫలితాల్లో వ్యత్యాసాలను పరిశీలించేందుకుగాను ఆంధ్రప్రదేశ్, అస్సాం, కర్ణాటక, కేరళ, మణిపూర్, ఒడిషా, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో 10, 12 తరగతుల ఫలితాలను అధ్యయనం విశ్లేషించింది. అయితే సెకండరీ, హైయ్యర్ సెకండరీ బోర్డులను కలిపి ఒకే బోర్డుగా మార్చడం విద్యార్థులకు దోహదపడుతాయని విద్యా శాఖ తెలిపింది. వివిధ బోర్డుల్లో సిలబస్ వేర్వేరుగా ఉండటం జాతీయస్థాయి ఎంట్రెన్స్ పరీక్షల్లో విద్యార్థులకు ఆటంకంగా మారినట్టు కేంద్ర విద్యా శాఖ గుర్తించింది.

## బీర్ల అమ్మకాల్లో ఆల్ టైం రికార్డ్

### మే నెలలో 7 కోట్ల 44 లక్షల విక్రయాలు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** బీర్ల అమ్మకాల్లో తెలంగాణ ఆల్ టైం రికార్డు సాధించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత బీర్ల అమ్మకాలు ఇంత అత్యధికం కావడం విశేషం. మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 7 కోట్ల 44 లక్షల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ లెక్కన రోజుకు 24 లక్షల బీర్లు అమ్ముడు అయ్యాయి. గతంలో అంటే 2019 సంవత్సరం మే నెలలో బీర్లు అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. ఆ నెలలో తెలంగాణ మొత్తం మీద 60 లక్షల బీర్ కేసుల అమ్మకం జరిగింది. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేసే బీర్ల అమ్మకాలు జరగడం విశేషం. సాధారణంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నెల 28 నుండి 30 లక్షల కేసుల బీర్లు అమ్ముడు అవుతుంటాయి. వేసవి కాలంలో వీటి అమ్మకాలు బాగా పెరగడం సర్వసాధారణం. అయితే ఈసారి మాత్రం రోజుకు 24 లక్షల బీర్ల చొప్పున 31 రోజుల్లో 7 కోట్ల 44 లక్షల బీర్లు కొనుగోళ్లు జరగడం రాష్ట్ర చరిత్రలో ఒక రికార్డుగా నిలిచింది.

## రవాణా శాఖ సర్వర్ డౌన్

### నిలిచిన వాహనాల రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా రవాణా శాఖ సర్వర్ డౌన్ అయింది. బుధవారం ఉదయం నుండి సర్వర్ మొరాయిస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. దీంతో పాటు రవాణా శాఖకు చెందిన పలు సేవలకు అంతరాయం ఏర్పడటం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రవాణా శాఖ వెబ్ సైట్‌లో వాహనాల వివరాలు కనిపించకపోవడంతో కొత్త వాహన దారులు ఇక్కట్లు గురయ్యారు. స్లాట్ బుక్ చేసి రిజిస్ట్రేషన్ కోసం పలువురు ఎదురు చూశారు. ఉదయం నుండి కార్యకలాపాలు నిలిచిపోవడంతో రవాణా శాఖ కార్యాలయాల్లో కొత్త వాహనదారులే కాకుండా వివిధ సేవల నిమిత్తం వచ్చే వారితో కిటకిటలాడాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది. తమ వాహనాలను ఎప్పుడు రిజిస్ట్రేషన్ అవుతాయోనని రవాణా శాఖ కార్యాలయాల వద్ద వాహనాదారులు పడిగాపులు కాశారు. త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపధ్యంలో సాంకేతిక టీమ్ సర్వర్ లో ఏర్పడిన ఇబ్బందిని పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేసింది. కాగా సర్వర్‌లో సాంకేతిక సమస్య తలెత్తిందని రవాణా శాఖ కమిష నరేట్ అధికారులు తెలిపారు. బుధవారం స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ కాని వాహనదారులకు మరో రోజు స్లాట్ కేటాయిస్తామని స్పష్టం చేశారు. దానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖ చేపడుతుందని, వీలైనంత త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గురువారం నుండి యదావిధిగా రవాణా శాఖ కార్యాలయాల్లో అన్ని రకాల సేవలు అందు బాటులోకి వస్తాయని వెల్లడించారు.

## పెరిగిన కందిపప్పు ధర

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు. రేట్లు పెరిగిపోయే, ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు మార్కెట్లో పెరుగుతున్న నిత్యావసరాల రేట్లతో సామాన్యుడు అల్లాడిపోతున్నారు. కిరాణా షాపుల్లోనే ఏ వస్తువు ముట్టుకున్నా రేట్లు మండిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా కందిపప్పు రేటు కూడా కొండెక్కింది. నిన్న మొన్నటి వరకూ నూనెల ధరలతో అల్లాడిన సామాన్యులకు ఇప్పుడు కందిపప్పు భయం పెడుతోంది. రెండు నెలల క్రితం కిలో కందిపప్పు 100 రూపాయలు ఉండేది. అయితే రిటైల్ మార్కెట్లో ప్రస్తుతం 140 రూపాయలకు పెరిగిన ధర 180 రూపాయల వరకూ చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గత ఏడాది దేశంలో 43.4 లక్షల టన్నుల కందిపప్పును పండించగా, మరో 15 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నారు. అయితే ఈ ఏడాది మాత్రం దిగుబడి 38.9 లక్షల టన్నులు దాటు లేదనీది కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. కేంద్రం క్వింటాల్ కందిపప్పును 6,600 రూపాయలు చొప్పున కనీస మద్దతు ధర ప్రకటించింది. కానీ ప్రస్తుతం క్వింటాల్ కందిపప్పు 10 నుండి 12 వేల రూపాయల మేర రేటు పలుకుతోంది.

## యాసంగి పంటను కొనకుండా కల్లాల వద్దనే రైతులను కాటికి పంపుతున్న కెసిఆర్

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** వరి వేస్తే ఉరేనన్న మాటను అమలు చేస్తున్న నియంత కెసిఆర్ అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. యాసంగి పంటను కొనకుండా కల్లాల కాడనే రైతులను కాటికి పంపుతున్నాడన్నారు. రెండునెలలైనా వడ్లు కొనడంలేరని, రోడ్లపై పడి ధర్నా చేస్తున్నారన్నారు. ఐకెపి సెంటర్ల ముందే పోసిన ధాన్యాన్ని కాలబెడుతున్నా, దొరకు దీమ కుట్టినట్టైనా లేదన్నారు. రైతులు అరిగోస పడుతున్నా, ఒక రివ్యూ లేదు, కనీసం దొర ఆరా తీసింది లేదన్నారు. రాష్ట్రమంతా ధాన్యం కొంటలేరని, రైతన్నలు కన్నెర చేస్తుంటే, ఒక మంత్రి తాలు కాలబెట్టి నాటకాలు ఆడుతున్నా రంటూ అపహాస్యం చేస్తున్నాడన్నారు. మరో మంత్రి 50లక్షల మెట్రిక్‌టన్నులు కొన్నామని, రికార్డు అంటూ జబ్బలు చర్చుకుంటున్నాడన్నారు. 1.30లక్షల టన్నుల ధాన్యం పండితే సగం కొనక పోవడం రికార్డు అంటారా అంటూ ప్రశ్నించారు. మీరు చెప్పి 80లక్షల టన్నులకు 50లక్షల టన్నులు కొనడం గొప్ప విషయమా అంటూ ప్రశ్నించారు. రెండునెలల్లో 50లక్షల టన్నుల కొన్న మీరు, వారం రోజుల్లో వస్తున్న వర్షాకాలానికి 30లక్షల టన్నులు కొనగలరా అన్నారు. అంతా పచ్చి అబద్దాలు, బూటకపు మాటలు అన్నారు. ధాన్యం కొనడం చేతకాక, రికార్డుల అని భజన చేయడం ఒక్కటే బిఆర్ఎస్ బ్యాచ్‌కు తెలుసునన్నారు. అసలు మీది రికార్డు సర్కారే. తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది వేలమంది రైతులను బలి తీసుకోవడం మీకు రికార్డు అన్నారు. తొమ్మిది 14వేల కోట్ల పం నష్టం జరిగితే రూపాయి ఇవ్వని పాలన ఒక రికార్డు అన్నారు. రుణమాఫీ అని చెప్పి ఎగ్గొట్టడం సరికొత్త రికార్డు అన్నారు. బ్యాంకుల దగ్గర రైతులను దొంగలు చేసిన రికార్డు దేశంలో మీదే కదా అన్నారు. అందుకే బిఆర్ఎస్ అంటే బాబార్ రైతు సావుకోరే పార్టీ అన్నారు.


## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

### కార్మిక యుద్ధభేరిలో మంత్రి హరీష్‌రావు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖామంత్రి హరీష్‌రావు విమర్శించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్య తిరేక విధానాలకు నిరసనగా కార్మిక యుద్ధబేరి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి వర్యులు హరీష్‌రావు, రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కార్మికులకు అన్ని రకాలుగా అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రావతరణ వేడుకలకు ట్రాఫిక్ ఆంక్షలు




రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో శుక్రవారం ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన ఫొటో

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా శుక్రవారం నాడు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు.

**వాహనాల మళ్లింపు వివరాలు**

1) ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను అనుమతించరు.

2) సోమాజిగూడ ఎన్టీఆర్‌మార్గ్, తెలుగుతల్లి వైపు వచ్చే వాహనాలను అనుమ తించరు. ఈ మార్గం గుండా వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

3) చింతల్‌బస్తీ నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

4) ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ట్యాంక్‌బండ్, లిబర్టి వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు.

5) ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

6) బిఆర్‌కె భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

7) ఖైరతాబాద్ బడా గణేష్ ప్రాంతం నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను మీరా టాకీస్ వైపు మళ్లిస్తారు.

8)శుక్రవారం నాడు ఎన్టీఆర్ గార్డెన్స్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్‌లను మూసివేస్తారు.

కాగా గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద జరిగే అధికారిక కార్యక్రమంలో సిఎం కెసిఆర్ సహా రాష్ట్ర మంత్రులు ఇతర నాయకులు పాల్గొననుండడం, అనంతర ం సచివాలయంలో జరిగే వేడుకల్లో వీరంతా పాల్గొననుండడంతో ఈ కార్యక్రమాలు జరగడానికి కొద్దిసేపు ముందు, తరువాత కొద్దిసేపు వివిఐపిల రాకపోకల కోసం ఖైరతాబాద్ చౌరస్తా, నిరాంకారి భవన్, ఇక్బాల్ మినార్, రవీంద్ర భారతి, బషీర్‌బాగ్ చౌరస్తా, ఏ.ఆర్ పెట్రోల్ బంక్ చౌరస్తా, తెలుగుతల్లి చౌరస్తాలలో కొద్దిసేపు ట్రాఫి క్‌ను నిలిపివేస్తారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహన దారులతో పాటు పౌరులు పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 9010203626 నంబర్‌కు ఫోన్ చేయవచ్చుని ఆయన కోరారు.

**ఆర్టీసీ బస్సుల మళ్లింపు...ట్రాఫిక్ రద్దీ వుండే జంక్షన్ల వివరాలు**

కాగా రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షల సమయంలో అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే బస్సులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ మీ దుగా మళ్లిస్తారు. ఈ సమయంలో ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్ర భారతి, మింట్ కాంపౌండ్, తెలుగుతల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్ట మైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వీలుందని పోలీసులు అంచనా వేయసాగారు.

# సినీచరిత్రలో కొత్త అధ్యాయం సృష్టించిన హీరో కృష్ణ

### నేత్రపర్వంగా సూపర్‌స్టార్ 80వ జయంతి

### ప్రముఖ సినీనటులకు కృష్ణ ఫిల్మ్ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 31 ప్రభాతవార్త :** సాహసమే ఊపిరిగా సినీచరిత్రలో నూతన అధ్యాయం సృష్టించిన సూపర్‌స్టార్ హీరో కృష్ణ, సినీరంగంలో ఎందరినో అన్నివిధాలా ఆదుకొని ప్రోత్సహించిన దేవుడని, కళాకారుడుకి చావేలేదని, తెలుగుజాతి హృదయాల్లో కలకాలం నిలిచే ఉంటారని విచ్చేసిన అవార్డు గ్రహీతలైన ప్రముఖ నటులు అన్నారు. వాసవి గ్రూప్ సౌజన్యంతో కళాదర్బార్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలుగు చలనచిత్రరంగంలో ఎన్నో మైలురాళ్లను సాధించిన ప్రఖ్యాత నటుడు సూపర్‌స్టార్ కృష్ణ 80వ జయంతిని వేడుకలను పురస్కరించుకొని బుధవారం రాత్రి రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో అత్యంత వైభవో పేతంగా నిర్వహించిన సూపర్‌స్టార్ ఘట్టమనేని శివరామ కృష్ణ 80వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ తెలుగు సీనియర్ నటీనటులకు సూపర్‌స్టార్ కృష్ణ ఫిల్మ్ అవార్డు లను కళాదర్బార్ వ్యవస్థాపక అధ్యక్షుడు కళాసామ్రాట్ పొత్తూరి రంగారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ప్రాస మణి స్వాగతం పలికిన ఈ కార్యక్రమానికి అతిథు లుగా విచ్చేసిన ప్రముఖులు కాట్రగడ్డ ప్రసాద్, జి.హరిబాబు, డా. ఏ.నరేం దర్‌కుమార్, వెంకటేశ్వరరావు, జ్యోతిరెడ్డి, రూపాలక్ష్మి, జయానాయుడు, శిరోమణి వంశీరామరాజు, దైవజ్ఞశర్మ, శ్రీకాంత్, కృష్ణప్రసాద్ తదితరులు కలిసి నటీనటులు చంద్రమోహన్ దంపతులు, ఎం.మురళీమోహన్, భానుచందర్, ప్రభ, కవితలతోపాటు సీనియర్ పాత్రికేయుడు ఉప్పలూరి వినాయకరావులను ఘనంగా పట్టుశాలువ, కిరీటం, జ్ఞాపికలతో సత్కరించి ప్రతిష్టాత్మక సూపర్‌స్టార్ కృష్ణఫిల్మ్ అవార్డును ప్రదానం చేశారు. సభకు ముందు వర్ధమానగాయకులచే ఆణిముత్యాల్లాంటి పాటలతో జరిగిన సినీసం గీత విభావరి ఆహుతులైన అధికసంఖ్యాక కృష్ణ అభిమానులు, సినీప్రి యులు, ఔత్సాహిక ప్రేక్షకులకు వీనులవిందుచేసి తన్మయుల్ని చేసింది.




సూపర్‌స్టార్ కృష్ణ ఫిల్మ్ అవార్డుతో చంద్రమోహన్ దంపతులను సన్మానిస్తున్న కె.ప్రసాద్, పి.రంగారావు, వంశీరామరాజు, నరేందర్, వెంకటేశ్వరరావు, ఇతర పురస్కారగ్రహీతలు

# వరంగల్ హెల్త్ సిటి పనుల వేగం పెంచాలి

### మీడియా సమావేశంలో మంత్రి హరీష్‌రావు



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పనులు వేగంగా జరగాలని అధికారులకు ఆదేశించారు. వెయ్యి మంది కార్మికులు నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. 2100 పడకలు వచ్చేలా డిజైన్‌మార్పు చేశామని, 800 పడకలు, సూపర్ స్పెషల్ బెడ్స్ ఉన్నాయని 14లక్షల, ఎస్‌ఎఫ్‌టి నిర్మాణం పూర్తయిందన్నారు. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని 36 రకాల స్పెషాలిటీ సేవలు అందిస్తామని, వరంగల్ నుండి హైదరాబాద్‌కు వైద్యం కోసం పోవాల్సిన అవసరం లేదన్నారు. నీమ్స్‌లో, ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎలాంటి అత్యాధునిక సేవలు ఉన్నాయో అవన్ని వరంగల్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో అందనున్నాయని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా 6 లేన్ రోడ్డు నిర్మాణం చేపడుతూ ఎమెర్జెన్సీ సర్వీసుల కోసం అంబులెన్స్‌లు, ట్రామా కేర్‌లోకి సులువుగా వెళ్లే విధంగా ఉండేందుకు ప్రత్యేకమైన డెడికేటెడ్ రహదారి ఎంట్రెన్స్‌లు ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్ తదితర మార్పిడి చికిత్సలు జరిగినప్పుడు పేషెంట్ బంధువులు ఉండేందుకు వీలుగా హాస్పిటల్ ఆవరణంలో 250మంది ఉండేవిధంగా అన్ని సౌకర్యాలతో ధర్మశాల నిర్మాణం ఏర్పాటు చేస్తామన్నారు. 4800 కిలో వాట్స్ పవర్ సప్లయ్‌కి అనుగుణంగా 6వేల కిలో వాట్స్ సామార్థ్యం గల జనరేటర్ ఏర్పాటు, 1200 కిలో లీటర్ల సామార్థ్యంతో ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటు 800 కిలో లీటర్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు 400 రెసిడెన్స్ డాక్టర్లకు స్పెషల్ రూమ్స్, 450మందితో సమావేశం పెట్టగలిగేలా కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు, హెల్త్ యూనివర్సిటితో పాటు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి వరంగల్‌లో ఉండటం గర్వకారణమన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 2958 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే కాని ఇప్పుడు 8340 ఎంబిబిఎస్ సీట్లకు అడ్మీషన్లు చేయబోతున్నాం. దాదాపు మూడు రెట్లు ఎంబిబిఎస్ సీట్లు పెరిగాయన్నారు. మన రాష్ట్రంలోనే చదువుకునే అవకాశం మన ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు 70 శాతం నమోదు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి దయాకర్, మేయర్ గుండుసుధారాణి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శాసన సభ్యులు ఆరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు సంచుల కామెంట్స్‌పై న్యాయమూర్తి సీరియస్

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరైన నేప థ్యంలో హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ముడుపులు అందాయంటే ఓ వర్గం టివి ఛానళ్లలో డిబేట్ గురించి ప్రస్తావించిన ఆయన తీవ్ర ఆవేదనచెందారు. దీనికి సంబంధించి ఈ నెల 26వ తేదీన రెండు ఛానళ్లలో జరిగిన చర్చల వీడియోలను ఇవ్వాలని రిజిస్ట్రార్‌కు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. ఈ వీడియోలను డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని, వీటిని తెలంగాణ హైకోర్టు సిజెకి అందించాలని ఆయన కోరారు. ఆఛానళ్లలో చర్చల సందర్బంగా చేసిన వ్యాఖ్యలపై కలత చెందానని ఆయన తెలిపారు. టీవీ ఛానళ్లలో పాల్గొన్న సస్పెండైన మెజిస్ట్రేట్ ఒకరు హైకోర్టు న్యాయమూర్తికి డబ్బు సంచులు వెళ్లాయని వ్యాఖ్యలు చేయగా వీటిని కోర్టు తీవ్రంగా పరిగణించిందని, ఇది నా వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసిందని న్యాయ మూర్తి తెలిపారు. ఇది మొత్తం న్యాయ వ్యవస్థపై జరిగిన కుట్రగా ఆయన అభివర్ణించారు. ఇది కోర్టు దిక్కరణకు కిందకు వస్తుందని, దీనిపై ఏ చర్యలు తీసుకోవాలనేది హైకోర్టు నిర్ణయి స్తుందని ఆయన అన్నారు.

## బ్రాహ్మణ సదన్ ప్రారంభించడం కాదు వారి సమస్యలను పరిష్కరించండి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** ఎన్నికలప్పుడే సిఎం కెసిఆర్‌కు కులాలు, మతాలు, ఆత్మగౌరవ భవనాలు గుర్తుకు వస్తాయని మాజీ ప్రధాని స్వర్గీయ పివి నర్సింహారావు మనువడు, బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు. విభజించు, పాలించు అన్నదే కెసిఆర్ నినాదమని ఎద్దేవా చేశారు. బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం సందర్భంగా బ్రాహ్మణ సమాజంలోని కొందరిని మినహా అందరిని ఎందుకు పిలవలేదన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావును కూడా సైతం స్వార్థ రాజకీయ అవసరాల కోసమే వాడుకున్నారే తప్ప, ఆయనపై ప్రేమ ఉండి కాదన్నారు. పివి నర్సింహారావు శతజయంతి ఉత్సవాల సమయంలో తప్ప అందకుముందుకు గానీ, ఆ తరువాత గానీ ఆయనకు కనీసం నివాళి అర్పించలేదన్నారు. బ్రాహ్మణ సదన ప్రారంభోత్సవ కార్యక్రమానికి పూజా కార్యక్రమాలకు, తెలంగాణ లోని బ్రాహ్మణులను కాదని పక్కరాష్ట్రాల నుంచి బ్రాహ్మణులను తీసుకుని రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం బ్రాహ్మణ సదనం భవనాన్ని ఏదో తూతూమంత్రంగా కెసిఆర్ ప్రారంభించారే తప్ప నిజంగా బ్రాహ్మణులపై ప్రేమతో కాదన్నారు. ఇప్పటి వరకు బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలలో ఎన్ని హామిలు నెరవేర్చారో కెసిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ధూపదీప నైవేద్యం కింద కనీసం రూ.20వేల రూపాయలు ఇవ్వాలని సిఎంకెసిఆర్‌ను డిమాండ్ చేశారు. నిజంగా బ్రాహ్మణుల సమస్యల పరిష్కారంపై కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని, లేకపోతే బ్రాహ్మణ సమాజం కెసిఆర్‌కు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త్** తెలంగాణలోని ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రజలను కోరారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూన్ 2వ తేది నుంచి 20 రోజుల పాటు పలు కార్యక్రమాలను చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. జూన్ 2న ప్రతి జిల్లా, మండల స్థాయిలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తూ చేస్తున్న మోసాలని ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ 20 రోజులలో జరిగే ప్రతి కార్యక్రమంలో తాను పాల్గొంటానన్నారు.

## 150 మెడికల్ కాలేజీల గుర్తింపు రద్దు!

### ప్రతిపాదనలు సిద్ధం చేసిన నేషనల్ మెడికల్ కౌన్సిల్

### బోధనా సిబ్బంది సరిపడా లేకపోవడమే ప్రధాన కారణం

### తనిఖీల అనంతరం ప్రతిపాదనలు సిద్ధం చేసిన ఎన్‌ఎంసి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలకు ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) గుర్తింపు రద్దు చేయనుంది. ఆయా కాలేజీల్లో బోధనా సిబ్బంది సరిపడా లేకపోవడంతోపాటు ఎన్‌ఎంసీ నిబంధనలను సరిగా అమలు చేయక పోవడంతో ఆయా మెడికల్ కాలేజీలకు గుర్తింపు రద్దుచేయాలని ఎన్‌ఎంసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. నెల రోజులుగా ఎన్‌ఎంసీ చేపట్టిన తనిఖీల్లో బయటపడ్డ అంశాల ఆధారంగా మెడికల్ కాలేజీలకు గుర్తింపు ఇవ్వొద్దని ఎన్‌ఎంసీ నిర్ణయించినట్టు తెలిసింది. ఇప్పటికే నిబంధనలను పాటించని 40 కాలేజీలకు గుర్తింపును ఎన్‌ఎంసీ రద్దు చేసింది. ఎన్‌ఎంసీ చెందిన అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు నెలరోజులుగా దేశంలోని పలు మెడికల్ కాలేజీల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ హాజరు విధానాల్లో లోపాలు, బోధనా సిబ్బందిని సరిపడా నియమించకపోవడం, అధ్యాపకుల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నట్టు ఎన్‌ఎంసీ తనిఖీల్లో బయటపడింది. దీంతో 150 మెడికల్ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరంలో గుర్తింపు రద్దు చేయనున్నారు.

## రెజ్లర్ల విషయంలో కేంద్రం ఇప్పటికైనా కళ్లు తెరవాలి

### బ్రిజ్ భూషణ్‌పై చర్యలేవీ? కేంద్రాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే31:** ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతు ప్రకటించారు. రెజ్లర్లను లైంగికంగా వేధించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణన శరణ్‌సింగ్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారంనాడు ఆమె ట్వీట్ చేశారు. ఈ వ్యవహారంపై రెజ్లర్లు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రెజ్లర్లు లేవనెత్తుతున్న అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన పరిష్కారం చూపాలని కవిత డిమాండ్ చేశారు. దేశానికి బంగారు పతకాలు సాధించిన క్రీడాకారుల పట్ల అనుచితంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రపంచమంతా చూస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి దేశ ప్రజలు సమాధానం కోరుకుంటున్నారని కవిత అన్నారు. కష్టపడే తత్వం, నిబద్ధత,దేశభక్తితో మహిళా రెజ్లర్లు ప్రపంచానికి భారతదేశ ప్రతిభను కనబరిచారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తీవ్రమైన అభియోగాలు ఉన్న నిందితుడు బయట తిరుగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి బంగారు పతకాలు సాధించిన రెజ్లింగ్ మహిళా క్రీడాకారుల పట్ల అనుచితంగా వ్యవహరించడం తగదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ వ్యవహారాన్ని మొత్తం ప్రపంచమంతా చూస్తోందని.. దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరిచి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్రంలో 24 గంటల్లో మోస్తరు వర్షాలు

### 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రంలో తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ నుండి మరావాడా దక్షిణ తమిళనాడు వరకూ ద్రోణి కొనసాగుతోందని పేర్కొంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, హైదరాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## నెలలో రూ.5,026 కోట్ల అప్పు

### ఉద్యోగుల వేతనాలకు రూ.6,291.46 కోట్లు ఖర్చు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని తొలి నెలలో తెలంగాణ సర్కార్‌కు కేంద్రం నుండి నిరాశే ఎదురైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుండి గ్రాంటు, కాంట్రిబ్యూషన్ కింద 41,259.17 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వస్తాయని తెలంగాణ ప్రభుత్వం వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. అయితే కేంద్ర గ్రాంటుకు సంబంధించి తొలి నెలలోనే ఒక్క పైసా కూడా విడుదల చేయకుండా మొండి చెయ్యి చూపించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక నివేదికను సమర్పించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర గ్రాంటు ద్వారా రాష్ట్రానికి ఏప్రిల్ నెలలో ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదని తేల్చింది. అదే 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రాంటుగా 41,001.73 కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేయగా, ఏప్రిల్ నెలలో 189.66 కోట్ల రూపాయలను విడుదల చేసింది. కానీ ఈ సారి ఆ మాత్రం నిధులు కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. మరోపక్క 2023-24 సంవత్సరంలో మూలధన రాబడుల్లో చూపే అప్పుల కింద 38,234.94 కోట్ల రూపాయలను అంచనా వేయగా, ఒక్క ఏప్రిల్ నెలలోనే 5,026.30 కోట్ల రూపాయలను తెలంగాణ సర్కార్ అప్పు సేకరించింది. ఇందులో మూలధన, రెవెన్యూ. వ్యయాల కింద మొత్తం 12,643.85 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ప్రధానంగా ఉద్యోగుల వేతనాలకు సంబంధించి 6,291.46 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఉద్యోగుల పెన్షన్ కోసం మరో 1,466.32 కోట్ల రూపాయలు, వివిధ పథకాల సబ్సిడీల నిమిత్తం 702.82 కోట్ల రూపాయలు, సంక్షేమ పథకాలకు 324.41 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తన నివేదికలో వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం, అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
సవరణ
Ammdt.No.ABD/DB/NIT/2023-24/190, తేది: 30.05.2023, రిఫరెన్స్ నిట్ నం.11/2023-24/ABD/DB/NIT/177, తేది: 27.05.2023, టెండర్ ఆహ్వానం కొరకు సాంకేతిక లోపం కారణంగా ఈ క్రింది సవరణ దిగువ విధంగా జారీ చేయబడినది. T.O. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నం. పైన పేర్కొన్నది. ఈ విధంగా ప్రచురింపబడినది: నీటి సరఫరా మరియు పారిశుధ్య ఇంజనీరింగ్ పనుల అమలు కొరకు కాంట్రాక్టర్ లేదా అతని గుర్తింపు పొందిన సబ్ కాంట్రాక్టర్ అవసరమైన చెల్లుబాటు కలిగిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ PH కలిగి ఉండవలెను. టెండర్ నిబంధనలలో PH ఆప్షన్ అయి ఉన్నది. ఇప్పుడు ఈ విధంగా చదవవలెను: తీసివేయబడినది. ఇతర నిబంధనలు ఎటువంటి మార్పు లేకుండా ఉన్నాయి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.No.551-DP/CL/Advt/1/2023-24, తేది: 31.05.2023

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్, హైదరాబాద్
నిట్ నం.AE3/MB/ఇంట్రా/మహేశ్వరం & కందుకూరు/పైప్‌లైన్/టెండర్స్/16/2023-24, తేది: 30.05.2023
పని పేరు: తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం యొక్క గంగారం (GP) గంగారం తండా (Hab) మరియు తుమ్మలూర్ (Hab & GP) కొడ్లపడ్కాల్ (Hab & GP) పోరండ్ల దబ్బీగూడ (Hab & GP) రాంచంద్రగూడ (Hab & GP) మహేశ్వరం (Hab & GP) యొక్క ఇంట్రా గ్రామ పనులకు పైప్‌లైన్‌ల యొక్క నిర్మాణం, అంచనా ధర: రూ.27.35 లక్షలు, GO.MS.59 తేది: 21.05.2018 I&CAD (రిఫామ్స్) విభాగం ప్రకారం SC కాంట్రాక్టరులకు రిజర్వ్ అయి ఉన్నది-2వ పిలుపు, బిడ్ దాఖలు ప్రారంభ తేది: 02.06.2023 ఉ.11.00 గం. వద్ద, బిడ్ దాఖలు ముగింపు తేది: 09.06.2023 మ.3.30 గం. వద్ద. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద ఫోన్ నం: 9100121084. టెండర్ పిలుపు-2వ పిలుపు.
DIPR.No.556-DP/CL/Advt/1/2023-24, తేది: 31.05.2023 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్, హైదరాబాద్

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం, 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నెం.11564/Plg.I(1)/2022, తేది: 04.04.2023)
G.O.Ms. నెం.288 MA & UD, తేది 03.04.2008 ప్రకారం ఆమోదిత హయత్‌నగర్ జోన్ సెగ్మెంట్-2021 యొక్క ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్‌లో ఉద్దేశించబడిన భూమి వినియోగానికి HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్ సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది విధంగా ముసాయిదా మార్పు చేయడానికి ప్రతిపాదించబడింది. G.O.Ms. నెం.288 MA & UD, తేది 03.04.2008 ప్రకారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ (మం), నాగోలు (గ్రా) యొక్క సర్వే నం.30లోని 1026.57 చ.మీటర్లు/1227.76 చ.గజాల విస్తీర్ణం యొక్క భూమి ఏదైతే ప్రస్తుతం ఆమోదిత హయత్‌నగర్ జోన్ సెగ్మెంట్-2021 యొక్క ప్రకటిత మాస్టర్ ప్లాన్ ప్రకారం ఓపెన్ స్పేస్ జోన్‌గా నిర్దేశింపబడిందో అది ఇప్పుడు నివాసిత వినియోగ జోన్‌గా అధీకృతంగా ప్రతిపాదించబడింది. పై సంబంధిత వివరాలు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి. ఏ వ్యక్తి లేదా సంస్థ నుండైనా సదరు ప్రతిపాదనలకు చెందిన అభ్యంతరాలు/సూచనలు పరిగణింపబడతాయి. వారు వారి అభ్యంతరాలు/సూచనలను లిఖితపూర్వకంగా MC, HMDA కు గానీ లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్‌కు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి (15) పదిహేను రోజులలోగా దాఖలు చేయవచ్చును. సం/- మెట్రోపాలిటన్ కమిషనరు తరపున, HMDA
DIPR.No.2545-PP/CL/Advt/1/2023-24, తేది: 31.05.2023

వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# పెరుగుతున్న పేదరికం

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. మరొకపక్క పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశ సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం వేళ్లమీద లెక్కపెట్టగలిగే గుప్పెడు మంది చేతిలో చిక్కుకున్నదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. చివరకు కరోనా కష్టకాలంలో పేదలు జీనోపాధి కోల్పోయి, అర్థాకలితో అల్లాడుతూ మరింత దారిద్ర్యంవైపు నెట్టబడితే లక్ష్మీపుత్రులు మాత్రం రోజుకూ వందలాది కోట్ల ఆదాయాన్ని ఆ సమయంలో పెంచుకున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నట్లు అనేక అధ్యయనాల్లో స్పష్టమయింది. మనిషి ఆకలితో అలమటించే పరిస్థితిని రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం కష్టసాధ్యమేనని తాజాగా ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడిస్తున్నది. 2030నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉంది.అయితే యేటా ఆకలితో అల్లాడిపోతున్న వారి సంఖ్య పెరిగిపోతుండడంతో ఈ లక్ష్యసాధన కనుచూపు మేరలో కన్పించడం లేదు. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్లమందికిపైగా ఆకలి సమస్యను ఎదుర్కొన్నారు.ఆ సమస్యను పూర్తిగా రూపుమాపాలని 2015లో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అప్పటి నుంచి ఆకలిబాధితుల సంఖ్య తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్తున్నా ఆనాటికంటే పద్దెనిమిది కోట్ల మంది ఎక్కువయ్యారు. 2019లోకరోనా రక్కసి విజృంభణతో దాదాపు పదిహేను కోట్లమంది అధికమైనట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ప్రపంచంలో ప్రతిముగ్గురిలో ఒకరు అంటే దాదాపు 230 కోట్ల మందికిపైగా ఏదోరకమైన ఆహారభద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఇదేపరిస్థితి కొనసాగితే 2030 నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిదిశాతంపైగా పోషకాహారాల లోపానికి గురవుతారని నివేదికలో స్పష్టమవుతున్నది. అదే పరిస్థితి వస్తే 2015 నాటి స్థాయికి తిరిగి చేరుకుంటామని ఆ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతుండడం తీవ్రప్రభావం చూపుతున్నది. ఏదిఏమైనా ఒక వైపు సంపన్నుల సంపదమరింత పెరిగిపోతుండడంపేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది వాస్తవం.ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లో ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేను శాతం పెరిగింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చేకూలి మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో వివక్ష భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక కంపెనీలు బాలికలతో తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. బాల కార్మికుల వెట్టిచాకిరి జరుగుతున్నతీరుపై ఎన్నోసార్లు కమిటీలు నివేదికలు అందించాయి. కానీ చట్టపరంగా ఏదో నామమాత్రంగా చర్యలుతీసుకుంటున్నారే తప్ప ఈ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపలేకపోతున్నారు. దక్షిణాసియా, కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు చాలా తీవ్రంగానే ఉన్నాయి. ప్రపంచంలోనే పేదలు అధికంగా దక్షిణాసియా,సబ్‌సహారా ఆఫ్రికా దేశాల్లోనేఉన్నారు.రెండు దశాబ్దాల క్రితం లెక్కలు పరిశీలిస్తే ఆ దేశాల్లో జనాభా ఆనాటి నుంచి ఎంతపెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారత్‌లో కొంత పరిస్థితి మెరుగ్గా ఉన్నా పేదరికంపై పోరాటం చేస్తూ పెద్దఎత్తున లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూ వివిధరకాల పథకాలను రూపొందించి అమలుచేస్తున్నా ఆశించినమేరకు ఫలితాలు కన్పించడంలేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్ప పేదరికాన్ని ఆశించినస్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేదల కుటుంబాలకు ఆకలిబాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలు అటుకేంద్రం, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో అతిపెద్దది. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకంకింద లబ్ధిపొందుతున్నారు. కానీ యేదాదియేడాదికి ఈ పథకంకింద లబ్ధిపొందేవారి సంఖ్య పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందని సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ లెక్కలకు ప్రజాపంపిణీ సంస్థ లెక్కలకు పొంతన ఉండడంలేదు. రెండూ ప్రభుత్వ విభాగాలే అయినా ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ వ్యవస్థ రికార్డుల ప్రకారం పేదల సంఖ్య ఊహించని విధంగా పెరిగిపోతున్నది. ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్నభోజనం పథకం కింద దాదాపు పది,పన్నెండు కోట్ల మందికిపైగా పిల్లలకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నారు. ఇలాంటి ఎన్నో పథకాలకు లక్షలాది కోట్ల రూపాయల వ్యయం చేస్తున్నా పేదరికంపై పోరాటం ఆశించినస్థాయిలో ఫలితాలు ఇవ్వడంలేదు.పేదరికం దాన్నంతట అదే తగ్గిపోతుందనుకోవడం కూడా ఒక భ్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం టాంజేనియా అనుభవం చెప్తున్నది. ప్రభుత్వ విధానాలు ఇందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపదపంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేం.



గోల్డ్‌స్మిత్

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### శ్రుతిమించుతున్న ఫీజుల దందా!

కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దందా శృతిమించుతోంది. తల్లి దండ్రులపై ఇష్టానుసారంగా ఫీజుల భారాన్ని మోపుతున్న కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారీ ఫీజులపై కూడా ఫైన్‌లు విధిస్తుండడం దారుణం. చెప్పేది మామూలు చదువే అయినా విద్యాసంస్థలకు ఇంటర్నేషనల్, కార్పొరేట్, టెక్నో అన్న పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల భారం ఎక్కువగా ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వాటిలోనే చదివిస్తున్నారు. డొనేషన్స్, వార్షికఫీజులు చెల్లిస్తూనోట్‌బుక్స్, యూనిఫాం, షూస్, తదితర సామాగ్రికూడా అక్కడే కొనేలా నిబంధనలు ఉన్నాయి. యాజమాన్యాలు ఇప్పటికే తిరుపతిరావు కమిటీ సూచనలను ఉల్లంఘిస్తూ యేటా 15నుంచి20 శాతం ఫీజులను పెంచుతున్నాయి. కంప్యూటర్ ప్రాజెక్ట్ వర్క్, ఇండస్ట్రీయల్ విజిట్ అంటూ అదనంగా వసూలుచేస్తోంది. నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమరావతి మరిచారా?

నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా ప్రధాని ప్రజాకాంక్షల ప్రతిబింబంగా అభివర్ణించారు. మరి ఇదే ప్రధాని ఏడుసంవత్సరాల క్రితం విజయదశమిరోజున రాజధాని లేని, విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధానిగా అమరావతిలో భూమిపూజ నిర్వహించి పలు హామీలు గుప్పించారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామని ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చారు.ఆతర్వాత అమరావతిపురోగతిని పట్టించుకున్న పాపాన పోలేదు.రాష్ట్ర పాలకుల బాధ్యతారాహిత్య దుందుడుకు నిర్ణయాలను ఏదశలోనూ అడ్డుకోలేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండుసార్లు అధికార పర్యటనకు వచ్చిన ప్రధాని అమరావతి పురోగతిని కనీసం విచారించలేదు.

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

### నడుం బిగించాలి

భూతాపం అనుకున్నదానికంటే వేగంగా పెరుగుతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచంలో యేటా 560ఘోర విపత్తులు చోటుచేసుకుంటాయని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక హెచ్చరించింది. వ్యవసాయం, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, తవ్వకాలు కారణంగా యేటాలక్షల ఎకరాల్లో అడవులు కనుమరుగవుతున్నాయి.అడవుల పరిరక్షణ పట్లప్రజల్లో అవగాహన పెంచి వాటిని కాపాడేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఆత్మవంచన తగదు

దళిత ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే వైకాపాలోని అగ్రవర్ణ నేతలు స్పందించడంలేదని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి వాపోతున్నారు.మాస్క్ అడిగిన నేరానికి దళిత డాక్టర్ సుధాకర రావుని పిచ్చివాడని ముద్రవేసి వేధింపులకు గురి చేశారు.ఒక దళిత డ్రైవరును కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి అధిష్టానం ఆశీస్సులతో వైకాపాశ్రేణులు బ్రహ్మరథం పడుతున్నారు.ఇసుక అక్రమరవాణాను అడ్డుకున్న ఒదళిత యువకుడికి శిరోముండనం చేసి అవమానించారు. ఎంతో మంది దళితుల భూములను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నారు. ఎస్సీ,ఎస్టీ, ఉపప్రణాళిక నిధులను దారి మళ్లించారు. చిత్తూరు జిల్లాలోనే దళితులు ఎన్నోరకాల వేధింపులకు గురవుతున్నారు. దళితుల సంక్షేమానికి గత ప్రభుత్వం అమలు పరిచిన 27 పథకాలు రద్దు చేశారు. మరి నారాయణస్వామికి ఇవేమీ దళితులకు జరిగిన అవామానంగా కనపడలేదా?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జన్‌కి బాత్ వినాలి

ఎప్పుడూ కాకపోయినా అప్పుడప్పుడు అయినా పాలకులు ప్రజల వద్దకు వారు నివసించే చోటుకివెళ్లి మాట్లాడితే వారి కష్ట సుఖాలు తెలుస్తాయి. వారి స్థితిగతులు ప్రత్యక్షంగా చూసే అవకాశం కలుగుతుంది. పూర్వకాలంలో మహారాజులు చక్రవర్తులు ప్రజలు ఎలాజీవిస్తున్నారో తమ పాలనలో వారు సుఖంగా సంతోషంగా ఉంటున్నారో లేదో తెలుసుకోవడానికి మారువేషాల్లో వీరి వద్దకువెళ్లేవారు. అవసరమైన సాయం వెంటన చేసేవారు. ఇలాంటి చేతలతోఆనాటి పాలకులు ప్రజలకు చేరువయ్యేవారు. అయితే నేటి పాలకులు ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తున్నారు. పేద ప్రజలకు దూరంగా ఉంటున్నారు. విదేశాలకు వెళ్లి తిరుగుతున్నారు. మాటలతోనే కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు. మాటలతో ప్రజలను మాయచేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### చెట్ల నరికివేత తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటిస్తున్న ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చెట్లను విచక్షణారహితంగా నరికి వేయించడం సరికాదు. గతంలో ఎప్పుడూ ఇలా చెట్లను నరికివేసిన ఉదంతాలు లేవు.అసలు చెట్లవలన వచ్చే ఇబ్బంది ఏమిటి? అంత భద్రతా సమస్యలు ఉన్నాయనుకుంటే రాష్ట్ర సచివాలయం నుంచి బటన్ నొక్కి ప్రజలకు సందేశం ఇవ్వవచ్చు. గత ప్రభుత్వాలు కట్టినవేదిక,భవనాలేకాకుండా నాటించిన చెట్లను కూడా నరికివేసే అధికారం ఎవరిచ్చారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజదండంపై ఇంత రాజకీయమా?

**దేశ ప్రతిష్ట-గౌరవాన్ని పెంచే ప్రతీకలను, చిహ్నాలను రాజకీయాలకు అతీతంగా గుండెల్లో దాచుకోవడం ప్రతిపౌరుడి ప్రాథమిక కర్తవ్యంగా భావించినప్పుడే దేశ ఔన్నత్యం పెరుగుతుంది. భవి ష్యత్ ఉజ్వలంగా వెలుగుతుంది. స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. రాజకీయ లబ్ధికోసం వెంపర్లాడటం సంకుచిత స్వభావమే తప్ప మరొకటి అనిపించుకోదు. ఐదు మిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో, ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటుతో దూసుకుపోతున్న భారతదేశం మరింత ఉజ్వలంగా, తలమానికంగా నిలిచేలా ఎదిగేందుకు అన్ని రాజకీయపక్షాలు పాటుపడతాయని, ఆకాంక్షిద్దాం. రేపు భారత్‌దే అని గుండెల నిండా ఊరిపి పీల్చుకుందాం. రాద్ధాంతాలకు సమయమిది కాదని చాటుదాం.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భవ్యమైన, రాజసం ఉట్టి పడుతున్న నూతన పార్లమెంట్ భవనంలో 'సెంగోల్' రాజదండానికి సముచిత స్థానం కల్పించడంపై పెద్దరాజకీయ రగడ కొనసాగింది. ఇంకా కొనసాగుతూఉంది. ఇది విషాదం,విచిత్రం. దేశ సంస్కృతి, సంప్రదాయ పరంపరగా వేల సంవత్సరాలుగా వస్తున్న విధానంలో భాగంగా అందిన అధికార మార్పిడి చిహ్నం సెంగోల్ పట్ల ఇంత విముఖత, వ్యతిరేకత వ్యక్తం కావడం విడ్డూరం. ఏకంగా 21 రాజకీయ పార్టీలు దేశ నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరించడం బాధాకరం. ఎందరో హృదయాల్ని ఈ ఘటన గాయపరిచింది. రాజకీయం వేరు, దేశ, రాష్ట్ర పరువు, ప్రతిష్టగౌరవం వేరు అనిభావించిన అసంఖ్యాకులు ఖేద పడ్డారు. ప్రజాస్వామ్య పవిత్రను మందిరంగా భావించే పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవాన్ని పట్టించుకోకుండా, మీడియాలో నానా రకాలవ్యాఖ్యలు చేస్తూ ఆ భవనాన్ని'శవపేటిక'తో పోలుస్తూ మాట్లాడటం, సామాజిక మాధ్యమాల్లో మరింత శృతిమించి వ్యవహరించడం వారికెవరికీ శోభనివ్వలేదు. ఇవ్వదు కూడా. ఈ అంశంపై ఏకమైన ప్రతిపక్షాలు కట్టిన జట్టును ఇలాగే కొనసాగించి వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మోడీని-బిజెపిని ఓడించాలని సంకల్పం చెప్పుకోవడం చిత్రవిచిత్రంగా ధ్వనించింది. కాని అప్పుడే ఆ జట్టులో బీటలు ఏర్పడటం గమనార్హం. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధాని గాక రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే ప్రారంభింపచేయాలని తొలుత పట్టుపట్టారు. దేశ ప్రథమపౌరురాలిని కాదని ప్రధాని ఎలా ప్రారంభిస్తారని ప్రతిపక్షాలు ఒంటికాలిపై లేచాయి. కారాలు, మిరియాలు నూరాయి. అయితే అనూహ్యంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రారంభోత్సవానికి నాలుగు రోజుల ముందు మీడియా, పత్రికా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి 1947 ఆగస్టు 14న రాత్రి అప్పటి ప్రధాని పండిట్ నెహ్రూ అందుకున్న అధికార మార్పిడికి చిహ్నమైన 'సెంగోల్'ను అదే రోజు ప్రధాని స్పీకర్ స్థానం సమీపంలో ప్రతిష్టిస్తారని ప్రకటించడంతో ప్రతిపక్షాలు మరింతగా అగ్గిమీద గుగ్గిలంలా చిటపటలాడాయి. తీవ్రంగా చిర్రుబుర్రులాడాయి. అంతేగాక 'శవపేటిక' రాజకీయ తీవ్రతను పెంచాయి. చివరికి సెంగోల్ ఓ బోగస్ అని దురుసుగా నోరు పారేసుకున్నారు. నాస్తిక వాది సంశయవాది నెహ్రూ 75ఏళ్ల క్రితం శాస్త్రోక్తంగా సెంగోల్‌ను అందుకున్నారన్న ప్రకటనను కొట్టిపారేశారు. కట్టుకథ అల్లి ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. దూషణలకు దిగారు. అయితే ఆనాటి కొన్ని చిత్రాలు, ప్రమాణాలు, పత్రాలు తమిళనాడులోని ఆదీనం (మఠం)లోని స్వాములు చరిత్రను తవ్వితీసి చూపడంతో ప్రతిపక్షాలు ఆగ్రహజ్వాలలు కొంత చల్లబడినా పూర్తిగా సమిసిపోలేదు. ఆజాదీకా అమృత్ మహోత్సవం వేళ, ప్రపంచమంతా భారతదేశంవైపు చూస్తున్న సందర్భంలో గొప్ప జాతీయ వేడుకను ద్విగుణీకృత ఉత్సాహంతో గొప్ప ఉత్సవంలా



జరుపుకోవలసిన వారు ఇలా రాజకీయ ఆధిపత్యం కోసం బజారుకెక్కడం ప్రజలెవరు జీర్ణించుకోలేకపోయారు. గత 76 ఏళ్లగా ప్రజల కెవరికీ తెలియని చరిత్రను, సంప్రదాయ సంస్కృతికి, అధికార మార్పిడికి ప్రతీక-చిహ్నాన్ని ఇలా అగౌరవపరుస్తూ కీచులాటకు దిగడం విలువల్ని మంటగలపడమే తప్ప మరొకటి కాదు. నిష్పక్షపాత పాలన, ప్రవర్తనను నిరంతరం పాలకులకు గుర్తుచేసే చిహ్నం సెంగోల్ అని తమిళంలోని అర్థ తాత్పర్యాలని పండితులు, విజ్ఞులు, చరిత్ర తెలిసిన వారు ఆ సెంగోల్‌ను తయారు చేయించిన ఆదీనం (మఠం) స్వాములు చెప్పినా, సాక్ష్యాలు, చిత్రాలు చూపినా ప్రతిపక్షాలు మాత్రం తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లని వాదిస్తూనే ఉండటం, గొంతు పెంచి మరీ వినిపించడం వింతగా ధ్వనించింది. ప్రపంచంలో ఏ దేశంలోనైనా తమ దేశం ఆచరించే మతపద్ధతులు కొన్ని రాజకీయాల్లో ప్రతిఫలిస్తాయి. ఇటీవల బ్రిటిష్ రాజు పట్టాభిషేకం సందర్భంగా వేల సంవత్సరాల క్రైస్తవమత సంప్రదాయ క్రతువు కనిపించింది.కదా? మతాతీత పూర్తి లౌకిక సమాజం ఎక్కడాలేదు. ముఖ్యంగా తూర్పుదేశాల్లో దీన్ని ఊహించలేం. కాని కుహనా లౌకికవాదులు మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ ఉండటం నిజంగా విచారకరం. అది ప్రజాప్రయోజనాలకు గాక వారి స్వప్రయోజనాలకు మాత్రమే ఉపకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు మనోభీష్టమే కీలకమన్న వాస్తవాన్ని కుహనా లౌకికవాదులు గ్రహించకపోవడం ఓ రకంగా అజ్ఞానమే! దేశంలో వేల సంవత్సరాలుగా ప్రజాస్వామ్య పవనాలు వీస్తున్నాయని, గణరాజ్యాలు గొప్పగా ప్రజాస్వామ్యాన్ని గౌరవించి కాపాడాలని చరిత్ర ఘోషిస్తున్నా, దాని కొనసాగింపుగానే సెంగోల్ అని స్పష్టంగా బోధపడుతున్నా, 'సెక్యులర్' ముసుగులో యుద్ధం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. వాస్తవానికి ఉత్తర, దక్షిణ భారత ప్రజల్ని సెంగోల్ 1947లోగాని, వర్తమానంలో గాని మానసికంగా ఒకటి చేసింది, కలిపింది. ఆ శక్తి సహజసిద్ధంగా దానికుంది. అంతటి శక్తిమంతమైన వారధిని చిహ్నాన్ని ప్రతీకను తులనాడుతూ మాట్లాడటం, కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సంస్కారమనిపించుకోదు. ప్రజాస్వామ్యంలో ప్రమాణాలు, తర్కం, హేతుబద్ధత, చాలాకీలకం. ఇవే ప్రజల సాధికారతను సజీవంగా నిలుపుతాయి. ప్రతిపక్షాలు సెంగోల్ విషయంలో ప్రమాణాలు, సాక్ష్యాలు, తర్కం, హేతుబద్ధతను తుంగలో తొక్కడానికి ప్రయత్నించడం, ఏమాత్రం విజ్ఞత గల చర్య అనిపించుకోదు. 76ఏళ్లు కనిపించని, అనామకంగా అగౌరవ పద్ధతిలో పడి ఉన్న రాజదండాన్ని ధర్మదండాన్ని ఇప్పుడు వెలుగులోకి తీసుకొచ్చి ఒకప్పుడు నెహ్రూ అందుకున్న తరహాలోనే ఇప్పటి ప్రధాని మోడీ అందుకోవడాన్ని ఆహ్వానించాల్సింది పోయి ఆగ్రహించడం, ఆక్షేపించడం ఏరకంగా ఆమోదనీయమవుతుంది? దేశ ప్రతిష్ట-గౌరవాన్ని పెంచే ప్రతీకలను, చిహ్నాలను రాజకీయాలకు అతీతంగా గుండెల్లో దాచుకోవడం ప్రతిపౌరుడి ప్రాథమిక కర్తవ్యంగా భావించినప్పుడే దేశ ఔన్నత్యం పెరుగుతుంది. భవిష్యత్ ఉజ్వలంగా వెలుగుతుంది. స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. రాజకీయ లబ్ధికోసం వెంపర్లాడటం సంకుచిత స్వభావమే తప్ప మరొకటి అనిపించుకోదు. ఐదు మిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో, ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటుతో దూసుకుపోతున్న భారతదేశం మరింత ఉజ్వలంగా, తలమానికంగా నిలిచేలా ఎదిగేందుకు అన్ని రాజకీయపక్షాలు పాటుపడతాయని, ఆకాంక్షిద్దాం. రేపు భారత్‌దే అని గుండెల నిండా ఊరిపి పీల్చుకుందాం. రాద్ధాంతాలకు సమయమిది కాదని చాటుదాం. ●

# చిన్నారుల భవిష్యత్తు అంధకారమేనా?



రామ కిష్టయ్య
సంగనభట్ల

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యేటాకోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యావ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కరాణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు, బాలల తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లి దండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాం గంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక




చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతాసౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగచేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్నిఉన్నా చాలా మంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మనదేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి.ఐదు నుండి15 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.పాఠశాలలో నమోదుకాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువులపండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ 2003 సంవత్సరం నవంబర్ 4నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలోచేర్పించే బృహత్‌కార్యక్రమాన్నిఅమలుచేశారు. ఆ తర్వాత ఏటా ఆకార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెబుతున్నా బాలకార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి,నిర్బంధ ప్రాథమికవిద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసిఉంది.ముందుగావారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయాలి.నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలుచేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# జల వనరులే జీవకోటి పునాదులు

బి.మధుసూదనరెడ్డి

దేశవ్యాప్తంగా 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2018-19లో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నాయకత్వంలో శాస్త్రీయంగా నీటి వనరుల గణనను చేపట్టి పలు ఆసక్తికర ప్రజాప్రయోజన విషయాలను వెల్లడించింది. ఇండియాలో మొత్తం 24.25 లక్షల జలవనరులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇందులో 97.1 శాతం గ్రామీణ ప్రాంతాల్లో, 2.9 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయని తేలింది. దేశ జలవనరుల్లో 55.2 శాతం ప్రైవేట్, 44.8 శాతం జలవనరులు ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో ఉన్నాయి. భారత జలవనరుల్లో అత్యధికంగా 31 శాతం వనరులు పశ్చిమ బెంగాల్‌లోనే ఉన్నట్లు తెలుస్తున్నది. అదే క్రమంలో యూపీ 10 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో దాదాపు 1.7 లక్షల జల వనరులు ఉన్నాయి. జార్ఖండ్, తమిళనాడులో ఒక లక్ష వరకు జలవనరులు ఉన్నాయని తెలుస్తున్నది. దేశంలో ఉన్న మొత్తం జల వనరుల్లో 63శాతం వరకు నీటి వనరులు ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నాయని, 90.5 శాతం వాటార్ బాడీస్ 13 రాష్ట్రాల్లో నెలకొని ఉన్నాయని తెలుస్తున్నది. నీటి నిల్వకు అవసరమైన కట్టలు కట్టడం అడ్డుగోడలు సహజంగా లేదా మానవ నిర్మితంగా ఏర్పడి పళ్లెం లాంటి ఆకారాన్ని జలవనరుగా నిర్వచించవచ్చు. జీవవైవిధ్య సహకారం, జీవనోపాధి, ఆహార భద్రత, వరదల కట్టడి, నీటి సమతుల్యత కాపాడడానికి జలవనరులు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఒకప్పుడు నీటి సంపద మెండుగా ఉన్న భారతంలో జనాభా విస్ఫోటనం, ప్రణాళికారహితం పట్టణీకరణ పలు రెట్లు పెరగడంతో నీటి ఒత్తిడి క్రమంగా పెరుగుతూ రానున్న రోజుల్లో అత్యంత ప్రమాదకర స్థాయికి చేరనుందని హెచ్చరిస్తున్నారు. దేశంలో లభ్యమవుతున్న నీటిలో 70 శాతం వరకు మానవ వాడకానికి అర్హతను కోల్పోయి విషపూరితం అవుతున్నది. జాతీయ జల వనరుల గణన అధ్యయనంలో సహజ మానవ నిర్మిత నీటి వనరుల పరిమాణం,వాడకం, దురాక్రమణ, నీటి నిల్వ సామర్థ్యం, నీటి మూలాలు, పునరుద్ధరణ పనులు లాంటి పలు ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ జాతీయ నివేదికలో దేశ జలవనరుల వివరాలు, రాష్ట్రాల వారీగా వివరాలు అధ్యయనం చేయబడ్డాయి. నీటి వనరులతో వ్యవసాయం, పరిశ్రమలు, వినోద ప్రాంగణాలు, గృహ అవసరాలు, మత సంబంధ, భూగర్భ జలాల రీచార్జ్ లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. మంచు కొండలు కరగడం, ప్రవాహాలు, వర్షపు నీరు, డ్రైనేజ్ వాటర్, ట్యాంకులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లు, సరస్సులు మొదలగు సహజలేదా మానవ నిర్మిత జలవనరులుగా పేర్కొనబడుతున్నాయి. భారత జలవనరుల్లో 59.5 శాతం చెరు



వులు, 15.7 శాతం ట్యాంకులు, 12.1 శాతం జలాశయాలు, 2.5 శాతం ఇతర వనరులు, కేవలం 23000 సరస్సులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. జలాశయాల్లో పశ్చిమ బెంగాల్, చెరువుల్లో ఆంధ్రప్రదేశ్, చెక్ డ్యామ్‌ల్లో మహారాష్ట్ర, సరస్సుల్లో తమిళనాడు ముందంజలో ఉన్నాయని తెలుస్తున్నది. మహారాష్ట్రలో 93 శాతం నీటి వనరులు చెక్ డ్యామ్‌ల రూపంలోనే ఉండగా 96,343 వనరులు గ్రామీణంలో, కేవలం 719 మాత్రమే పట్టణ ప్రాంతాల్లోఉండటం గమనించారు. ప్రపంచ దేశాల్లో అత్యంత నీటి ఒత్తిడి కలిగిన దేశాల్లో భారతదేశం నిలవడం విచారకరం. ప్రపంచ జనాభాలో 18శాతం కలిగిన భారతదేశంలో నాలుగు శాతం మాత్రమే మంచినీటి వనరులున్నాయి.దేశంలోని నీటిలో 80శాతం వ్యవసాయానికి వినియోగపడుతూ, మిగిలినవి గృహ అవసరాలకు ఉపయోగించబడుతున్నాయి.ఇండియాలో 1951 వివరాల ప్రకారం వార్షికనీటి సగటు అందుబాటు 5,000క్యూబిక్ మీటర్లు.2001లో 1,816 క్యూబిక్ మీటర్లు, 2011లో 1,545 క్యూబిక్ మీటర్స్. 2021లో 1,486 క్యూబిక్ మీటర్లు ఉండగా, 2031 నాటికి 1,367క్యూబిక్ మీటర్లకు పడిపోనున్నదని సెంట్రల్ వాటర్ కమిషన్ తేల్చింది. అందుబాటులో ఉన్న నీటివనరులు కాలుష్యం,అతి వినియోగం,ప్రతికూల వాతావరణాల కారణంగా నీటి ఒత్తిడి పెరుగుతోంది. దేశవ్యాప్తంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అత్యధికంగా సౌత్ 24పరగనాస్ జిల్లాలో అత్యధికంగా 3.56 లక్షల జలవనరులు,ఎపిలోని అనంతపూర్‌లో జిల్లాలో 50,537,పశ్చిమబెంగాల్‌లోని హౌరాజిల్లాలో 37,301 నీటివనరులు అధికంగా ఉన్నాయని తెలుస్తున్నది.దేశ జలవనరుల్లో 9.6శాతం గిరిజనప్రాంతాల్లో, 8.8శాతం వరద ప్రమాదప్రాంతాల్లో, 7.2శాతంకరవుప్రాంతాల్లో, రెండు శాతం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో, 0.7శాతం ఎడారి ప్రాంతాల్లో, మిగిలిన 71.7 శాతం వనరులు ఇతర ప్రాంతాల్లో ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. దేశ జలవనరుల్లో 78శాతం మానవ నిర్మిత, 22శాతంసహజంగా ఏర్పడినవిగా గుర్తించారు. భారతదేశంలో విస్తరించనున్న 24.25 లక్షల వనరుల్లో 83.7 శాతం జలవనరులు మాత్రమే మానవవినియోగానికి ఉపయుక్తంగా ఉన్నాయి.మిగిలిన 16.3శాతం జలవనరులు ఎండిపోవడం, పూడికతో నిండిపోవడం, పునరుద్ధర ణకు వీలుకాని స్థితిలోకి జారడం, లవణశాతం అధికం కావడం, పారిశ్రామిక వ్యర్థాలతో కలుషితం కావడంతో మానవ వినియోగానికి అర్హతను కోల్పోయాయి.వాటర్ బాడీస్ సెన్సెస్‌తో లభించిన వివరాలతో నీటి వనరుల పరిరక్షణ, స్వార్థపూరిత దుర్వినియోగ కట్టడి,సరైన అవసరాలకు మాత్రమే వాడుకోవడం, పునరుద్ధరణకు అడుగులు పడడం,చట్టాలఅమలుతో కాపాడడం లాంటి లక్ష్యాలను అధిగమిస్తూనే ఆర్థిక, సామాజిక, పర్యావరణ సుస్థిరత సాధనకు కూడా ఉపయుక్తంగా ఉంటుంది. నీటివనరుల సుస్థిర నిర్వహణకు నీటివనరుల గణన వినియోగపడుతుంది. జలం లేనిదే జీవం లేదు.జలమే సమస్త జీవుల ప్రధాన అవసరం. జలవనరుల ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకొని నీటి వనరులను కాపాడుకోవడం,జలకాలుష్యాన్ని కట్టడిచేయడం, నీటిని పొదుపుగా వాడుకోవడం, పూడికతీతను తరుచుగా చేయడం, చెక్ డ్యామ్‌లను నిర్మించడం,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,చెరువు కట్టల్ని బలోపేతం చేయడం లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

# రూ.17 వేల కోట్ల విలువైన 2 వేల నోట్లు వచ్చాయి : ఎస్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 31:** రూ.వేల నోటును చలామనిలో నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 19న ప్రకటన విడుదల చేసిన ఆర్‌బిఐ 24వ తేదీ నుంచి నోట్ల మార్పిడికి అవకాశం కల్పించింది. దీంతో జనం తమ దగ్గర ఉన్న పెద్ద నోట్లను బ్యాంకుల్లో మార్చుకుంటున్నారు. ఇందులో ఎక్కువ శాతం మంది బ్యాంకు ఖాతాదారులు రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికే మొగ్గు చూపుతున్నారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఆర్‌బిఐ నిర్ణయంతో ఈ వారం రోజుల్లో రూ.17 వేల కోట్ల విలువైన పెద్ద నోట్లు ఎస్‌బిఐకి వచ్చాయని పేర్కొంది. ఇందులో సుమారు రూ.14 వేల కోట్ల విలువైన నోట్లను ఖాతాదారులు డిపాజిట్ చేయగా మిగతా రూ.3 వేల కోట్ల విలువైన నోట్లను ఖాతాదారులు డిపాజిట్ చేయగా మిగతా రూ.3 వేల కోట్ల విలువైన నోట్లను మార్చుకున్నారని వివరించింది. నోట్ల మార్పిడి, డిపాజిట్‌కు సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఉండడంతో బ్యాంకుల్లో డిపాజిట్లు పెరుగుతాయని బ్యాంకు రీసెర్చ్ వింగ్ అంచనా వేసింది. దాదాపు 80 శాతం ఖాతాదారులు రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేస్తుండడంతో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల పరంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లక్ష కోట్లకంటే గణనీయంగా పెరుగుతుందని ఎస్‌బిఐ రీసెర్చ్ వింగ్ పేర్కొంది.




# మోడీజీ దేవుడికే పాఠాలు చెప్పగల ఘనుడు
## అమెరికాలో రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, మే 31:** అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం భారత ప్రజలను భయపెడుతోందని, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. ఇక ప్రధాని మోడీ దేవుడికే పాఠాలు చెప్పే ఘనుడంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాలిఫోర్నియాలోని శాంటా క్లారాలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో హక్కుల కార్యకర్తలు, విద్యావేత్తలతో రాహుల్ చర్చా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్, ప్రధాని మోడీపై విమర్శల వర్షం కురిపించారు. అంతా తమకే తెలుసు అని ప్రజలను నమ్మించే వ్యక్తులు భారత్‌లో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. వారు శాస్త్రవేత్తలకే శాస్త్రాన్ని చెబుతారు. చరిత్రకారులకు చరిత్రను వివరిస్తారు. సైన్యానికి యుద్ధాన్ని నేర్పిస్తారు. వారు దేవుడితో కూర్చుంటే ఆయనకే వివరించగల సమర్థులు, ప్రధాని నరేంద్ర మోడీ అందుకు గొప్ప ఉదాహరణ. ఒకవేళ మోడీ ఆ భగవంతుడి పక్కన కూర్చుంటే, ఈ ప్రపంచం ఎలా పనిచేస్తుందని దేవుడికే చెప్పగలరు. అప్పుడు భగవంతుడు కూడా తాను సృష్టించిన విశ్వం ఇదేనా అని గందరగోళానికి గురవుతారు' అంటూ రాహుల్ ఎద్దేవా చేశారు. బిజెపి ప్రజలను భయపెడుతోంది. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. ప్రజలతో మమేకమయ్యేందుకు అవసరమైన అన్ని సాధనాలను బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రించింది. ఒకప్పటి రాజకీయ వ్యూహాలు ఇక పనిచేయని అర్థమైంది. అందుకే బిజెపి జోడో యాత్రను చేపట్టా. నా యాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నించింది. కానీ అవి ఫలించలేదు. మా యాత్రకు మరింత ఆదరణ దక్కింది. ఆ ప్రయాణంలో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని రాహుల్ గాంధీ వివరించారు. వారం రోజుల పర్యటన నిమిత్తం రాహుల్ గాంధీ మంగళవారం అమెరికా చేరుకున్నారు.' మొహబత్ కి దుకాణ్' పేరుతో కాలిఫోర్నియాలో ఆయన ఈ కార్యక్రమం నిర్వహించారు. వాషింగ్టన్, న్యూయార్క్‌లోనూ రాహుల్ పర్యటించనున్నారు. అక్కడి ప్రవాసభారతీయులతో ఆయన ముచ్చటించనున్నారు. అమెరికా చట్టసభ ప్రతినిధులు, ఇతర రంగాల ప్రముఖులతో ఆయన చర్చలు జరపనున్నారు. జూన్ 4న న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నట్లు కాంగ్రెస్ వెల్లడించింది.



# శాంతికి భగ్నం కలిగించే చర్యలను కఠినంగా అణిచివేస్తాం




## ప్రత్యేక గిరిజన రాష్ట్రం మణిపూర్ ప్రాదేశిక సమగ్రతకు విఘాతం
## సుస్థిర శాంతిస్థాపనకు పౌరసంఘాలు కలిసిరావాలి
## కుకీ, మైతీ తెగల నేతలతో కేంద్ర మంత్రి అమిత్‌షా చర్చలు

**గువాహతి, మే 31:** మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను అదుపుచేసేందుకుగాను జరుగుతున్న రాష్ట్రప్రభుత్వ కార్యాచరణను మరింత వేగవంతంచేసి ఇరువర్గాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదేశాలు జారీచేసారు. తన నాలుగు రోజులపర్యటనలో భాగంగా అమిత్‌షా మణిపూర్‌లోని సరి హద్దు పట్టణం మోరేను సందర్శించారు. భారత్ మైన్మార్ సరిహద్దుల్లో ఈ పట్టణం ఉంది. నెలరోజులుగా కొన సాగు తున్న జాతుల వైరం, ఉద్రిక్తతలను పరిగణనలోనికి తీసుకుని అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలన్నింటినీ హోంమంత్రి సంద ర్శించారు. ఇప్పటివరకూ ఈ ఘర్షణల్లో 80 మంది చనిపోయారు. అతేకాకుండా రెండుజాతులమధ్య చెలరేగిన వైరం సర్దుబాటుచేసేందుకు ఇంఫాల్‌లో మంత్రి విడతల వారీగా సమావేశాలునిర్వహించారు. కుకీ, మైతీ తెగల నాయ కులతోను, ఉన్నతస్థాయి సెక్యూరిటీ అధికారులు, మణిపూర్ కేబినెట్‌తో కూడా పాల్గొని ఈ ఉద్రిక్తతల పరిష్కారంపై చర్చించారు. అలాగే శాంతిస్థాపనకోసం మణిపూర్‌లో ఆఃలపక్ష సమావేశం కూడా నిర్వమించారు. మొత్తం ఇప్పటివరకూ తొమ్మిది సమావేశాలునిర్వహించిన అమిత్‌షా తక్షణమే సుస్థిర శాంతినెలకొల్పేందుకు అన్నివర్గాలు సహకరించాలనికోరారు. సరిహద్దుపట్టణం మోరేను పర్యటించిన మోడీ కుకీ సివిల్‌సొసైటీ నాయకులతో చర్చలుజరిపి ప్రస్తుతం అక్కడ ఉన్న భద్రతా చర్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కాంగ్పోక్పి జిల్లాలోపర్యటించారు. ఈ ప్రాంతంలోనే కుకీ తెగలు అత్యధిక జనాభా ఉంది. అలాగే మైతీ తెగకు చెందినవారి గ్రామాలుకూడా ఉన్నాయి. ఈఘర్షణల్లో భారీగా దెబ్బతిన్న జిల్లాకూడా ఇదే. రెండుతెగలకు చెందిన ఆరాధ్యమందిరాలు, ఇరువర్గాల భవనాలు కట్టడాలను కూడా ధ్వంసంచేసారు. ఓపక్క అమిత్‌షా చర్చలుజరుపుతుండగానే రాష్ట్రంలోకొన్ని చోట్ల అల్లర్లుజరిగాయి. కల్లోలితకారులు, సెక్యూరిటీ దళాలమధ్య కాల్పులుజరిగాయి. కాక్‌చింగ్‌జిల్లాలోని సుగ్ను ప్రాంతంలో ఈ కాల్పులుజరిగినట్లు నివేదికలందాయి. ఇంఫాల్ తూర్పు ప్రాంతంల్నోఇ సాగోల్మాంగ్ ప్రాంతంలోను ప్రత్యేక దాడులు జరిగాయి. ఒక గిరిజన సాలిడారిటీ మార్చి సందర్భంగా గతనెలలో ఈ ఘర్షణలు ఎగిసిపడ్డాయి. మైతీతెగను ఎస్టీజాబితాలో చేర్చాలని, తమకు ఎస్టీహోదా కల్పించాలని డిమాండ్‌చేసారు.అక్కడినుంచే ఘర్షణలు పెరిగి తుపాకులమోత ఎక్కువయింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు ఆశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్‌భల్లా, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్‌కుమార్ డేకా కూడా ఉన్నారు. మణిపూర్‌కేబినెట్ సమావేశం తర్వాత ఐదు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోవాలని భావించారు. రాష్ట్రంలో ముందు సాధారణపరిస్థితులు నెలకొల్పడం, శాంతిభద్రతలను మెరుగుపరచడం, పునరావాస రక్షణ చర్యలు పర్యవేక్షణ, హింసలో మృతుల కుటుంబాలకు పరిహారం, ప్రసార సౌకర్యాలను తిరిగి పునఃప్రారంభించి విషప్రచారాన్ని కట్టడిచేయాలనినిర్ణయించారు. శాంతికి భగ్నం కలిగించే చర్యలను కఠినంగా అణిచివేయాలని ఈ హింసకు మూలకారణాలను సిబిఐ దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. పదిమంది గిరిజన ఎమ్మెల్యేలు ఈసందర్భంగానే గిరిజనులకోసం ప్రత్యేకరాష్ట్రం కావాలని కోరారు. అయితే మణిపూర్ ప్రాదేశిక సమగ్రతలో రాజీపడే ప్రశ్నేలేదని అమిత్‌షా వారికి స్పష్టంచేసారు

. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న చురచంద్‌పూర్‌జిల్లాలో షా పర్యటించి హింసను కట్టడిచేసేందుకు పౌరసంఘాల నాయకులు సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని గిరిజన తెగలకు 20 టన్నుల బియ్యం వెంటనే పంపిస్తామని అన్నారు. పర్యటించిన ప్రతిచోటా ప్రజలనుంచి పౌరసంఘాలనేతలనుంచి శాంతిస్థాపనకు అవసరమైన సూచనలు సలహాలను స్వీకరించారు.

# నేను మళ్లీ అధికారంలోకి వస్తే ఆ హక్కు ఉండదు: ట్రంప్

**వాషింగ్టన్, మే 31:** అక్రమ వలసదారులకు అమెరికాలో జన్మించే చిన్నారులకు లభించే పౌరసత్వ హక్కును తాను అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరపున 2024 అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగేందుకు అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న అభ్యర్థుల్లో ట్రంప్ ముందున్న విషయం విదితమే. తాజాగా ట్రంప్ ప్రచార విడియో ఒక దానిని ఆయన కుమారుడు ట్రంప్ జూనియర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ విడియోలో బర్త్ రైట్స్ అంశాన్ని సీనియర్ ట్రంప్ ప్రస్తావించారు. వాస్తవానికి ఇది అమెరికా రాజ్యాంగానికి విరుద్ధం, చిన్నారులకు అమెరికాలో పుట్టుకతో లభించే పౌరసత్వాన్ని ఆ దేశ రాజ్యాంగం 140 సవరణతో అందించారు. దీనికి అమెరికా చట్టసభ 1868లో ఆమోదించింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టగానే తొలిరోజే ఈ హక్కును రద్దు చేస్తానని పేర్కొన్నారు. పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరికి అమెరికా పౌరసత్వం లేదా చట్టపరంగా అమెరికాలో నివసించే హక్కు ఉండాల్సిం దేని ట్రంప్ జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 2018లో ట్రంప్ ఇటువంటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయాలని ట్రంప్ భావించారు. కానీ తర్వాత ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. జో బైడెన్ తీరును ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రస్తుతం రికార్డుస్థాయిలో వలసదారులు అమెరికాలోకి చొరబడుతున్నారని విమర్శించారు. పిల్లలకు పుట్టుకతో లభించే పౌరసత్వ హక్కు వలసదారులను ఎక్కువగా ఆకర్షిస్తోందన్నారు.





# హామీల ఫార్ములాతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్
## రాజస్థాన్‌లో ప్రధాని మోడీ

**అజ్మీర్, మే 31:** కాంగ్రెస్‌పార్టీ ఇస్తున్న హామీల ఫార్ములా అలాగే కొనసాగితే దేశం దివాలా స్థితికి చేరుతుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మరో ఐదునెలల్లో ఎన్నికలకు వస్తున్న రాజస్థాన్‌పై బిజెపి ఫోకస్ పెంచింది. ఇప్పటికే రాజస్థాన్‌లో మూడుసార్లు పర్యటించిన మోడీ నాలుగోపర్యటనగా అజ్మేర్, పుష్కర్‌లలో జరిగిన ర్యాలీల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్‌ప్రభుత్వం హామీల ఫార్ములా కొనసాగిస్తోందని, ఇదే తీరులో కొనసాగితే ప్రభుత్వ స్థిరత్వం ఏమిటో పాలకులు చెప్పాలంటూ విమర్శించారు. బిజెపి జన్‌సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రధానిమోడీ ఈ రెండుచోట్లా అవినీతికాంగ్రెస్ అంటూ ధ్వజమెత్తారు. కర్ణాటకలోని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఐదు గ్యారంటీలు ఇచ్చిందని, చెపుతూ కాంగ్రెస్‌పార్టీ ఇపుడు కొత్తఫార్ములా చేపట్టిందని, హామీల ఫార్ములాతో వస్తోందని, అయితే వారు ఎక్కడా వారిచ్చిన హామీలను భర్తీచేసారా అని ప్రశ్నించారు. అదేజరిగితే దేశం మొత్తం దివాలా దిశకు చేరుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఆధ్వ ర్యంలోప్రారంభించారు. సాంఘికసంక్షే పథకాలు ఉచిత విద్యుత్‌నుంచి వంటగ్యాస్ చౌకధరలకే అంది స్తామని ప్రకటించారు. దీనిపై ప్రధానిమోడీ మాట్లా డుతూ 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్‌పార్టీ దేశంలో పేద రికాన్ని నిర్మూలిస్తామని చెప్పిందని, ఇప్పటికయినా హామీ నెరవేర్చిందా ఆపార్టీ నిరుపేదలకు ఈ హామీతో ద్రోహంచేసిందని చెప్పుకొచ్చారు. పేదలను పేదలు గానే అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ నిరుపేదలను మభ్యపెడుతోందని అన్నారు. రాజస్థాన్‌ప్రజలు కూడా ఇలాంటి హామీలతో ఎక్కువ నష్టపోయారన్నారు. ఇపుడు రాజస్థాన్ పరిస్థితినే ప్రజలు గమనించాలని, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి, మంత్రులు వారిలో వారే కొట్టుకుంటున్నారని మోడీ ఎద్దేవాచేసారు. గడచిన తొమ్మిదేళ్లలో తమ ప్రభుత్వం ప్రజలసేవకే అంకితం అయిందని, సుపరిపాలన, పేదల సంక్షేమమే తమకు లక్ష్యమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఒకేసారి చదువుతూ ఏకరువుపెట్టారు.

2014కు ముందు ప్రజలు అవినీతికి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చారని, ప్రధాన నగరాల్లో ఉగ్రదాడులు ముమ్మరంగా సాగాయని, ఆనాడు కాంగ్రెస్‌పార్టీ రిమోట్‌కంట్రోల్‌ప్రభుత్వం నడిపిందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీయే అవినీతి వ్యవస్థను వృద్ధిచేసిందని, ప్రజల రక్తం తాగుతూ అభివృద్ధిని దాచిపెట్టిందన్నారు. ఆనాడు రాజీవ్‌గాంధీయే స్వయంగా పేదలకు ఖర్చుచేసే వందపైసల్లో కేవలం 15 పైసలు మాత్రమే పేదలకు చేరుతోందనిఅన్న అంశాన్ని మోడీ ర్యాలీలో గుర్తుచేసారు. అంతకుముందు ప్రధానిమోడీ పుష్కర్‌ను సందర్శించారు. దేశంలోనే ఏకైక మందిరంగా ఉన్న బ్రహ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

# ధ్రువ్ హెలికాప్టర్లకు క్లియరెన్స్ పునరుద్ధరించిన సైన్యం


**న్యూఢిల్లీ, మే 31:** భారత సైన్యంలో ధ్రువ్ హెలి కాప్టర్లకు క్లియరెన్స్‌ను సైన్యం పునరుద్ధరించింది. దాదాపు నెలరోజులుగా ఈ దేశీయ హెలికాప్టర్లను సైన్యం వినియోగించడం లేదు. తాజాగా కొన్ని షర తులతో కూడిన క్లియరెన్స్ ను జారీ చేశారు. దీంతో కేవలం కొన్ని పరిమిత, అత్యవసర ఆపరేషన్ల కోసం మాత్రమే దీనిని వినియోగించే అవకాశం ఉంది. అంతేకాదు. ఈ హెలికాప్టర్లను పూర్తిగా తనిఖీలు చేసి అవసరమైన ఫిట్‌నెస్ ధృవీకరణ లభిం చిన తర్వాత మాత్రమే ఎగరాలని నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సైన్యం వద్ద దేశీయంగా తయారుచేసిన 145 ధ్రువ్ హెలికాప్టర్లు ఉండగా వాయుసేన వద్ద 70, నౌకాదళం వద్ద 18, కోస్టుగార్డ్ వద్ద 20 వరకు ఉన్నాయి. తాజా నిబం ధనల ప్రకారం హెలి కాప్టర్లకు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి ఫిట్‌నెస్ లభించిన తర్వాతే వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంటుంది. మే 4న జమ్ముకశ్మీర్‌లో జరిగినధ్రువ్ హెలికాప్టర్ ప్రమాదంలో ఒక టెక్నీ షియన్ మృతి చెందగా ఇద్దరు పైలట్లు గాయ పడ్డారు. ఈ ప్రమాదం తర్వాత నిబంధనల ప్రకా రం సైన్యం ధ్రువ్‌ల విన యోగాన్ని తాత్కా లికంగా నిలిపివేసింది. అంతకు ముందే రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో నౌకా దళం, కోస్టుగార్డ్ కూడా నెలరోజుల పాటు ధ్రువ్‌ల వినియోగాన్ని నిలిపి వేశాయి. ధ్రువ్ హెలి కాప్టర్లు భారత సాయుధ దళాలకు ప్రధాన సాధ నంగా ఉన్నాయి. సియా చిన్, లద్దాఖ్ వంటి అత్యధిక ఎత్తైన ప్రాంతా ల్లోని సైనికులకు ఇవి సేవలు అందిస్తున్నాయి.

# ప్రపంచదేశాల్లో 68.95 కోట్లమంది వైరస్ బాధితులు
## 68.84 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 31:** ప్రపంచదేశాల్లో కరోనా ఛాయలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లో ఈవైరస్ జాడ ఇంకా ప్రజలను భయపెడుతూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.84 లక్షలమందిచనిపోయారు. మరో 38,124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 24.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.61 లక్షలమంది చనిపోయారు. మరో 5785 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికాదేశాల్లో 12.67 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.33 లక్షలమంది చనిపోయారు. 6209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.75 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,368 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,772 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,79,281 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,093 మందిచనిపోయారు. రికవరీలు 1.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,49,258 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ప్రధాని హత్యకు కుట్రకేసులో ఎన్ఐఎ దాడులు!

**న్యూఢిల్లీ, మే 31:** జులై 2022లో పాటాలో ప్రధాని నరేంద్ర మోడీని హత్య చేయాలన్న పిఎఫ్ఐ కుట్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్ఐఎ తాజాగా కర్ణాటకలోని 16 చోట్ల దాడులు నిర్వహించింది. ఈ కుట్రకు సంబంధించి పుట్టూరు, కుర్నాడక్, కుంబ్ర, తారిపాడ్పు గ్రామల్లో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసింది. అనుమానితులుగా మహమ్మద్ హారిస్, సాజిద్ హుస్సేన్, ఫైజల్ అహ్మద్, సంషుద్దీన్‌లను గుర్తించారు. గతే దాది ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ పిఎఫ్ఐపై చేసిన దాడుల్లో ఆ సంస్థ సభ్యుడు షఫీక్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. పిఎఫ్ఐ సంస్థ 12 జులై 2022 నాడు ప్రధాని మోడీని పాట్నాలో హత్య చేయడానికి కుట్రపన్నినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. అంతేకాకుండా పిఎఫ్ఐ మరిన్ని టెర్రర్ మాడ్యూల్స్, దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించింది. బుధవారం దక్షిణ కన్నడ జిల్లాలోని 16 చోట్ల ఎన్ఐఎ దాడులు చేసి ఈ కుట్రకు సంబంధించిన పలు పత్రాలను స్థానికుల సాయంతో వెరిఫికేషన్ చేసింది. పుత్తూరు, బెల్టంగాడి, వెనూరు వంటి ప్రదేశాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. పిఎఫ్ఐ ప్రతినిధులకు చెందిన ఇళ్లు, ఆఫీసులు, ఆసుపత్రుల్లో ఇవి జరిగాయి. గల్ఫ్ దేశాల నుంచి అందే సొమ్ముతో పిఎఫ్ఐ భారత్‌లో ఉగ్రవాదానికి పాల్పడుతోందనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ భారత దేశంలో పిఎఫ్ఐ హవాల నెట్‌వర్క్‌ను పెకలించేందుకు ఈ దాడులు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. 2022లో పాట్నాలోని పుల్వార్ షరీఫ్ వద్ద ఐదుగురు వ్యక్తులు జాతి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఈ దాడిలో చాలా కీలక పత్రాలు బయటపడ్డాయి. వీటిల్లో పిఎఫ్ఐ మిషన్ 2047 కూడా ఉంది. తాజాగా పిఎఫ్ఐ నెట్‌వర్క్ దక్షిణ కన్నడ జిల్లాలో ఉన్నట్లు అంచనాకు వచ్చి ఎన్ఐఎ ఈ దాడులు చేపట్టింది.




# పంజాబ్ కేబినెట్‌లోకి మరో ఇద్దరు ఎమ్మెల్యేలు



**చండీఘర్, మే 31:** పంజాబ్‌లోని భగవంత్‌సింగ్‌మాన్ ప్రభుత్వం కేబినెట్‌ను విస్తరించింది. ఆప్ ఎమ్మెల్యేలు గుర్మీత్‌సింగ్ ఖుడియాన్, బల్కార్‌సింగ్‌లను మంత్రివర్గంలోకి తీసుకుంది. గవ ర్నర్ బన్వారిలాల్ పురోహిత్ ఇద్దరు మంత్రులచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారంచేయించారు. ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. ముక్త్‌సర్‌జిల్లాలోని లాంబి స్థానంనుంచి ఖుదియన్ పోటీచేసి ఆప్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాష్‌సింగ్ బాదల్‌ను ఆయన స్వస్థలంలోనే 11,396 ఓట్లతో ఓడించారు. 2021లో కాంగ్రెస్‌కు రాజీనామాచేసి ఖుదియన్ ఆప్‌లోచేరి మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. బాల్కర్ సింగ్ కర్తార్‌పూర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. జలంధర్‌ప్రాంతంలోని రిజర్వుడు స్థానం కర్తార్‌పూర్. సింగ్‌మాజీ పోలీస్ అధికారికూడా ఆమ్ ఆద్మీపార్టీలో 2021లో చేరారు. పంజాబ్‌పోలీస్‌నుంచి రిటైర్ కాగానే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. కర్తార్‌పూర్ అసెంబ్లీస్థానం జలంధర్ పార్లమెంటుస్థానం పరిధిలో ఉంది. అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లోనే సుశీల్‌రింకు భారీ విజయంతో ఉప ఎన్నికలో గెలిచారు. 14నెలల మాన్ ప్రభుత్వం మూడోసారి మంత్రివర్గాన్ని విస్తరించింది. 2022 జులైలో మాన్‌ప్రభుత్వం మొదటి విస్తరణలో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకుంది. ఈ ఏడాదిజనవరిలోకూడా సీనియర్ ఆప్ నేత పాటియాలా రూరల్ ఎమ్మెల్యే డా.బల్బీర్‌సింగ్‌ను కేబి నెట్ మంత్రిగా ఎంపికచేసారు. ఫౌజాసింగ్ సరారి రాజీ నామాతో బల్బీర్‌సింగ్‌కు స్థానం కల్పిం చారు. ఇక మంగళవారం ఇందర్‌బీర్ సింగ్ నిజ్జర్ వ్యక్తిగత కార ణాలపై రాజీనామా చేసారు.

పంజాబీ దినపత్రికఅజిత్ ఎడిటర్ ఇన్‌ఛీఫ్ బర్జిందర్‌సింగ్ హందర్ద్‌కు మద్దతుగా నిలిచినందుకుగాను నిజ్జర్ విమర్శలు ఎదుర్కొన్నారు. జంగ్ ఇ ఆజాది స్మారక నిర్మాణం జలంధర్‌లో చేపట్టాల్సి ఉంది. ఇందు కోసం 315 కోట్లను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలపై ఇపుడు అజిత్ ఎడిటర్‌ఇన్‌ఛీఫ్ విజిలెన్స్ నిఘాలో ఉన్నారు. అందువల్లనే నిజ్జర్‌రాజీనామా చేయడంతో గవర్నర్ ఆమోదం తెలిపారు.

# మా వాటా జలాలు మాకివ్వాల్సిందే
## మహారాష్ట్ర సిఎం షిండేకు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య లేఖ



**బెంగళూరు, మే 31:** మహారాష్ట్ర, కర్ణాటక మధ్య జలాల పంపిణీ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. వరనా, కొయినా రిజర్వాయర్ నుంచి కృష్ణానదికి 2.00 టిఎంసిల జలాలు, ఉజ్జయిని రిజర్వాయర్ నుంచి భీమా నదికి 3.00 టిఎంసి నీటిని వదలాల్సిందిగా సంబంధిత అధికారుల ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు ఒక లేఖ రాశారు. ఉత్తర కర్ణాటకలోని ప్రజలు, పశవుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు తక్షణం ఈ జలాలను విడుదల చేయాలని సిద్ధరామయ్య ఆ లేఖలో కోరారు. కర్ణాటకకు మహారాష్ట్రతోనే కాకుండా పొరుగున్న ఉన్న తమిళనాడుతోనూ జలవివాదాలు ఉన్నాయి. కావేరీ జలాల అంశం తమిళనాడు, కర్ణాటక మధ్య ఉండగా, కృష్ణ జలాల షేరింగ్ వివాదంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. చిరకాలంగా ఉన్న ఈ సమస్యలను పరిష్కరిచేందుకు కేంద్రం, సుప్రీంకోర్టు, హైకోర్టులు, కేంద్ర జలవనరుల కమిషన్, కావేరీ రివర్ మేనేజిమెంట్ అథారిటీ, కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాయి. ఇది చాలా క్లిష్టమైన అంశం కావడంతో పాటు భాగస్వామ్య రాష్ట్రాల్లోని లక్షలాది మంది రైతులపై ప్రభావం సైతం ఉంటుంది. గత యేడాది సెప్టెంబర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చొరవ తీసుకుని, నదీ జలాల పంపిణీకి సంబంధించి సంయుక్త పరిష్కారాన్ని దక్షిణాది రాష్ట్రాలు కొనుగొనాలని కోరారు. తిరువనంతపురంలో జరిగిన 30వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఉద్దేశించి అమిత్ షా ఈ సూచన చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణను కోరారు. ఈ సమావేశంలో మొత్తం 26 అంశాలపై చర్చ జరగగా 9 అంశాలు పరిష్కారమయ్యాయి. 17 అంశాలపై మరోసారి చర్చించేందుకు నిశ్చయించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్‌కు సంబంధించిన 9 అంశాలున్నట్లు సమావేశానంతరం విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొంది.

# ఐదునెలల కనిష్టానికి కీలకరంగాల వృద్ధి

**న్యూఢిల్లీ, మే 31:** భారత్‌లో కీలక రంగాల వృద్ధిఐదు నెలల కనిష్టానికి నమోద యింది. మార్చినెలనాటికి 3.6శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. మొత్తం ఎనిమిది మౌలిక వనరుల పరిశ్రమలు మార్చి నెలలో కేవలం 3.6శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేసాయి. మొత్తం ఆరు కీలకరంగాల్లో వృద్ధి మందగించింది. సహజ వాయురంగంలో 2. 8శాతం, చమురు శుద్ధి రంగ ఉత్పత్తుల్లో 1.5 శాతం, ఎరువులరంగంలో 9.7శాతం, ఉక్కుపరంగా 8.8శాతం, సిమెంట్ మైనస్ 0.8శాతం విద్యుత్ మైనస్ 1.8శాతం వృద్ధిని నమోదుచేసాయి. బొగ్గు ఉత్పత్తి మాత్రం 12.2 శాతంగా ఉంది. ముడి చమురు ఉత్పత్తి మెరుగు పడినా ఇప్పటికీ మైనస్ 2.8శాతంగానే ఉంది. 2023 ఆర్థిక సంవత్స రంలో కీలకరంగం వృద్ధి 7.6శాతంగా ఉంది. అంతకు ముందు సంవత్స రం 10.4శాతంగా ఉంటే ఈ ఏడాది భారీగా తగ్గింది. ముడిచమురు ఉత్పత్తి మైనస్ 1.7శాతంగా ఉంది. గడచిన 11 నెలలుగా ఉత్పత్తి మందగించింది. బొగ్గు ఉత్పత్తిపరంగా చూస్తే 14.8శాతం, ఎరు వుల ఉత్పత్తి 11.3 శాతం ఉంది. 11 ఏళ్ల గరిష్టంలో బొగ్గు ఉత్పత్తి నమోద యింది. ఎనిమిదేళ్ల గరిష్టా నికి విద్యుత్ ఉత్పత్తి 8.9శాతంగా ఉంది. ఎని మిది రంగాలకు సంబం ధించినంతవరకూ కేవలం బొగ్గు, ముడిచమురు ఉత్ప త్తు ల్లోనే కొంత సానుకూలత ఉందని ఇక్రా రేటింగ్స్ చీఫ్ ఎకానమిస్ట్ అదితినాయర్ అన్నారు.


# జ్ఞానవాపి మసీదుకేసులో వారణాసి కోర్టుకే విచారణ బాధ్యతలు
## మసీదుకమిటీ సవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు



**వారణాసి, మే 31:** గ్యానవాపి మసీదులో హిందూ శివలింగానిన ఆరాధించేందుకు అనుమతించాలన్న పిటిషన్‌పై ఈ విచారణ స్థానిక కోర్టులోనే కొనసాగుతుందని, వారణాసి కోర్టు విచారణ పూర్తిచేస్తుందని అలహాబాద్‌హైకోర్టు స్పష్టంచేసింది. బుధవారం మసీదు కమిటీ దాఖలుచేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ మసీదులో హిందూ మహిళలు కొందరు గ్యానవాపి మసీదులో ఉన్న దేవుళ్లను ఆరాధించేందుకు అనుమతించాలన్న కోర్టు అనుమతిని వారణాసి కోర్టు విచారణచేస్తుందన్నారు. అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ, సున్నీ వక్ఫ్‌బోర్డులు హైకోర్టులో ఈకేసును డిస్మిస్‌చేయాలని పిటిషన్ దాఖలుచేసారు. 1991 ఆరాధనమందిరాల చట్టం ప్రకారం ఈ పిటిషన్ చెల్లదని, సెంట్రల్ వక్ఫ్‌బోర్డు చట్టం 1995 ప్రకారం కూడా చెల్లదనం అందువల్ల ఈ పిటిషన్‌ను కొట్టివేయాలన ఇకోరారు. వీరి పిటిషన్ వారణాసి జిల్లా కోర్టు జడ్జి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉంది. అంతకుముందు ఇదే అభ్యంతరాలను వారు కేసులో దాఖలుచేస్తే జిల్లా జడ్జి తిరస్కరించారు. రాఃసింగ్‌మరో తొమ్మిది మంది ఈ కేసును వారణాసి కోర్టులో దాఖలుచేసారు. గ్యానవాపి మసీదరులో ఉన్న శృంగార్‌గౌరి మాతను నిత్యం పూజించేందుకు అనుమతించాలన ఇకోరారు. దీనితో అక్కడినుంచే వివాదం మొదలయింది. అలహాబాద్‌కోర్టు ఈ వాదనలను విన్నతర్వాత 2022 డిసెంబరు 23వ తేదీ తన తీర్పును రిజర్వులో ఉంచింది. 2021 ఏప్రిల్‌నుంచి ఈ గ్యానవాపి మసీదు వివాదం చెలరేగుతోంది. వారణాసి కోర్టు పురావస్తుసర్వేశాఖను సమగ్ర సర్వేనిర్వహించాలని ఆదేశించింది.

# విఫలమైన నిఘా ఉపగ్రహ ప్రయోగం

**ప్యాంగ్యాంగ్, మే 31:** ఉత్తర కొరియా తొలిసారి చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం తీవ్ర భయాందోళనకు కారణమైంది. ఈ ప్రయోగం విఫలం కావడంతో ఆ రాకెట్, ఉపగ్రహ శకలాలు ఎక్కడొచ్చి మీద పడతాయోనని దక్షిణ కొరియా వణికిపోయింది. ఉత్తరకొరియా అధికారికంగా ఈ ప్రయోగం విఫలమైన విషయాన్ని బుధవారం వెల్లడించింది. ఉప్రగహాన్ని తీసుకెళుతున్న రాకెట్ తొలి, రెండో దశల సమయంలో థ్రస్ట్‌ను కోల్పోయినట్లు పేర్కొంది. తమ శాస్త్రజ్ఞులు ఈ వైఫల్యానికి గత కారణాలను అధ్యయనం చేస్తున్నారని తెలిపింది. ఈ శకలాలు కొరియా ద్వీపకల్పంలోని ఉత్తరం వైపు సముద్ర జలాల్లో పడినట్లు వెల్లడించింది. కిమ్ సైనిక విస్తరణ చర్యలకు ఇది పెద్ద ఎదురుదెబ్బ. బుధవారం ఉదయం 6.29 సమయంలో ఉత్తరకొరియాలోని ఈశాన్య ప్రాంతంలోని తాంగ్‌ఛాంగ్-రీ లోని ప్రధాన అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం చేపట్టిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రాకెట్ కూలిపోయే సమయంలో అసాధారణ గమనంలో ప్రయాణించిందని వెల్లడించారు. దీనిపై అమెరికాతో సమన్వయం పెంపొందించుకొన్నట్లు తెలిపారు. కొన్ని రాకెట్ శకలాలను కూడా దక్షిణ కొరియా స్వాధీనం చేసుకొంది. మరోవైపు జపాన్ స్పందిస్తూ, ఏ వస్తువు కూడా అంతరిక్ష కక్ష్యలోకి చేరుకోలేదని వెల్లడించింది. ఉత్తరకొరియా రాకెట్ ప్రయోగించిన విషయం తెలియగానే దక్షిణ కొరియా, జపాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీచేశారు. సియోల్ ప్రజలకు స్పీకర్లలో, ఫోన్ సందేశాల ద్వారా హెచ్చరించింది. మరోవైపు జపాన్ ఒకినావాలో క్షిపణి హెచ్చరిక వ్యవస్థను సిద్ధం చేసింది. ఈ ప్రాంతం ఉత్తరకొరియా రాకెట్ గమనమార్గంలో ఉండడంతో ఈ చర్యలు తీసుకొంది. ప్రజలను భవనాలు, అండర్‌గ్రౌండ్‌ల్లోకి వెళ్లమని హెచ్చరికలు జారీచేశారు. ఉత్తరకొరియా ప్రయోగాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇది ఐక్యరాజ్యసమితి ఆంక్షలకు వ్యతిరేకంగా బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీని ఉపయోగించడమే అని పేర్కొంది. దీనిపై జాతీయ భద్రతా సలహా మండలి ప్రతినిధి ఆడమ్ హోడ్స్ మాట్లాడుతూ అధ్యక్షుడు జో బైడెన్, నేషనల్ సెక్యూరిటీ టీమ్ అమెరికా మిత్రదేశాలు, భాగస్వాములతో సమన్వయం చేసుకొంటున్నారని వెల్లడించారు.





హుస్నాబాద్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతున్న పార్లమెంట్ మాజీ సభ్యుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్

# 60వేల కోట్ల నుండి 6లక్షల కోట్లకు చేరిన అప్పులు

## మీరు చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

### బండి సంజయ్, వినోద్‌కుమార్‌కు సవాల్ విసిరిన పొన్నం

**హుస్నాబాద్,మే31,ప్రభాతవార్త:** దశాబ్ధి ఉత్సవాలు చేసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం తీరు ఆనాడు పోరాటం చేసినపుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ఏమాత్రం మారలేదని అనాడు 60వేల కోట్ల అప్పులున్న తెలంగాణ నేడు 6లక్షల కోట్ల అప్పులతో తులతూగుతోందని పార్లమెంట్ మాజీసభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ భగ్గుమన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీరేణుకాఎల్లమ్మ దేవాయలంలో దర్శించుకున్న అనంతరం విలేఖరులతో మాట్లాడారు.ఇక తెలంగాణ పరిస్థితి చూస్తుంటే పెనంలో నుండి పొయ్యి'లో పడిన చందంగా తయారైందని చమత్కరించారు.దశాబ్ధి ఉత్సవాలు చేసుకుంటున్న కెసిఆర్ అసలు తెలంగాణ అకాంక్షలను ఏమేరకు నరవేర్చాడో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ రాజధానిలో టాంక్‌బండ్ వద్ద పట్టణంలోని రహదారులు, వీధిలైట్లు, డివైడర్లు మినహా చేసిన అభివృద్ధి ఏంలేదని ప్రభాకర్‌గౌడ్ అన్నారు.తెలంగాణ ప్రజానీకం అకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిని సాధించుకునేందుకు ఒక్కటిగా కదం తొక్కాలని పిలుపునిచ్చారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధ్యక్షునిగా వ్యవపరిస్తున్న బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్‌సభ్యునిగా చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సంజయ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్ సైతం అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ప్రవీణ్‌రెడ్డి,టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,సింగిల్‌విండో అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య,జంగపల్లి అయిలయ్య,వల్లపు రాజు,పున్న సది, పూదరి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేట పట్టణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఎంఐయం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసి

# పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## రాష్ట్రంలో మైనార్టీల బంధు ప్రకటించాలి

### ఎఐఎంఐఎం జాతీయ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసి

**సదాశివపేట, మే 31, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పాలనలో విఫలమయ్యాయని ఎఐఎంఐయం జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసి విమర్శించారు. మంగళవారంరాత్రి సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పార్టీ అధ్యక్షులు గౌస్ పాష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అసదుద్దీన్ ఓవైసి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామాజిక రాజకీయాలపై మైనార్టీల, వెనుకబడిన తరగతుల, దళితుల జీవన పరిస్థితులపై వారి హక్కులను గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమయిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కొరకు బడ్జెట్‌ను అధికారికంగా తెలుపుతుంది కాని ఆ బడ్జెట్ వినియోగంలో ఎలాంటి ఉపయోగం అందటం లేదని విచారం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీల కొరకు మైనార్టీ బంధును అమలు చేసి మైనార్టీల ఆర్థికంగా స్థిరపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో ఎఐఎంఐసి పార్టీ పోటీ చేస్తుందని, ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తామో త్వరలోనే ప్రకటిస్తామన్నారు. మైనార్టీల కొరకు ఇస్లామిక్ సెంటర్‌లను ఏర్పాటు చేయడంతో తెలంగాణ ప్రభుత్వం విఫలమయిందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. త్వరలోనే మైనార్టీల సంక్షేమ కొరకు చొరవ తీసుకోవాలని ప్రభుత్వానికి హితువు పలికారు. కార్యక్రమంలో ఎఐఎంఐఎం శాసన సభ్యులు కౌసర్ మొమియోద్దిన్,ముజంఖాన్, ఎంఎల్‌సి రియాజుల్ హసన్,కార్పొరేటర్ సమద్‌బిన్ అబద్, ముబీన్, సలీం, రహ్మాన్ షానసీర్,ఆయాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దోస్త్‌కు 59,668 దాటిన దరఖాస్తులు

## 27,385 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు

### జూన్ 10 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు,11 వరకు వెబ్ ఆప్షన్లు,16న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు ఇప్పటి వరకు 59,668 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలంగాణరాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో జూన్ 10 వరకురిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఈ నెల 20 నుంచే వెబ్ ఆప్షన్లను ఇవ్వడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 27,385 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా,కాకతీయ,తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారాచేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు.రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

## వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై రైతులకు వివరించాలి: మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే31,ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీన జరిగే రైతు దినోత్సవం వేడుకలు జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నాగవరం తాండ రైతు వేదిక దగ్గర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పర్యవేక్షించారు. రైతువేదికలో రైతు దినోత్సవ సంబరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని విశ్లేషించి పంట కాలాన్ని ఒక రోజు ముందుకు జరపడంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం రైతు దినోత్సవం రోజు ఉంటుందన్నారు. ఒకప్పుడు తెలంగాణ రైతులు బీడుపారి మన ప్రాంతం గుండానే కృష్ణా గోదావరి పారుతూ తెలంగాణ ప్రాంతానికి సాగు, తాగునీరు దొరికేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక ప్రశ్నించే గొంతుకలకు తాళం వేస్తు కల్వకుర్తి లిఫ్ట్ , కాళేశ్వరం, తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషనన వంటి ఎన్నో పనులు పూర్తి చేసుకుని తెలంగాణ రైతాం గానికి సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు ఇస్తున్నామన్నారు. త్వరలో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసి సస్యశ్యామలం కాబోతుందని ఇలాంటి విజయాలను గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో సాధించి పదో సంవత్సరంలో అడుగి డుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను రైతు దినోత్సవ వేడుకల నుండే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 5వేల మంది రైతులకు సరిపడ అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్సవాలకు వచ్చే రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్‌లలో, నడుచుకుంటూ డప్పు , నృత్యాలతో ర్యాలీగా రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయిచందు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కో ఆపరేటివ్ అధికారిని కాలి క్రాంతి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



నాగవరం రైతువేదికలో అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## అత్యధిక ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే

# దేశంలో తెలంగాణ రాష్ట్రం టాప్

### వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలిపిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త: దేశంలోనే అత్యధిక ప్రసవాలు ప్రభుత్వ** ఆసుపత్రుల్లో జరుగుతూ తెలంగాణ ప్రభుత్వ హాస్పిటల్ చరిత్ర సృష్టించాయి. రాష్ట్రంలోని సంగారెడ్డి, నారాయణపేట, మెదక్, జోగులాంగ గద్వాల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 శాతం ప్రసవాలు జరుగుతున్నాయి. అలాగే 16 జిల్లాల్లో 70 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదవుతున్నాయి. ఏప్రిల్‌లో సగటున 69 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగి తెలంగాణలో రికార్డు సృష్టించింది. 2014లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు కేవలం 30 శాతం ఉండగా.. అదికాస్త 2022-23 సంవత్సరానికి రెట్టింపు కాకుండా ఏకంగా 62 శాతానికి పెరిగింది. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణలో భాగంగా అమలు చేస్తున్న మాతా శిశు సంరక్షణ చర్యలకు ఇది నిదర్శనమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఇంత ఘనత సాధించిన వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి హరీష్ రావు అభినందనలు తెలుపుతూ.. భవిష్యత్‌లోనూ ఇలానే చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ

## రూ.20 కోట్లు మంజూరు చేసిన ఎపి సిఎం జగన్‌కి ధన్యవాదాలు

### తిరుమల మాదిరే కరీంనగర్‌లోను సర్వ కైంకర్యాలు: మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కరీంనగర్‌లో అత్యంత వైభవంగా నిర్మిస్తూ శంకుస్థాపన చేసామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసర ఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం పద్మనగర్ ప్రనాంగణంలో తిరుమల తిరుపతి వేదపండితులచే టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్యేలు రసమయి, సుంకే రవిశంకర్, ఎమ్మెల్సీలు విష్ణ భానుప్రసాద్, కౌశిక్‌రెడ్డి, టిటిడి లెటకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు తదితర ప్రముఖుల, అశేష జనవాహిని సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచన, అగ్ని ప్రణయం, కుంభారాధన, విశేష హోమాలు, ఫిలేష్టికలకు, శంఖువుకు, అభిషేకం అనంతరం వేదమంత్రాలతో శంకుస్థాపన నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వరుని కృపతోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం సాకారం అయిందన్నారు. ఆలయ స్థలంలో ఆ దేవదేవుడే కోనేరు లాంటి పురాతన బావిని తనకిష్టమైన చింత చెట్టును ఏర్పాటు చేసుకోవడమే ఈ వైభవానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి కరీంనగర్ ప్రజాప్రతినిధులు ఆలయ అనుమతి కోసం ప్రతిపాదన చేసిన వెంటనే ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కి ప్రత్యేకంగా లేఖ రాయడం, కరీంనగర్‌లో పదెకరాల స్థలాన్ని కేటాయించడం, తదనంతరం ఏపీ సీఎం ఆమోదంతో టీటీడీ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరగడం చాలా సంతోషకరమన్నారు. టీటీడీ 20 కోట్ల నిధులతో ఆలయాన్ని నిర్మిస్తుందని, మిగతా నిర్మాణ నిధులను భక్తులమే సమకూర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, తిన్నారా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుర్మాచలం, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశం కర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతనిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపి మధ్య క్విడ్ ప్రోకో..

## ప్రభుత్వం మీ కనుసన్నల్లోనే నడుస్తోంది

### మరి ఎందుకు రోడ్డు విస్తరణ చేపట్టడం లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



బుధవారం జగిత్యాలలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అన్ని రంగాలలో మోసపోతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మాస్టర్ ప్లాన్ ఉప సంహరణను స్వాగతిస్తున్నామన్నారు. న్యాయ స్థానంలోని వివాదాలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఏం చర్యలు చేపట్టారో శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. నాలుగున్నరేళ్లుగా యావర్‌రోడ్డు విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదన్నారు.మాస్టర్ ప్లాన్ ఉపసంహరణ కోసం మే 8న ప్రభుత్వానికి విన్నవించి,మే 28న మాస్టర్‌ప్లాన్ ఉపసంహరణ జీవో జారీ చేయించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్‌రోడ్డు విస్తరణకు జూన్ 14,2021న ఉత్తర్వులు జారీ చేసిన నేటికి విస్తరణ పనులు చేపట్టడం లేదని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో రోడ్డు విస్తరణ ప్రధాన అంశంగా చర్చకు లేవనెత్తారు.నాలుగున్నర ఏళ్లు గడుస్తున్న విస్తరణ చేయడంలేదని అన్నారు. సిఎం కెసిఆర్ ఎక్కడికి వెళితే అక్కడ వరాలు ప్రకటిస్తున్నారు కదా జగిత్యాల వచ్చినప్పుడు యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ.100 కోట్లు ప్రకటన చేపిస్తే పరిష్కారం అయ్యేది కదా అని అన్నారు.బిజెపి టిఆర్ఎస్ మధ్య గతంలో ఉన్న మైత్రి బంధం కొనసాగుతోందని వీరు ఇరువురి మధ్య అంతర్గత ఒప్పందం ఉందని బిజెపి నాయకులే అంటున్నారన్నారు.లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఆధారాలతో వెలుగు చూస్తున్నా సిబిఐ మెతక ధోరణి బిజెపి బిఆర్ఎస్ మైత్రికి నిదర్శనం అన్నారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై నిన్న,మొన్నటి వరకు బండి సంజయ్,అరవింద్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.ప్రజలు విజ్ఞులని అన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈటల రాజేంధర్ వాస్తవ దృక్పథంతో మాట్లాడారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్స్ మాత్రమే బలమైన పార్టీ అని,రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర కాంగ్రెస్ బలోపేతానికి మరింత దోహద పడింది.పిసిసి పిలుపు మేరకు జూన్ 2న జిల్లా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణ ప్రధాత సోనియాగాంధీకి గ్రామ గ్రామాన క్షీరాభిషేకం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య,పిసిసి ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ చాంద్‌పాషా,పుప్పాల అశోక్,చందా రాధా కిషన్, లక్ష్మణరావు, మామిడిపల్లి మహిపాల్, లైసెట్టి విజయ్ పాల్గొన్నారు.

# రైతు బంధుకు కొత్త దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** రైతు బంధు పథకం కింద కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు బంధు పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. వానాకాలం సీజన్ కోసం రైతు బంధు పెట్టుబడి సాయం నిమిత్తం కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు సంబంధిత మండల విస్తరణ అధికారుల వద్ద దరాఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఇంకా నిర్ణయించలేదని పేర్కొంటున్నారు. అయితే రైతులు మాత్రం జాప్యం చేయకుండా దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఇందుకోసం పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు తీసుకుని పని దినాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

## వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న ఆందోళనలు

### కొనుగోలు, తరలింపు జరపాలని డిమాండ్

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ధాన్యం కొనుగోలు విషయంలో కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న తీవ్ర జాప్యంపై బుధవారం వివిధ జిల్లాల్లో రైతులు రోడ్డెక్కారు. ధాన్యం కొనుగోళ్లలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ నల్లగొండ జిల్లా తుప్రాన్ మండలంలోని రైతులు ఆందోళనలకు దిగారు. పంట వేసిన నాటి నుండి అమ్ముకునేంత వరకూ అన్నీ ఇబ్బందులే ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శబాష్‌పల్లి వద్ద రైతులు రోడ్డుకు అడ్డంగా నిలుచుని నిసన వ్యక్తం చేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ధాన్యం పండించి రోడ్డుపై ఆరబోసి నెలరోజుల సమయం గడుస్తున్నా తలించే వారు చేతులెత్తేశారని ఆరోపించారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలంటూ భూపాలపల్లి-పరకాల ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులు ఆందోళనకు దిగారు. వరి ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మల్ జిల్లా సిర్గాపూర్ గ్రామ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేశారు. రోడ్డుకు అడ్డంగా బైఠాయించి నిరసన తెలిపారు. వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, తరుగు, తూకం పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలంటూ మహబూబాబాద్ జిల్లా నైనాల వద్ద రైతులు ఆందోళన చేశారు. నెల్లికుదురు కేసముద్రం హైవేపై ధాన్యం బస్తాలతో నిరసన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి.జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేకకపోవడంతో రైతులు ఆందోళన బాటపట్టారు. ఇందువల్ల వర్షాలకు వరి ధాన్యం మొలకలెత్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంతర్రాష్ట్రాల విద్యుత్ పంపిణీ చార్జీల ఎత్తివేత నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** అంతరాష్ట్రాలకు సంబంధించి విద్యుత్ పంపిణీ చార్జీలను ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆఫ్‌షోర్ పవన, గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ప్రాజెక్టులపై ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ చార్జీను ఎత్తివేస్తూ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుల చేసింది. ఇది 25 ఏళ్ల పాటు ఉపశమనాన్ని కలిగిస్తుందని స్పష్టం చేసింది. 2032 డిసెంబరు 31 వరకూ కార్యకలాపాలు ప్రారంభించే ప్రాజెక్టులకు ఇది వర్తిస్తుందని తెలిపింది. దేశంలో పెద్ద ఎత్తున గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్, ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు అయ్యేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. ప్రధానంగా కర్బన ఉద్గారాల నియంత్రణ, పర్యావర అనుకూల ఇంధనాల తయారీకి మద్దతుగా కేంద్రం తీసుకున్న వివిధ చర్యల్లో భాగంగా అంతరాష్ట్రాల విద్యుత్ పంపిణీ చార్జీల ఎత్తివేతగా పేర్కొన్నారు.



# ట్యూషన్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి

## 2లోగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి

### 20 తరువాత సర్టిఫికెట్లు ఇవ్వబోం

### టోకెన్లు జారీ చేసిన వారికి నిధులు చెల్లించాలి: కేజీ టు పీజీ జెఎసి

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్థులకు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు బకాయిలను చెల్లించాలని తెలంగాణ కేజీ టు పీజీ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జూన్ 01లోగా సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఏసీ నేతలు కోరారు. జూన్ 2లోపు సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. కేజీ టు పీజీ జేఏసీ ఛైర్మన్ జి రమణారెడ్డి, కన్వీనర్ గౌరీ సతీష్‌తోపాటు జేఏసీ నాయకులు బాలకృష్ణారెడ్డి, సిద్దేశ్వర్ తదితరులు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యన అందిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థలు నేడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. 2 సంవత్సరాలు గడిచినా విద్యార్థులను ఫీజులు అడగలేక.. ప్రభుత్వం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ ప్రొఫెషనల్ విద్యార్థులకు చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజు రూ. 650 కోట్ల నుంచి రూ. 700 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అలాగే గత ఏడాదిలో టోకెన్స్ జారీ చేసిన రూ. 360 కోట్లను కూడా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్2లోపు చెల్లించకపోతే జూన్ మొదటి వారంలో 33 జిల్లాల్లో కలెక్టర్లను కలసి మెమోరాండం ఇవ్వనున్నట్టు తెలిపారు. జూన్ 15 తరువాత రోడ్డుపైకి వచ్చి భిక్షాటన చేయడం జరుగుతుందని, జూన్ 20 తరువాత కోర్సు పూర్తయిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లించిన తరువాతనే వారికి ట్రాన్సఫర్ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

# నేడు ముగియనున్న పిజిఇసెట్-2023 పరీక్షలు

## రెండో రోజు 85 శాతం హాజరు నమోదు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీ క్షలు ప్రశంతంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు జరిగిన పరీక్షకు 85 శాతం మంది హాజరయ్యారు. సోమవారం పరీ క్షలు ప్రారంభం కాగా మంగళ, బుధవారాలు కొనసాగాయి. నేటి(గురువారం)తో ముగియ నున్నాయి. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. నేడు పరీక్షలతో పీజీ ఈసెట్-2023 పరీక్షలు ముగియనున్నాయి.

# నైటీలో వచ్చి చోరీ

## సికింద్రాబాద్‌లో బెడిసి కొట్టిన సెక్యూరిటీగార్డ్ ప్లాన్

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** అతడు ఒక సెక్యూరిటీ గార్డు..మొబైల్ షోరూమ్‌లో చోరీ చేయాలని పథకం వేశాడు. తనపై అనుమానం రాకుండా ఉద్యోగానికి ముందే సెలవు పెట్టాడు. తనను గుర్తుపట్టకుండా ఉండేందుకు సోదరి నైటీలో వచ్చి దుకాణం తాళం పగులగొట్టి మొబైల్ ఫోన్లు దొంగిలించాడు. చివరకు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతని వద్ద నుంచి రూ.8.28లక్షల విలువైన 37 రియల్ మీ ఫోన్లు, ఒక ట్యాబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ మహంకాళీ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను ఏసిపి రమేష్, ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీకాంత్ మీడియాకు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లెకు చెందిన మంకాల యాకయ్య అలియాస్ వినయ్ (28) తండ్రి చనిపోవడంతో ఉపాధి కోసం తల్లి సోదరితో కలిసి ఐదేళ్ల క్రితం నగరానికి వచ్చాడు. కంటోన్మెంట్ తాడ్‌బండ్, బాపూజీనగర్‌లో నివాసముంటూ సికింద్రాబాద్ ఎస్‌డి రోడ్డులోని ఎమరాల్డ్ హౌస్‌లో నైట్ సెక్యూరిటీగార్డ్‌గా పనిచేస్తున్నాడు. ఏడాది క్రితం అతని సోదరి ప్రేమవివాహం చేసుకొని వెళ్లిపోవడంతో తల్లితో కలిసి ఉంటున్నాడు గతంలో యాకయ్య రియల్ మీ మొబైల్ షోరూమ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేశాడు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎమరాల్డ్ హౌస్ మొదటి అంతస్తులో కూడా రియల్ మీ షోరూమ్ ఉంది. అందులో సిసి కెమెరాలు పనిచేయడం లేదని తెలుసుకుని చోరీ చేయాలని పథకం వేశాడు. పక్కా ప్లాన్‌తో మే 28వ తేదీ రాత్రి 12.30 గంటలకు అతని సోదరి నైటీని ధరించి దుకాణం వద్దకు వెళ్లాడు. దుకాణానికి మరో వైపు మూసివేసి ఉన్న షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి వెళ్లాడు. ట్యాబ్‌తో కలిపి 27 సెల్‌ఫోన్లు చోరీ చేసి సొంతూరు వెళ్లిపోయాడు. మే 29వ తేదీ ఉదయం మొబైల్ షోరూమ్‌లో చోరీ జరిగినట్లు స్టోర్ ఇన్‌ఛార్జ్ మహ్మద్ యూసుఫ్ మహంకాళీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడి పరిసరాల్లో ఉన్న సిసి కెమెరాల రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించగా నైటీలో ఒక మహిళ వచ్చినట్లుగా గుర్తించి దర్యాప్తు ముమ్మరం చేశారు. అక్కడ ఉండే సెక్యూరిటీ గార్డులను కూడా విచారించారు. ఇందులో భాగంగా యాకయ్యపై అనుమానం వచ్చి ఆ దిశలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం మహబూబాబాద్ ఇజల్లా మడిపల్లెలో నిందితుడిని అదుపులోకి తీసుకుని అక్కడే దాచిన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



బుధవారం ఒయులో మాట్లాడుతున్న పిడమర్తి రవి. చిత్రంలో మిడతన పల్లి విజయ్, దాత్రిక స్వప్న తదితరులు

# దశాబ్ధి ఉత్సవాలను బహిష్కరిస్తున్నాం: పిడమర్తి రవి

**హైదరాబాద్(తార్నాక), మే 31 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న నిర్వహించబోయే దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు ఎస్సీకార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి పేర్కొన్నారు. బుధవారం ఒయు ఆర్ట్స్‌కాలేజ్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం దోపిడికి గురై అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందన్నారు. దగాపడ్డ తెలంగాణ లో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. త్వరలో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. అనంతరం ఓ.యూ విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతన పల్లి చైర్మన్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ బ్రతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే బార్ల తెలంగాణగా మార్చారని ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి దశాబ్ది ఉత్సవాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రగతి తెలంగాణ కోసం పాటు పడాలని లేనియోడల జూన్ 2న ఒయులో నల్లజెండాలతో నిరసన తెలియ జేస్తామని హెచ్చరించారు. త్వరలో పిడమర్తి రవి నాయకత్వంలో విద్యార్థులందరు ఏకతాటిపైకి వచ్చి విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనగర్ బొరెల్లి సురేష్, దాత్రిక స్వప్న, ఆజాద్, ఈశ్వర్ నాయక్, దేవేందర్ నాయక్, పద్మ, మహాశక్తి రాష్ట్ర అధ్య క్షులు చందర్ నాయక్, మాదిగ జేఏసీ కార్యదర్శి వెంకట్ యాదవ్, మోహన్ నాయక్, దశరథ నాయక్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.ప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్, బొమ్మెర స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం ఎంతో చేసింది

**పిఎం ఆవాస్ కింద రాష్ట్రానికి3.50లక్షల గృహాలు**

**జల్‌జీవన్ కింద 54 లక్షల మందికి నల్లాల ద్వారా మంచినీరు**

**11.50లక్షల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు**

**పిఎం స్వనిధి కింద 1.3లక్షల మందికి లబ్ది**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**



**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ పేరుతో దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ కేంద్రం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుని వెళ్లాలని బిజెపి నిర్ణయించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తెలిపారు. గురువారం నుంచి జూన్ నెలాఖరు వరకు తెలంగాణ అనేక కార్యక్రమాలను రూపొందించాం. అన్ని జిల్లాల్లోని నేతలంత ఈ కార్యక్రమాలను అమలు చేయలన్నారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్, సంగప్ప, కట్ట సుధాకర్‌తో పాటు ఐటి విభాగం కన్వీనర్ వెంకటరమణ; వీరెల్లిశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడి తొమ్మిది సంవత్సరాల పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన గీతాన్ని బండి సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అదేవిధంగా మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రత్యేక వెబ్‌సైట్‌ను విడుదలచేశారు. 9090902024 నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా మోడికి ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జూన్ 1 నుంచి 7వ తేది వరకు పార్లమెంటు వారీగా మీడియా సమావేశాలు నిర్వహించాలన్నారు. సోషల్ మీడియా ఇంటరాక్షన్ నిర్వహించాలని, వికాస్ తీర్థ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను సందర్శించాలన్నారు. జూన్ 8 నుంచి 14వ తేది వరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సీనియర్ నాయకుల సమ్మేళనం నిర్వహించాలన్నారు. అదేవిధంగా అసెంబ్లీ వారీగా మార్చాల సంయుక్త సమ్మేళనం నిర్వహించాలని, ఆయా నియోజకవర్గాల్లో ప్రభావింతం చేయగల వ్యక్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించాలన్నారు. జూన్ 22 నుంచి 28 వరకు కేంద్ర ప్రభుత్వం పథకాల వల్ల లబ్ధి పొందిన వారిని గుర్తించి శక్తి కేంద్రాల వారీగా వారితో ఆత్మీయ సమ్మేలనం నిర్వహించాలన్నారు. అదేవిధంగా గడపగడపకు బిజెపి పేరుతో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికి కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేయాలి, శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దినమైన జూన్ 23న ప్రతిపోలింగ్ బూత్‌లో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 25న ప్రతి పోలింగ్ బూత్‌లో మన్ కీ బాత్ నిర్వహించాలన్నారు.

ఇండియా ఫస్ట్ అనేది మోడి వైఖరి అన్నారు. ఏ కొత్త పథకం ప్రవేశపెట్టిన ఏ కార్యక్రమం చేపట్టిన ఏ నిర్ణయం తీసుకున్న అది దేశం కోసం అన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ వ్యాప్తంగా 80కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందిస్తున్నామన్నారు. మన తెలంగాణలో 55లక్షల మందికి రేషన్ ఉచితంగా అందిస్తున్నారన్నారు. పిఎం ఆవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా మూడు కోట్ల ఇండ్లు నిర్మించి నిలువ నీడ లేని వాళ్లందరికి గూడు కల్పిస్తున్నారన్నారు. తెలంగాణలో డబుల్ బెడ్‌రూం పేరుతో ఏ జరుగుతుందో మీకు తెలుసుఅన్నారు. కేంద్ర రాష్ట్రానికి 3.5లక్షల లక్షలకు పైగా ఇండ్లు మంజూరు చేసింది. ఇందులో 2.5లక్షల ఇండ్లు అర్బన్ ఆవాస్ యోజన కింద 4,466 కోట్లు మంజూరు చేస్తే ఇప్పటి వరకు 30వేల ఇండ్లు పూర్తిచేయలే అన్నారు. అవి పూర్తిచేస్తే మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని కేంద్రం హామి ఇచ్చినా కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. స్వచ్ఛ్ భారత్ కింద 11.72 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారు. తెలంగాణ 30 లక్షల టాయిలెట్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా నేటికి చీకట్లోనే మగ్గుతున్న 2.86 కోట్లకుటుంబాలను గుర్తించి సౌభగ్య పథకం కింద కరెంటు వెలుగులను ప్రసరింపజేశారు. ఇందులో తెలంగాణలో 5.15లక్షల ఇండ్లకు కరెంటు సౌకర్యం కల్పించారు. ఉజ్వల యోజన కింద 9.6 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్‌లు అందించారు. తెలంగాణాలో ఆడపడుచులకు కట్టెల పొయ్యి బాధ లేకుండా 11.50లక్షల మందికి గ్యాస్ కనెక్షన్ అందించారు. అసెంబ్లీ వారీగా 119 బహిరంగ సభలు నిర్వహిస్తాం అన్నారు. దీంతో పాటు మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహించేందుకు అనుమతించాలని జాతీయ నాయకత్వాన్ని కోరుతున్నామన్నారు. మోడి సాధించి విజయాలు, అభివృద్ధి, సంక్షేమ పతకాలపై జనంలోకి వెళతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీభీ హాఠావో నినాదాన్ని విజయవంతం చేయలేకపోయింది. బిజెపి ఆ నినాదాన్ని సాకారం చేస్తుందన్నారు. అదేవిధంగా రూపాయి విడుదల చేస్తే 15 పైసలే లబ్దిదారుడికి చేరుతుందని, ఆనాడు రాజీవ్‌గాంధీ చెప్పారు. అవినీతికి తావులేకుండా డిబిటి విధానం రూపాయికి రూపాయి విడుదల చేస్తే నేరుగా లబ్దిదారులకు అందుతోంది.



## స్వరూపానంద ఆశీస్సులు అందుకున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), మే 31 ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు జగద్గురు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారిని, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారిని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మర్యాద పూర్వకంగా కలిశారు. చందానగర్‌కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గౌరవప్రధంగా ఆహ్వానించారు. విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివార్లను కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొద్దిసమయం వారితో అధ్యాత్మికంగా వారి ఉపదేశంతో పాటు వారి అనుగ్రహాశీస్సులను పొందిన కేసీఆర్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని పూజాకార్యక్రమాలు జరిపారు. ఆలయంలో జరిగే అధ్యాత్మిక కార్యక్రమాలపై కేసీఆర్ ఆలయ కమిటీ సభ్యులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు మాజీ కౌన్సిలర్ కే. రఘుపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆశోక్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, సుభాష్, సుప్రజ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ప్రవీణ్ కుమార్, కే. చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7.2%కి పెరిగిన భారత్ జిడిపి వృద్ధిరేటు

**నాలుగోత్రైమాసికంలో 6.1% వృద్ధి**




**న్యూఢిల్లీ, మే 31:** భారత ఆర్థిక వ్యవస్థ గడచిన ఆర్థిక సంవత్సరంలో 7.2శాతం నమోదయింది. నాలుగోత్రైమాసికంలోనే 6.1శాతం మేర నమోదు అయినట్లు కేంద్రంప్రకటించింది. జనవరి మార్చి త్రైమాసికంలో గణనీయంగాపెరిగిందని, గడచిన రెండు త్రైమాసికాలు మందగమనంతో ఉన్నప్పటికీ మూడో త్రైమాసికంలో కొంతమేర వృద్ధి నమోదయింది. అంటే 4.5శాతంగా ఉంది. ఇక ఆర్థికసంవత్సరం చివరి త్రైమాసికంలో గత ఏడాది నాలుగుశాతం వృద్ధిని అధిగమించింది. మొత్తంగా 2022:23 ఆర్థికసంవత్సరానికి జిడిపి వృద్ధిని అంచనావేస్తే గత ఏడాది 9.1శాతం కంటే తక్కువగానే ఉంది. అయితే రిజర్వుబ్యాంకు అంచనాలను మాత్రం అధిగమించింది. రిజర్వుబ్యాంకు వృద్ధిరేటును ఏడుశాతంగానే అంచనా వేసింది. అంచనాలను అధిగమించినా ఆశ్చర్యపోనవసరంలేదని ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ ప్రకటించారు. వాణిజ్యం, ఆతిథ్యరంగం, రవాణా రంగాలు అత్యంత ఎక్కువ అంటే 14శాతం వృద్ధిని నమోదుచేసాయి. ప్రపంచవ్యాప్తంగానెలకొన్న భౌగోళిక పరిస్థితులవల్ల అన్నింటా సవాళ్లు ఎదురవుతున్నా భారత్‌లో మాత్రం జిడిపి వృద్ధిని నమోదుచేయడం సమిష్టికృషికి నిదర్శనమని అన్నారు. ఇటీవలే అమెరికా కేంద్రంగా ఉన్న మూడీస్ రేటింగ్స్ వచ్చే కొన్నేళ్లలోనే జి20 దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా నిలుస్తుందని వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో హౌసింగ్ డిమాండ్, కొత్తకార్లు, ప్రభుత్వం మౌలికవనరులరంగంపై భారీ వ్యయం, ఇంధనంపై వ్యయం, స్టీల్, సిమెంట్ రంగాల్లో పెరిగిన డిమాండ్, పునరుత్పత్తి విద్యుత్ రంగంలో పెట్టుబడులు వంటివి ఆర్థికవృద్ధికి మూలకారణంగా నిలిచాయని మూడీస్ వెల్లడించింది.

# నిర్మల్ హృదయ్ భవనంలో గడిపిన ఏపి సిఎం జగన్ దంపతులు



నిర్మల హృదయ నూతన భవనం శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన సిఎం జగన్

**విజయవాడ, మే31, ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నారులు కల్మషం ఎరుగని తెల్లని మంచువంటి హృదయులని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. పిల్లల్లో దైవత్వం ఉంటుందని, అనాథులుగా ఉన్న బాలల పట్ల మానత్వం చూపడటమంటే దైవాన్ని నేరుగా ఆరాధించడమని అన్నారు. రాష్ట్రంలో వైకాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో సిఎం జగన్, తన సతీమణి భారతితో కలిసి విజయవాడ నగరంలోని నిర్మల్ హృదయ భవానికి చేరుకున్నారు. అక్కడి మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మిషనరీ ఆఫ్ చారిటీ నిర్మల్ హృదయ భవనంలో అనాధులైన చిన్నారులను, మానసిక ఎదుగుదల లేని పిల్లలను, దివ్యాంగులకు ఆశ్రయం కల్పిస్తుంది. వృద్ధులకు, రోగులకు ఆశ్రమంలో స్థానం కల్పించి సేవలను అందిస్తోంది. నిర్మల్ హృదయ్ భవనానికి విచ్చేసిన సిఎం జగన్ అక్కడి పిల్లలతో సిఎం జగన్ ఎంతో ఉల్లాసంగా గడిపారు. వారితో ముచ్చట్లు చెబుతూ ఆయన ఉత్తేజపరిచారు. పలువురు పిల్లలతో కలిసి ఆటలాడారు. వారికి పలు బహుమతులు, పువ్వులు అందజేసారు. శిశు ప్రాయంలోనే హృదయభవనం ఎదుట అజ్ఞాతులు వదిలివెళ్లిన పసిబిడ్డలున్న వార్డులకు సిఎం జగన్ వెళ్లారు. ఆ శిశువులను ఆయన ముద్దాడారు. ఆ తరువాత సిఎం జగన్ ఆశ్రమంలోని అనాధ బాలలతో కలిసి నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ అక్కడి పరిచారకులు, మదర్స్, సిస్టర్స్‌తో మాట్లాడారు. ఆశ్రమానికి ప్రభుత్వపరంగా పూర్తి స్ధాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. అనాధ బాలలకు, కళ్లు తెరిచి తెరవని శిశువులకు అండగా నిలవడం ఎంతో గొప్పతనం అన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలోని అనేక మంది పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలబడుతుందన్నారు. పసి పిల్లలఆరోగ్యం, వారికి మంచి పౌష్టికాహారం అందించడంతో పాటుగా నాణ్యమైన విద్యను అందిస్తోంది. సంపూర్ణపోషణ్, గోరుముద్ద కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. శిశుమరణాల నియంత్రణకు చర్యలు తీసుకుందన్నారు. ఎక్కడా పేదపిల్లలు ఇబ్బంది పడుతున్నారనే అపవాదురాకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఆయన నిర్మలహృదయభవన్‌లో సేవలందిస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

## టిఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు...

## మరో మంది 13 మంది డిబార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే31:** ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో డీబార్ల సంఖ్య 50కి చేరింది. ఒక రోజు ముందు 37 మందిపై డిబార్ వేటు వేసిన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం మరో 13 మందిపై అదే చర్యలు తీసుకుంది. తమ నోటిఫికేషన్‌లోని నిబంధనలను అనుసరించి లీకేజీ కేసులో ప్రమేయం ఉన్న వారు భవిష్యత్తులో టిఎస్‌పిఎస్సీ పరీక్షలు రాయకుండా నిషేధం విధించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు ఈ నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యంతరం ఉంటే రెండు రోజుల్లోగా తెలపాలని తాజాగా అరెస్ట్ అయిన డీఈ రమేశ్ సహా 13 మందికి టిఎస్‌పిఎస్సీ నోటీసు ఇచ్చింది. ఆ 13 మంది వివరాలను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. సిట్ అరెస్ట్ రిమాండ్ నివేదికల ఆధారంగా టిఎస్‌పీఎస్సీ చర్యలు తీసుకుంటోంది. మరోవైపు పేపర్ లీకేజే కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 45 మందిని సిట్ అరెస్ట్ చేసింది. అరెస్టుల సంఖ్య వంద దాటే అవకాశం ఉందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా పేర్కొన్న విషయం తెలిసిందే.

## అవినీతి ఆరోపణలపై.. ఆర్టీసీ ఉద్యోగులు 9 మంది సస్పెన్షన్

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** అవినీతి ఆరోపణలపై ఆర్టీసీలో పనిచేస్తున్న 9 మంది ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ సంస్థ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. వీరిలో అకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న నలుగురు, పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఇద్దరు, మరో అకౌంట్స్ అధికారి, ఒక సెక్యూరిటీ అధికారిపై వేటు పడింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాయం నుండి ఈ ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. ఆర్టీసీ అధికారవర్గాల సమాచారం ప్రకారం జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్‌లోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న 8 మంది ఉద్యోగులు అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయినట్లు తెలియవచ్చింది. అలాగే ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన ఒక అకౌంట్స్ అధికారి కూడా ఉన్నారు. మహబూబ్‌నగర్ డిపోలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల జీతాల మంజూరు నిమిత్తం గత కొంత కాలంగా ముడుపులు వసూలు చేసినట్లు సమాచారం. వీటిపై హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ముగ్గురు విజిలెన్స్ అధికారులను దర్యాప్తు నిమిత్తం ఆర్టీసీ యాజమాన్యం నియమించింది. వీరి విచారణలో అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ముడుపులు తీసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో విజిలెన్స్ అధికారులు నివేదిక ఇవ్వడంతో అవినీతికి పాల్పడిన ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలియవచ్చింది.

## వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుంది: మాజీ మంత్రి చిన్నారెడ్డి

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ కమిటీ సమావేశం అయింది. కమిటీ చైర్మన్, మాజీ మంత్రి చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్‌యాదవ్, మేధావుల కమిటీ చైర్మన్ అనంతుల శ్యాంమోహన్, మీడియా కమిటీ కో ఆర్డినేటర్ అయోధ్యరెడ్డి, నాయకులు వినోద్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జూన్ 2వ తేది ఒక ముఖ్యమైన రోజు అన్నారు. దాదాపు 65 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం పోరాటం చేశామన్నారు. జూన్ 2 తెలంగాణ ప్రజల ఆకాంక్ష తీరిన రోజు, సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా చెప్పారన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా చేస్తాం అని చెప్పుకుంటున్నారన్నారు. అసలు ఈ తొమ్మిది సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ చెబుతుందన్నారు. జూన్ 2న ప్రతి జిల్లాలోని పార్టీ కార్యాలయాల్లో నేసనలన ఫ్లాగ్ ఎగుర వేయాలని నిర్ణయించామన్నారు. 3,4,5 తారీకుల కార్యక్రమాలలో త్వరలో చెప్తామన్నారు. గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపం మొదట నివాళులు అర్పించి, బాబు జగ్‌జీవన్‌రావు విగ్రహానికి నివాళులు అర్పిస్తామన్నారు. భారీ బహిరంగ సభ గాంధీభవన్‌లో నిర్వహిస్తామన్నారు.

# టిడిపి మేనిఫెస్టో పిచ్చికి పరాకాష్ట

## జగన్ చేయగలిగినవే చెప్తారు...చేసి చూపుతారు: మంత్రి రోజా



**తిరుపతి, మే 31ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వరాల మేనిఫెస్టో ఆ పార్టీ నాయకుడు చంద్రబాబు పిచ్చికి పరాకాష్టగా తయారైందని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా అభివర్ణించారు. 600 హామీలు ఇచ్చి, ఆరు హామీలు కూడా నెరవేర్చని వ్యక్తి చంద్రబాబుఅని, ముఖ్యమంత్రి సంతకాలకు విలువ లేకుండా చేశారంటూ ఘాటు వ్యాఖ్యలుచేశారు. ఆస్తికోసం కుటుంబీకులను వేధించిన వ్యక్తి బోండా ఉమాఅని విమర్శించారు. నాలుగేళ్ల వైఎస్సార్సీ పాలనచూసి చంద్రబాబుకు నరాలు చిట్లిపోయాయంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఏంచేశారని ఆమె ప్రశ్నించారు. బుధవారం ఉదయం తిరు పతిలో మీడియాప్రతినిధులతో ఆమె మాట్లాడారు. చంద్రబాబు లాంటి మోసగాడు దేశంలోనే ఎక్కడా లేడని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థతో లబ్ధిదారుల ఇంటికే సంక్షేమపథకాలు అందుతున్నాయని, జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98.5 శాతం నెరవేర్చారని ఉద్ఘాటించారు. జగనన్న ప్రభుత్వం తీసుకువచ్చిన అమ్మఒడిపై ఇష్టానుసారం మాట్లాడి....ఇప్పుడు అమ్మకు వందనం అంటున్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా దీన్ని ఎందుకు అమలుచేయలేదని విమర్శించారు.

రాష్ట్రంలో యువతను ఆదుకుంటామని చంద్రబాబు చెప్పడం పెద్దజోక్‌అన్నారు. బాబు వస్తే జాబు అంటూ గతంలో మోసం చేశారని, చంద్రబాబు మోసాన్ని యువత మరచిపోలేదన్నారు. రైతు భరోసా కేంద్రాలతో అన్నదాతలకు సిఎం జగన్ అండగా నిలిచారని తెలిపారు. చంద్రబాబు అబద్ధపు హామీలతో మోసం చేయడం ఆయన నైజమన్నారు. టిడిపిని నమ్మేవారు ఎవరూ లేరన్నారు. అవినాష్‌రెడ్డిపై సిబిఐ చేసిన ఆరోపణలకు న్యాయమూర్తి సాక్ష్యాలు లేవని తెలిపారని ,తప్పుడు సమాచారంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం మంచిదికాదన్నారు.

## నాకున్న అనుభవంతో బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

**కిరణ్‌కుమార్‌రెడ్డితో బిజెపి ఏపీ అధ్యక్షుడు సోమువీర్రాజు భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే31:** బిజెపి అధిష్ఠానం ఎక్కడ పనిచేయమంటే అక్కడే పనిచేస్తానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తనకున్న అనుభవంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. జూబ్లీహిల్స్‌లోని కిరణ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఆయనతో బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు సోము వీర్రాజు, పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్ భేటీ అయ్యారు. అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బిజెపిలో చేరిన తర్వాత నెల రోజుల పాటు తాను అమెరికా వెళ్లినట్లు చెప్పారు. సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏపీలో వైఎస్సార్సీ పార్టీ పాలనపై స్పందిస్తానన్నారు. ఏపీలో బిజెపి బలోపేతం విషయమై కిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితుల గురించి ఆయనకు వివరించామన్నారు. అలాగే కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన దగ్గర పార్టీ బలోపేతానికి సంబంధించి మంచి కార్యాచరణ ఉందని, కిరణ్‌కుమార్‌రెడ్డి మార్గనిర్దేశనంలో పనిచేస్తామని వీర్రాజు వివరించారు.

## టిడిపి మేనిఫెస్టో టిష్యూపేపర్

**డిసెంబర్‌కి రామాయపట్నం పోర్ట్ మొదటిదశ: ఏపి మంత్రి జోగిరమేష్**

**తిరుమల, మే 31ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు థర్టీ, డర్టీ ఫెలోఅని.... ఆ పార్టీ మ్యానిఫెస్టో టిష్యూపేపర్‌తో సమానమని రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి జోగిరమేష్ ఎద్దేవా చేశారు. 2019లో వైఎస్సార్సీకి ఓట్లు వేయనివారు కూడా రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రామాయపట్నం పోర్టు మొదటిదశ పనులు డిసెంబర్‌నాటికి పూర్తిచేస్తామని అన్నారు. మేనిఫెస్టో అంటే చంద్రబాబుకు అర్థం తెలియదని, పొత్తులు లేకుండా పార్టీని నడపలేనని పవన్‌కల్యాణ్ చెప్పాడని, అదే ఫ్లెక్సీలో చెప్పామ న్నారు. దానికి జనసేన నాయకులు ఉలికి పడుతు న్నారని వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత రాష్ట్రానికి ఇన్ఫోసిస్ సంస్థ వచ్చిందని, ఇలాంటి పెద్దసంస్థ ఏదేని లోకేష్ తీసుకువచ్చాడా ?అని జోగి సవాల్ విసిరారు. లోకేష్ హయాంలో ఒక పెద్దకంపెనీ అయినా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిందా?అని ప్రశ్నిం చారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ఇప్పటికే గ్రామాలలో బెల్టుషాపులు లేకుండా చేశామన్నారు.

సిపిఎస్ రద్దుపై అధ్యయనం జరుగుతోందని, ఉద్యోగుల మా పక్షాన ఉన్నారన్నారు. కాపులు మా ఆస్థిఅని, వారికి పెద్దపీట వేసింది వైఎస్ఆర్అని, కొడాలి నాని వ్యాఖ్యలను టిడిపి వాళ్ళు తప్పు దారిపట్టించారని అన్నారు. బుధవారం ఉదయం మంత్రి జోగిరమేష్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి తీర్థప్ర సాదాలు అందజేశారు.

# మంచుకొండల్లో ఏడుకొండలవాడి ఆలయం

## జూన్ 8న ఆలయ మహా సంప్రోక్షణ



**తిరుమల, మే 31ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం జమ్మూకాశ్మీర్ ప్రాంత ప్రజలకు చేరువచేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రంగా ఆలయాన్ని నిర్మించింది. ఈ ఆలయ నిర్మాణ పనులు పూర్తికావడంతో జూన్ 8వతేదీ జమ్మూలోని మజీన్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించనుంది. అదేరోజు నుంచి భక్తులకు దేవదేవుని దర్శనభాగ్యం కల్పిస్తారు. తిరుమలలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా జరిపించే తరహాలోనే నిత్యకైంకర్యాలు, సేవలు, పూజలు జరిపిస్తారు. భారతదేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఉత్తరాదిలోని జమ్మూలో కూడా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించింది. ఎంతో సర్వాంగసుందరంగా ఆలయనిర్మాణం పూర్తిచేశారు. జమ్మూలోని మాతా వైష్ణోదేవి దర్శనం కోసం జమ్మూ వచ్చే భక్తులకు వేంకటేశ్వరస్వామి ఆలయ దర్శనం మరో అనుభూతిని ఇవ్వనుంది. జూన్8వతేదీ జరిగే మహాసంప్రోక్షణ కార్యక్రమానికి ముందు 3వతేదీ నుండి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 3వతేదీ శనివారం సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు ఆచార్యవరణం, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ చేపడతారు. జూన్ 4వతేదీ ఆదివారం ఉదయం 8గంటల నుండి 11వరకు పంచగవ్యప్రాసన, వాస్తుహోమం, అకల్మషప్రాయశ్చిత్త హోమం, రక్షాబంధనం, సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేషహోమం జరిపిస్తారు. జూన్5న ఉదయం యాగశాలలో వైదికకార్యక్రమాలు, అక్షిన్మోచనం, నవకలశ స్నపనం, పంచగవ్యాధివాసం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు చేపడతారు. జూన్ 6వతేదీ ఉదయంయాగశాల కార్యక్రమాలు, నవకలశ స్నపనం, క్షీరాధివాసం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు జరుగు తాయి. జూన్ 7న ఉదయం యాగశాల కార్యక్రమాలు, జలాధివాసం, రత్న న్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన (విగ్రహప్రతిష్ట) సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహిస్తారు. చివరగా జూన్ 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు.

## రేపటి నుంచి ఎపిలో టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**విజయవాడ, మే31, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించేందుకు పాఠ శాల విద్యాశాఖ ఏర్పాటు చేసింది. ఈ పరీక్షల కోసం 2,12,221 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకు న్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 915 పరీక్షా కేంద్రాలను అధికారులు సిద్ధం చేసారు. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహిస్తామని ఎస ఎస్‌సీ పరీక్షల విభాగం సంచాలకులు దేవానందరెడ్డి మంగళవారం తెలిపారు. విద్యార్థులను ఉదయం 8.45 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతినిస్తామని చెప్పారు. పరీక్షల నిర్వహణకు 915 మంది చీఫ్ సూపరింటెం డెంట్లు, మరో 915 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 11 వేల మంది ఇన్విజిలే టర్లు, 86 ఆకస్మిక తనిఖీ బృందాలు(ఫ్లైయింగ్ స్క్వాడ్)ను నియమించినట్లు పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండ్లతో సహా ఎవరూ సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్స్, కెమెరాలు, ఇయర్‌ఫోన్లు, స్పీకర్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకూడదని స్పష్టం చేసారు, పరీక్షలు రాసే సందర్భంలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్ప డినా, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్ళినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి

సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు..నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ముఖ్యఅతిథిగా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ పర్సనల్ మేకప్‌మ్యాన్ మాధవరావు, కృష్ణ జీవిత చరిత్ర 'దేవుడు లాంటి మనిషి' రచయిత సీనియర్ జర్నలిస్టు వినాయక రావును అభిమానులు ఘనంగా సత్కరించారు. అనంతరం మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని సరికొత్త హంగులతో రీరిలీజ్ చేస్తున్నట్టు నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది కృష్ణగారి 81వ జయంతి అని, ఆయన ఉన్నపుడు ఏటా ఈ పుట్టినరోజును




చేసుకునే వాళ్లమన్నారు. ఇపుడు జయంతిని జరుపుకుంటున్నామని తెలిపారు. ఆయన మన మధ్య లేనప్పటికీ సినిమాలతోనూ, వ్యక్తిత్వంతోనూ ఎపుడూ మన మధ్యనే ఉంటారన్నారు.. ఎప్పటికీ ఆయన్ని మర్చిపోలేమన్నారు.. ఆయనకి రూపశిల్పి మాధవరావుగారిని, ఆయన జీవితాన్ని పుస్తకంగా రాసిన వినాయకరావును అభిమానులు ఇలా సత్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. మాధవ రావు మాట్లాడుతూ, మే 31న కృష్ణగారి పుట్టిన రోజును ఆయన ఎక్కడ ఉన్నా ఘనంగా చేసుకునే వాళ్లమని, ఆయన లేకుండా జరుగుతున్న తొలి జయంతి ఇది అన్నారు. వేడులను సెలబ్రేట్ చేసిన సిరాజ్‌గారికి, ఖాదర్ ఘోర్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమలో కృష్ణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. వీరాభిమానుల సిరాజ్, ఆల్‌ఇండియా కృష్ణ, మహేష్, ప్రజాసేన అధ్యక్షుడు ఖాదర్ ఘోర్ పర్యవేక్షించారు.

**క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటరటైనర్ 'అహింస'తో రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది. జూన్ 2న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో చిత్ర దర్శకుడు తేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

## న్యూ టాలెంట్‌ను తీసుకురావాలనే నాకోరిక...

**సినీనేపథ్యం ఉన్న వారికి పరిచయం చేసినపుడు ఎలాంటి సవాళ్లు ఉంటాయి?**
రామనాయుడుగారి ఫ్యామిలీలోని అబ్బాయితో చేశాం... ఇలా సినీ నేపథ్యంల ఉన్న పెద్ద కుటుంబాల్లోని వ్యక్తులతో చేసినపుడు సహజంగానే పోలికలు వస్తాయి.. ప్రతిదీ భూతద్దం పెట్టి చూస్తారు.. అభిరామ్ కొత్తగా వచ్చాడు.. కొత్తవారిలో బెరుకు, భయాలు సహజంగా ఉంటాయి.. కానీ ఈ ఫ్యామిలీ నుంచి వచ్చారు కాబట్టి ఇంకా ఎక్కువగా చూస్తారు.. అల్‌రెడీ స్టార్స్ అయిన వెంకటేష్, రానాలతోపోలిక పెట్టి చూస్తారు. దీంతో వారం దరినీ దాటి ముందుకు రావటం చాలా కష్టం.



**కానీ ప్రేక్షకులు అటెన్షన్ ఉంటుంది కదా?**
ఎం ఏండదండీ.. ప్రేక్షకులు చాలా తెలివైనవారు. ట్రైలర్ చూసిన తర్వాత సినిమాకి వెళ్లాలా? వద్దా? అనేది డిసైడ్ అయిపోతారు. స్టార్‌ని బట్టి వెళితే అసలు పెద్ద స్టార్స్‌కి అపజయాలే కాకూడదు.. కదా.. సినిమాలో ఎమోషన్ ఉంటే ట్రైలర్‌కి వస్తుంది.. ప్రేక్షకులు ఆ ఎమోషన్‌కి కనెక్ట్ అయితే స్టార్ సినిమా? కొత్తవారిదా? అనే తేడా లేకుండా వచ్చేస్తారు. ఎమోషన్ కనెక్ట్ అయితే ఎవరిసినిమా అయినా ఆపలేం.

**అభిరామ్‌ను పరిచయం చేయటానికి కారణం?**
చాలా సార్లు చెప్పాను.. నేను రామానాయుడు గారికి మాట ఇచ్చాను. ఆ మాట కోసమే చేశా.

**మీరు చాలా మంది కొత్తవారిని పరిచయంచేశారు కదా.. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. ఇది ఒత్తిడిగా అన్పించలేదా?పెద్ద స్టార్స్‌తో చేయాలనే లెక్కలు వేసుకోరా?**
పెద్దస్టార్స్‌తో ఎక్కువ డబ్బులు కోసం, ఎక్కువ పేరు కోసం చేయాలి.. నేను డబ్బులు, పేరు చూశాను... నేను ఒకపుడు ఫుట్‌పాత్ మీద ఉండేవాడిని... ఓ కెమెరామెన్ దగ్గర డబ్బులు ఇచ్చినా. ఇవ్వకపోయినా పనిచేసేవాడిని.. నా పని చూసి ఆయన బ్రేక్ ఇచ్చారు.. ఫుట్‌పాత్ నుంచి వచ్చిన నాకు ఆయన బ్రేక్ ఇచ్చారు. చాలా చాలా మంది ఉన్నారు.. చాలా ప్రతిభ ఉండి కూడ ఎలా ఎంటర్‌అవ్వాలో తెలీదు.. వాళ్లకి నేను బ్రేక్ ఇస్తాను.. లైఫ్ ఇస్తాను. ఎక్కడి నుంచో సినిమాపై ఆసక్తితో అనామకులు వస్తారు.. వాళ్లకి ఎవరున్నారు.. ;? నేనున్నాను నేనున్నంత వరకూ ఇస్తాను.. నన్నెవరూ మార్చలేరు (నవ్వుతూ). ఒపెద్దస్టార్స్‌తో సినిమా చేసినా అందులో కొత్తవారిని పెడతాను.

**మీరు పెద్దసినిమాలు చేయాలనే ఒత్తిడి మీకుటుంబం నుంచి ఉంటుందా?**
లేదు.. వాళ్లకు డబ్బులు, ఆస్తులపై ఆసక్తి లేదు.. ఫలానా వారిలా సినిమా తీయాలని కూడ చెప్పరు.

**అహింస..లో యాక్షన్ సీక్వెన్సులు ఎక్కువగా ఉంటాయని విన్నాం?**
అవును. ఇందులో దాదాపు 14 యాక్షన్ సీక్వెన్సుల ఉన్నాయి.. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ కథలో వెళ్తుంటాయి.. ఇందులో ఓ నాలుగు ఎపిసోడ్స్‌కి నేను ఫైట్‌మాస్టర్‌గా చేశాను.

**ఆర్పీ పట్నాయక్‌తో చాలా కాలం తర్వాత మ్యూజిక్ చేయించారు?**
మ్యూజిక్ చాలా పవర్‌ఫుల్.. ఆ మ్యూజిక్ మంచి కథ చెప్పటానికి ప్రయత్నిస్తుంటాను.. ట్యూన్, లిరిక్స్ అన్నీ కథను ముందుకు తీసుకెళ్లాలి.. అందుకే భారం ఎక్కువగానే వేస్తాను.. ఆర్పీపట్నాయక్ చాలా పాటలు ఇచ్చారు.. అనూప్ నేపథ్య సంగీతం చేశారు. ఇద్దరూ కలిసే చేశారు.

**రానాతో సినిమా ఎలా ఉండబోతుంది?**
రాక్షసరాజు అనే టైటిల్ అనుకుంటున్నాం. పాలిటిక్స్, క్రైమ్ నేపథ్యంలో ఉంటుంది.. గాడ్‌ఫాదర్ తరహా సినిమా. ఆచంట గోపీనాథ్‌గారు దీనికి నిర్మాత. జూన్ 6న రామానాయుడుగారి పుట్టినరోజు నుంచిస్టార్ట్ చేద్దామని రానా అన్నారు.


**మీ లక్ష్యం ఏంటి?**
అహింస విజయం సాధించి డబ్బులు వస్తే ఆ డబ్బుతో మళ్లీ సినిమాలు తీస్తాం.. నా డైరెక్షన్ కాకుండా కొత్త దర్శకులను కొత్తరకం సినిమాలు తీసే దర్శకులను, ఇండస్ట్రీని నెక్స్ట్‌లెవల్‌కి తీసుకెళ్లే దర్శకులను తీసుకురావాలని నా కోరిక.. రామ్‌గోపాల్‌వర్మ, మణిరత్నం, శేఖర్ కమ్ముల, తేజ ఇలా అందరికీ ఒక్కొక్క స్టైల్ ఉంటుంది.. ఇలా కొత్త స్టైల్ ఉండే దర్శకులను చిత్రం సినిమాపై పరిచయం చేయాలని నా కోరిక.. దీని వలన సినిమా ఇంకా బెటర్ అవుతుంది.

# అలరిస్తున్న హతవిధి సాంగ్: ధనుష్ వాయిస్

నవీన్ పోలిశెట్టి, అనుష్కశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఇందుకు ముఖ్య కారణం ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్ ఇప్పటికే విపరీతంగా ఆకట్టుకుంటోంది.. మహేష్‌బాబు.పి దర్శకత్వం వమించిన ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన మొదటి సాంగ్ కూడ ఇంటర్నెట్‌లో మంచి స్పందన రాబట్టుకుంది.. తాజాగా బుధవారం



ఈచిత్రం నుంచి మరో పాటను విడుదల చేశారు. ధనుష్ గతంలో కూడ ఎన్నో సాంగ్స్‌ను పాడి అలరించారు. ముఖ్యంగా ఆయన పాడిన కొలవరి ది ఎంత పెద్దసక్సెస్ అయ్యిందో తెలిసిందే.. ఇపుడు తన గాత్రంతో ఈచిత్రంలోని హతవిధి సాంగ్‌కు ఆయన పాడి మరింత వన్నెతెచ్చారు.. విడుదలైన కాసేపటికే చార్ట్ బస్టర్‌గా నిలిచింది.. హీరో తన భవిష్యత్తును తెలుసుకోవాలని ఒక చిలక దగ్గరకు వెళితే ఆ చిలక కూడ పారిపోతుంది.. అలా తన లైఫ్‌లో ఏదీ గొప్పగా చేయాలనుకున్న అది అనుకున్నట్టు జరగకపోవటం అనే కాన్సెప్ట్‌తో సాంగ్ కొన సాగుతుంది..ధనుష్ గొంతు, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్‌తోపాటు సంగీత దర్శకుడు రథన్ సంగీతం ఈ సాంగ్‌ను ప్రేక్షకులకు దగ్గరుకు చేస్తోంది.. ఈచిత్రానికి మహేష్‌బాబు, పి దర్శకత్వం వహించగా, యువి క్రియేషన్స్ సంస్థ నిర్మించింది.. పూర్తిస్థాయి కామెడీ సినిమాలో నవీన్ , అనుష్క ప్రధానపాత్రలు పోషించారు.



# 'గుంటూరు కారం' ఘాటు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, స్టార్‌డైరెక్టర్ త్రివిక్రమ్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు. మహేష్ కెరీర్‌లో 28వ సినిమాగా రాబోతున్న ఈచిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ఎస్.రాధాకృష్ణ (చినబాబు) భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. పూజాహెగ్డే , శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. కాగా లెజండరీ హీరో సూపర్‌స్టార్‌కృష్ణ జయంతి పురస్కరించుకుని బుధవారం చిత్రం నుంచి టైటిల్‌ను , గ్లింప్స్‌ను విడుదల చేశారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో విడుదల చేశారు.. సూపర్‌స్టార్ అభిమానుల కేరింతల మధ్య అభిమానుల చేతులమీదుగానే సాయంత్రం 6.03 గంటలకు మాస్ స్ట్రైక్ పేరుతో గ్లింప్స్‌ను విడుదల చేశారు. మహేష్- త్రివిక్రమ్ హ్యాట్రికమ్ మూవీకి 'గుంటూరు కారం' అనేట శక్తివంతమైన టైటిల్‌ను పెట్టారు.. టైటిల్‌నుబట్టి చూస్తే, ఇది గుంటూరు నేపథ్యలో రూపొందుతున్న యాక్షన్‌ఫిల్మ్ అని అర్థమవుతోంది.. టైటిల్‌ను వెల్లడిస్తూ విడుదల చేసిన మాస్ స్ట్రైక్ అంచనాలను పెంచేసిది.. మహేష్ చిటికెతో గ్లింప్స్ ప్రారంభమైంది.. కర్రసాముతో రౌడీ గ్యాంగ్‌ను చితక్కొడుతూ ఆయన అదిరిపోయే ఎంట్రీ ఇచ్చారు.. గళ్ల చొక్కా ధరించి, తలకి ఎర్రకండువా చుట్టుకుని ఉన్న మహేష్ సరికొత్త లుక్ ఆకట్టుకుంటోంది.. మహేష్‌ని మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో త్రవిక్రమ్ చూపించబోతున్నారుని స్పష్టమైంది. ఈచిత్రం సంక్రాంతి కానుకగా 2024 జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలోవిడుదల కానుంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫోటో షూట్ కాజల్‌అగర్వాల్

# 'హింట్..?' మూవీ పోస్టర్ లాంచ్



మైత్రీ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై జయరాజ్ తేజను హీరోగా పరిచయం చేస్తూ చందూ బీజుగ దర్శకత్వం వహిస్తున్న హారర్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ హింట్..?.. మైత్రి రెడ్డి, రిజ్వాన్ అహ్మద్ సంయుక్తగా నిర్మిస్తున్న ఈమూవీ పోస్టర్ లాంచ్ హైదరాబాద్‌లోఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ఎన్‌విఎన్‌రావు, హీరో కృష్ణసాయి పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి ఎన్‌విఎన్ రావు మాట్లాడారు.. సరికొత్త కాన్సెప్ట్ సస్పెన్స్ థ్రిలర్‌తో మైత్రీ మూవీ క్రియేషన్స్ మైత్రిగారు హింట్? సినిమాను నిర్మించటం శుభసూచికం అన్నారు. గతంలో ఓ సినిమాను నిర్మించారని అన్నారు. వారి బ్యానర్‌లో మరో సినిమా రూపొందించటం గొప్ప విషయం అన్నారు. హింట్ సినిమా మంచి విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# వరుణ్ సందేశ 'ది కానిస్టేబుల్' ప్రారంభం

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన సుధాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం ది కానిస్టేబుల్... ఈచిత్రం పూజాకార్యక్రమాలు బుధవారం హైదరాబాద్‌లో జరిగాయి.. బి.నిఖిత జగదీష్ కెమెరా ఆన్ చేశారు.. బిజే రిధిక క్లాప్ ఇచ్చారు. ఈసందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడారు.. ఈ తరా చిత్రం తను మునుపెన్నడూ చేయలేదని అన్నారు. ఒక ఎమోషనల్ కానిస్టేబుల్ పాత్రలో ఇందులో నటిస్తున్నానని అన్నారు. దర్శకుడు చెప్పిన



కథ, కథనం తననెంతగానో ఆకట్టుకున్నాయని, ఈచిత్రంలో నటిస్తుండటం తనకెంతో ఆనందం కల్గిస్తోందన్నారు.. దర్శకుడు ఆర్యన్ సుధాన్ ఎస్‌కె మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమని చెప్పారు. జూన్ 5 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్టు తెలిపారు. మిగతా నటీనటుల ఎంపిక జరుగుతున్నట్టు నిర్మాత బలగం జగదీష్ తెలిపారు. దువ్వాసి మోస్, సూర్య,కల్పలత, తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.

# 'ఆపరేషన్ రావణ్' ఫస్ట్ థ్రిల్ లాంచ్

పలాస 1978' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న హీరో రక్షిత్ అట్లూరి కొత్త చిత్రం ఆపరేషన్ రావణ్... సుధాస్‌మీడియా బ్యానర్‌పై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. ఈచ్తిరంలో రక్షిత్ అట్లూరి సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈ మూవీ నుంచి ఫస్ట్ థ్రిల్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు




మారుతి, కల్యాణ్ కృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. మారుతి మాట్లాడుతూ, ఓ తండ్రి కొడుకును పెట్టి డైరెక్టు చేయటం అరుదుగా జరుగుతుందన్నారు.. ఈ అరుదైన ఘటన ఈ ఆపరేషన్ రావణ్‌కు జరిగిందన్నారు.. నాకు ప్రసాద్‌గారు మంచి ఫ్రెండ్ అన్నారు. టీజర్ చాలా బాగుందన్నారు. చూడగానే ప్రామిసింగ్‌గా ఉందన్నారు.. కథను మాత్రమే నమ్మి సినిమా తీసినట్టు అన్పించిందన్నారు. రక్షిత్‌తో పాటు టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు కళ్యాణ్‌కృష్ణ, గీతరచయిత ప్రణవం, సంగీత దర్శకుడు శ్రావణ వాసుదేవన్, శశివదనే నిర్మాత అహితేజ, అభిలాష్‌రెడ్డి, స్వామి, చిత్ర రచయిత లోహిత్, జర్నలిస్టు మూర్తి, నటుడు రఘు కుంచె, దర్శకుడు వెంకట్ సత్య, నటి రాధిక, హీరో రక్షిత్ ప్రసంగించారు.

# రాజా రవీంద్ర లీడ్‌రోల్ 'డియర్ జిందగీ'

ప్రశాంతమైన కాలనీలో ఉండాలని వచ్చిన ఫ్యామిలీకి వారి పిల్లల వలన ఆ ఫ్యామిలీ ఎలాంటి ఇబ్బందులు పడింది.. చివరికి ఆ తండ్రి పిల్లలకు తోడుగా ఉండే సొసైటీలో తన ఫ్యామిలీని చూసి గర్వపడేలా ఎలా చేసుకున్నడనే ఒక క్రేజీ ఫ్యామిలీ డ్రామా కథే డియర్ జిందగీ... రాజా రవీంద్ర సమర్పణలో సాయిజా క్రియేషన్స్ , మహా సినిమా పతాకంపై రాజా రవీంద్ర, శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, నీలా ప్రియా, మిర్చికిరణ్, హర్షవర్ధన్, నటీనటులుగా, పద్మారావ్ అబ్బిశెట్టి (పండు)ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి నిర్మిస్తున్నారు..



ఈచిత్రం ఫిలిం నగర్ దైవ సన్నిధానంలో పూజాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ రాజారవీంద్రపై క్లాప్ ఇవ్వగా, దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కెమెరా స్విచ్చాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ, కొత్త కాన్సెప్ట్‌తో ప్రస్తుతం సమాజంలో జరిగే సమస్యలు ఎత్తిచూపుతూ మంచి కాన్సెప్ట్‌తో తీస్తున్న ఈసినిమాలో తాను ఫాదర్ క్యారెక్టర్ చేస్తున్నారని అన్నారు. ఇందులో నాకు ముగ్గురు పిల్లలు ఉంటారని, వీరుచేసేపనులకు ఫ్రస్టేట్ తెప్పించే ఫాదర్‌గా చాలా రోజుల తర్వాత ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్ చేస్తున్నానని అన్నారు. ఈ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత శరత్ చంద్ర మాట్లా డుతూ, ఫ్రెండ్స్‌తో కోలాబ్రేట్ అయ్యి ప్రేక్షకులకు మంచి కాన్సెప్ట్ ఉనన చిత్రాలను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సహనిర్మాత క్రాంతి ముంద్ర, దర్శకుడు పద్మారావ్, లిరిక్ రైటర్ రాంబాబు గోశాల, నటుడు శివ చందు, నటి యశస్విని, నటి నీల ప్రియ, కెమెరామెన్ సిద్ధార్థ స్వయంభు తదితరులు మాట్లాడారు.

**స్వాతిముత్యం సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ నేను స్టూడెంట్‌సర్.. మూవీతో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నరు. రాకేష్ ఉప్పలపాటి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. అవంతిక ధస్సాని హీరోయిన్‌గా నటిస్తోంది..జూన్2న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో బెల్లంకొండ గణేష్ మీడియాతో మాట్లాడారు**

## ఆ క్యారెక్టర్‌కు బాగా కనెక్ట్ అయ్యా



**ఈచిత్రం టైటిల్ ఎంతవరకు యాప్ట్ గా ఉంటుంది?**
నేను ఎపుడూ స్టూడెంట్ లాగే ఫీలవుతాను.. రియల్ లైఫ్‌లో జరిగే పరిస్థితులు ఇందులో ఎక్కువగా ఉంటాయి.. రియల్ ఇన్సిడెంట్స్‌ను చాలా యూనిక్‌గా చూపించారు.. చివరి వరకు చాలా క్యూరియాసిటీ ఉంటుంది.. క్లైమాక్స్ వచ్చే వరకు అసలు విలన్ ఎవర నేది ఊహించ లేరు. అది మాత్రం వందశాతం హామీ ఇవ్వగలను

**రాకేష్ కథచెప్పినపుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలేంటి?**
ఈ కథను కృష్ణచైతన్యగారు రాశారు. రాకేష్‌గారు స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ చేశారు.. కృష్ణచైతన్య గారు కథ చెప్పినపుడు ఇందులో ఉన్న ఎమోషన్, క్యారెక్టర్ ఆర్క్‌కి బాగా కనెక్ట్ అయ్యాను. స్వాతిముత్యంలో నా పాత్ర మొదటి నుంచి చివరి వరకు అమాయకంగానే ఉంటుంది.. నేను స్టూడెంట్‌సర్‌లో మాత్రం డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి.. హ్యాపీగా మొదలై మధ్యలోకి వచ్చేసరికి బాధ, టెన్షన్ ఉంటూచివర్లో ఎదురుతిరిగి తనకు వచ్చిన కష్టం నుంచి ఎలా బయటపడ్డాడనే క్యారెక్టర్ ఆర్క్ నాకు బాగా నచ్చింది.

**బాలీవుడ్ సీనియర్ నటి భాగ్యశ్రీ కుమార్తె అవంతికను హీరోయిన్‌గా తీసుకోవటానికి కారణం?**
భాగ్యశ్రీగారు అన్నయ్య సినిమాలోనటించారు.. అదే సమయంలో వారి అమ్మాయిని తెలుగులో లాంచ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. ఈ సినిమాకు ఒక కొత్త అమ్మాయి అయితే బాగుంటుందనిపించి అవంతికను తీసుకోవటం జరిగింది.

**నిర్మాత సతీష్‌వర్మ 'నాంది'తో మంచి విజయం అందుకున్నారు. ఆ నిర్మాణ సంస్థ నుంచి రావటం ఎలా అన్పించింది?**
ఒక హిట్ సినిమా సంస్థ నుంచి వచ్చే సినిమా అంటే సహజంగానే డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్లుకు కూడ ఒక నమ్మకం ఉంటుంది. అలాగే ఈసినిమా కోసం సతీష్ వర్మగారు చాలా ప్యాషన్‌తో పనిచేశారు..

**తదుపరి ప్రాజక్టుల గురించి?**
నెక్స్ట్ ఒక క్రైమ్ కామెడీ చేయబోతున్నా.. ఈ రెండు చిత్రాలకు పూర్తి భిన్నగా ఉంటుంది.



వ్యాపారమంటే మాటలు కాదు.. సవాళ్లను ఎదుర్కొంటూ, లాభనష్టాల్ని బేరీజు వేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇక చుట్టూ ఉన్న వాళ్ల మాటలు చేతల్లో చూపించే వివక్షను అధిగమించడం మరో సవాలు. ఇలాంటివెన్నో దాటుకొని తమ తమ వ్యాపారాల్లో అందల మెక్కారు ఎంతోమంది భారతీయ వనితలు.

'షుగర్ కాస్మెటిక్స్' సహ వ్యవస్థాపకురాలు, సిఇఒ వినీతా సింగ్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. స్థిరపడితే అది వ్యాపారా రంగంలోనే అని బలంగా నిర్ణయించుకున్న ఆమె. ఇందుకోసం తనకొచ్చిన కోటి రూపాయల ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఆడవాళ్ల ప్రారంభించిన వ్యాపారంలో పెట్టుబడులు పెట్టమని వివర్శించినా భరించింది. తన సామర్థ్యాన్ని నమ్మి.. పాజిటివిటీతో ముందుకు సాగిన ఆమె ప్రయాణం ఎంతోమంది ఔత్సాహిక వ్యాపార వేత్తలకు స్ఫూర్తిదాయకం. ఆ ప్రయాణాన్ని, ఈ క్రమంలో తానెదుర్కొన్న ఎత్తుపల్లాల్ని ఇటీవలే 'వాట్ విమెన్ వాంట్' అనే కార్యక్రమంలో భాగంగా పంచుకుంది. మరి, ఆ విశేషాలేంటో తెలుసుకుందాం రండి..

వ్యాపారంలో మహిళలు రాణించలేరు. వాళ్ల ప్రారంభించిన వ్యాపారాల్లో పెట్టుబడులు పెడితే ఇక అంతే ఇలాంటి మాటలు చాలామంది మహిళా వ్యాపార వేత్తలకు అనుభవమే! తాను వ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలోనూ ఇలాంటి ఎన్నో విమర్శల్ని ఎదుర్కొన్నానంటోంది. ప్రముఖ వ్యాపరవేత్త వినీతాసింగ్. వ్యాపారాన్నే తన కెరీర్‌గా మార్చుకోవాలని

# మహిళా వ్యాపారవేత్తలకు ఆమె స్ఫూర్తి



నిర్ణయించుకున్న ఆమె. పలు స్టార్టప్స్ ప్రారంభించి విఫలమైంది. ఆపై 20 ఏళ్ల క్రితం 'షుగర్ కాస్మెటిక్స్' అనే బ్యూటీ ఉత్పత్తుల బ్రాండ్‌ని ప్రారంభించిన ఆమె ఇక వెనుతిరిగి చూడలేదు.

కోటి రూపాయల కొలువు కాదని... వినీతా సింగ్‌ది ఉన్నత విద్యావంతుల కుటుంబం. ఒక్కగానొక్క కూతురే అయినా క్రమశిక్షణతో పెంచారు. ఆమె పేరెంట్స్, ఏ రంగం ఎంచుకున్నా కెరీర్‌లో అత్యుత్తమంగా నిలవమని వెన్నుతట్టేవారు. సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగమని ధైర్యం నూరిపోసే వారు. ఈ క్రమంలోనే తాను భవి ష్యత్తులో వ్యాపారవేత్తగా ఎదగాలని కోరుకుంది వినీత. ఐఐటి-మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఐఐంఎ-అహ్మదాబాద్ నుంచి ఎంబిఎ పూర్తి చేసిన ఆమె. కోటి రూపాయల వార్షిక వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశమొచ్చింది. అయితే వ్యాపారాన్నే తన జీవిత లక్ష్యంగా మార్చుకున్న ఆమె.. ఆ ఉద్యోగాన్ని తిరస్కరించింది. పలు స్టార్టప్‌లు ప్రారంభించింది. అయితే 'ఓటమి గెలుపుకి నాంది' అన్నట్లు.. అన్నింట్లో విఫలమైనా.. 2012లో తన భర్త కౌశిక్‌తో కలిసి షుగర్ కాస్మెటిక్స్ సంస్తను ప్రారంభించి క్లిక్ అయింది వినీత.

**మహిళల కోసమే....** మహిళల బ్రాండ్‌గా తన వ్యాపారాన్ని నెలకొల్పిన వినీత.. ఈ వేదికగా మేకప్ బ్యూటీ ఉత్పత్తుల్ని విక్రయిస్తోంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా ఫ్యాషన్, బ్యూటీ, రిలేషన్‌షిప్స్‌కు సంబంధించిన సలహా లిస్తోంది. ప్యారబెన్ వంటి రసాయనాలు లేకుండా, జంతువులకు సంబంధించిన ఉత్పత్తులు వాడకుండా. పూర్తిస్థాయి వీగనిజం ఫాలో అవుతూ తాము తయారుచేస్తోన్న ఈ సౌందర్యోత్పత్తులు బ్యూటీ టూల్స్ సామాన్య మహిళల వార్డ్‌రోబ్‌లోనే కాదు. ఎంతోమంది సెలబ్రిటీల బ్యూటీ కిట్స్‌లోనూ కనిపిస్తాయి. ప్రస్తుతం తన ఇన్‌స్టా పేజీని ఆరు లక్షల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఇక తన బ్రాండ్‌ని నెలకు 50 మిలియన్ల మందికి పైగా మహిళలు సందర్శిస్తుంటారని చెబుతున్నారు. వినీత, ఓ వైపు వ్యాపారవేత్తగా రాణిస్తోన్న ఆమె.. ప్రస్తుతం ప్రముఖ బిజినెస్ రియాల్టీ షో 'షార్క్ ట్యాంక్ ఇండియా'లో షార్క్ (న్యాయనిర్ణేత)గానూ వ్యవహరిస్తున్నారు. మహిళా సాధికారతే తన వ్యాపార సూత్రంగా మార్చుకున్న వినీత. ప్రస్తుతం తన సంస్థలో 2800 మందికి పైగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. అందుకే అబ్బాయిల టీషర్ట్స్ ధరించా ! తన వ్యాపార దక్షతతో దేశంలోనే అత్యుత్తమ మహిళా వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగిన వినీత 2021లో ఫోర్బ్స్ విడుదల చేసిన దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. అయితే తానీ స్థాయికి చేరుకోవడానికి లింగ వివక్షను సైతం ఎదుర్కో వాల్సి వచ్చిందంటూ చెప్పుకొచ్చారు. బాలీవుడ్ బ్యూటీ కరీనాకపూర్ వ్యాఖ్యాతగా వ్యవహరి స్తోన్న వాట్ విమెన్ వాంట్ అనే షోలో ఇటీవలే పాల్గొన్న వినీత. తన వ్యాపార ప్రయాణంలోని పలు ఎత్తు పల్లాల్ని నెమరు వేసుకున్నారు. మనం ఎదుగుతూనే తోటి మహిళలకు అవకాశాలు కల్పించాల'న్న నినాదంతోనే ముందుకు సాగుతున్నా. ❑

# వివాహా సమయం దగ్గర పడితే..

**తనదైన రోజున మెరవాలని ఏ వధువు మాత్రం కోరుకోదు? దానికోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. వాటిలో పొరపాట్లు జరగట్లేదు కదా!**



- పెళ్లి దగ్గర పడుతోందన్న భయమో.. నాజూగ్గా కనిపించాలన్న తాపత్రయమో.. చాలా మంది తిండిని పక్కన పడేస్తారు. పూర్తిగా జ్యూస్‌లమీదే ఆధారపడేవారూ ఎక్కువే! మీరూ అదు కోవా? అయితే పొరపాటు చేస్తున్నట్లే, నీరసించిన ముఖంలో జీవం సాధ్యమవదు కదా! పైగా శక్తి తగ్గి చిన్నవాటికే విసుగు, చిరాకూ వంటివీ కలుగుతాయి. కాబట్టి, కొద్దికొద్దిగా అయినా పర్లేదు కానీ.. తినడం మాత్రం మానొద్దు.
- సోషల్‌మీడియా వచ్చాక నిపుణుల సాయం కోరే వారి సంఖ్య తగ్గుతోంది. సామాజిక మాధ్యమాల్లో సలహాలు ఇచ్చే వారందరూ నిపుణులే అవ్వాలనేం లేదు. వారంలో కొవ్వు మాయం, రెండు రోజుల్లో మెరిసిపోండి అని కొత్తవి ప్రయత్నించారో .. అసలుకే ముప్పు రావొచ్చు. సమాజ చిట్కాలైనా సరే ప్యాచ్ టెస్ట్ చేశాకే వాడాలి.
- . అసలే వేసివి. కొత్త ఆహారాల్ని ప్రయత్నించొద్దు. అలర్జీల అవకాశమే కాదు.. పొట్ట చెడగలదు తేలిగ్గా అరిగే ఆహారం, ద్రవపదార్థాలు, పండ్లను ఎక్కువగా తీసుకోండి. డైట్ పేరుతో కారోబహైడ్రేట్లు, కొవ్వులనీ పక్కన పడేయొద్దు. అన్నీ తగిన మోతాదులో తీసుకుంటేనే ఆరోగ్యం.
- ఆరోజు మెరిసిపోవాలని కెమికల్ పీల్స్, వ్యాక్స్ వంటివి అస్సలు ప్రయత్నించొద్దు. పడలేదో చర్మమంతా పాడవుతుంది. మెరిపించాలని తరచూ స్క్రబింగ్ చేస్తే ముఖం నిర్జీవంగా తయారవుతుంది. పాతవాటినే కొనసాగించండి. షాపింగ్‌లంటూ అతిగా తిరగడం, ఆనవసరంగా కంగారు పడటం మాని ఎక్కువ విశ్రాంతి తీసుకోండి. సహజంగా అందంగా కనిపిస్తారు. ❑







# విడగొట్టేసి వాడే వడ్డాణాలు

ఈ వడ్డాణాలు చూశారా ! వీటికున్న పెండెంట్‌లను విడిగా తీసేయొచ్చు. అంటే డిటాచ్‌బుల్ వడ్డాణాలన్న మాట. వీటిలో కొన్నింటి లాకెట్లను చౌకర్లగానూ ఉపయోగించొచ్చు. ఇంకొన్నైతే జడబిళ్లలుగా, కమ్మలుగానూ ఒదిగిపోతున్నాయి. ఈ నయా బ్రెండును మీరు ప్రయత్నిస్తారా!

















# హిమోగ్లోబిన్ పెరిగేందుకు..

మహిళల్లో మూడొంతుల మంది రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నట్లు ఆధ్యయనాలు చెబుతున్నాయి. రక్తంలో హిమోగ్లోబిన్ ఎక్కువగా ఉన్నప్పుడే పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు లెక్క. మరి అది సహజంగా పెరగాలంటే ఇలా చేయమంటున్నారు నిపుణులు.

**కాడలతో....** క్యాలిఫ్లవర్ కూర వండేటప్పుడు కింది భాగంలో ఉండే కాడల్ని పడేస్తాం. వీటిల్లో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది. దీన్ని కూడా కూరల్లో ఉపయోగించటం వల్ల శరీరానికి తగినంత ఐరన్ అందుతుంది. ఏ కూర వండినా ఉల్లిపాయని వాడినట్లు క్యాలిఫ్లవర్ కాడల్ని కూడా సన్న గా తరిగి వినియోగించొచ్చు.

**ఆకుకూరాలు..** మన రోజువారీ డైట్‌లో భాగంగా ఆకుకూరలు తీసుకోవాలి. జంక్‌ఫుడ్ తింటే బరువు పెరుగుతారు. శరీరంలో ఐరన్ శాతం తగ్గిపోతుంది. కనీసం ఇంట్లో రోజుకొక ఆకుకూర వండాలనే నియమాన్ని పెట్టుకోండి. పాలకూరలో ఎక్కువ మోతాదులో ఐరన్ ఉంటుంది. రోజూ కూర తినలేకపోతే రోటిపచ్చడి, ఆకుకూర రైస్ లాంటి వాటితో ఇష్టంగా తినొచ్చు. చపాతీ పిండి కలిపేటప్పుడు పలు రకాల ఆకుకూరలు పేస్టులను దాంట్లో వేయొచ్చు. పిల్లలకు స్నాక్స్ రూపంలో పెట్టి చూడండి. వాటి రంగుని చూసి తినేందుకు కూడా ఇష్టపడతారు.

**జ్యూసులతో....** బీట్‌రూట్, క్యారెట్ రసాలతో శరీరం లో తొందరగా రక్తం వృద్ధి చెందుతుంది. నల్లద్రాక్ష, యాపిల్, దానిమ్మ వంటి పండ్లను తినలేకపోతే రసం తీసుకొని తాగొచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే దీంట్లో పంచదారకు బదులుగా తేనె కలుపుకొంటే సరి.

**డ్రైఫ్రూట్స్‌తో..** డ్రైఫ్రూట్ తీసుకోవటం వల్ల శక్తితో పాటు ఐరన్ కూడా అధిక మోతాదులో లభిస్తుంది. ప్రతి రోజూ బాదం, ఎండుద్రాక్ష, ఖర్జూరం నానపెట్టుకొని తినాలి. అలా తినలేకపోతే నూనె లేకుండా దోరగా వేయించి మిక్సీలో మెత్తగా చేసి ఖర్జూరంతో కలిపి లడ్డూ చుట్టుకోవచ్చు. పిల్లలు కూడా ఇలా తినడానికి



ఇష్టపడతారు. గుమ్మడి, దోస పలురకాల గింజల్ని వీటికి కలిపితే రుచి, ఆరోగ్యం రెండూ అందుతాయి.

**బెల్లంతో..** ఐరన్ ప్రధానంగా దొరికే పదార్థాం బెల్లం. దీన్ని ఆహారంలో తీసుకుంటే రక్తహీనత దరికి చేరదు. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే వేరుశనగలు, నువ్వులతో బెల్లాన్ని కలిపి లడ్డూలు, చిక్కీలు వంటివి చేసుకొని తినాలి. రోజూ కనీసం ఒక చిన్న ముక్క బెల్లాన్ని అయినా మన ఆహారంలో భాగంగా చేసుకోవాలి.❑

**చెలి చిట్కా**

దుస్తుల మీద చెమట మరకలు పోవా లంటే ముందుగా వెనిగర్‌తో రుద్ది తర్వాత సబ్బుతో ఉతకాలి. ❑

# ప్రాన్స్ సాంబార్ మసాలా

నీళ్ల పోయాలి. తరువాత అందులో గరం మసాలా బిర్యానీ ఆకు వేయాలి. నీళ్ల మరుగుతున్న సమయంలో బాస్మతి బియ్యం వేసుకోవాలి.
- బియ్యం సగం ఉడికిన తరువాత నీళ్ల వంచేసి పక్కన పెట్టుకోవాలి. - స్టవ్‌పై వెడల్పాటి పాత్ర పెట్టి మారినేట్ మటన్‌ను లేయర్‌లా వేసుకోవాలి. తువాత దానిపై సగం ఉడికిన బియ్యం వేయాలి. నెయ్యి వేసుకోవాలి.
- బయటకు పోకుండా మెత్తటి పిండితో మూయాలి.
- చిన్న మంటపై 20 నుంచి 25 నిమిషాలపాటు ఉడికించాలి. ఎక్స్‌ట్రా దమ్ కావాలనుకుంటే మూతపై నిప్పుకణికలు వేయాలి.
- స్టవ్ నుంచి దింపిన తరువాత వేగించిన ఉల్లిపాయలు, కొత్తిమీర, పుదీనా జీడిపప్పువేసి వేడివేడిగా అందించాలి. ❑



# దంపతులిద్దరికీ కౌన్సెలింగ్ అవసరం

**వ్యధ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మన దీపం మంచిదని ముద్దుపెడితే మూతికాలిందన్న సామెత మాకు బాగా వర్తిస్తుంది. మాకు బాగా పరిచయం ఉన్న కుటుంబంలో అపురూపంగా పెరిగిన అమ్మాయిని కోడలుగా తెచ్చుకున్నాను. మా అబ్బాయిలాగే ఆమె కూడా బి.టెక్ చదివి పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నది. మంచి కుటుంబం బాగా చదువుకున్నది, అందంగా ఉంది, ఉద్యోగం చేస్తున్నదని ఆశపడి మా అబ్బాయిని ఒప్పించి పెళ్లి చేశాము. అయితే పెళ్ళయిన మూడు నెలలకే ఆమె మా అబ్బాయితో గొడవపడి పుట్టింటి పంచన చేరింది. అంటే భర్తను వదిలేసి పుట్టింటి వారి మద్దతుతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్లో చేరింది. ఆరు నెలలపాటు అందరి వద్దకు తిరిగి ఆమె మనసు మార్చడానికి ప్రయత్నించాము. అయితే ఆమె ఎవరి మాటావినకుండా నెలక్రితం మా అబ్బాయితో పాటు నామీద, నా భర్త మీద పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టింది. మేము పెళ్ళి సమయంలో 20 లక్షలు ఖర్చు అయ్యాయని, 30లక్షల విలువ చేసే నగలు బలవంతంగా లాక్కున్నామని తప్పుడు ఆరోపణలు చేసింది. మేము అదనపు కట్నం కోసం వేధిస్తున్నామని పేర్కొన్నది. మా అబ్బాయి తనను కొంతు నొక్కి చంపేప్రయత్నం చేశాడని ఫిర్యాదు చేసింది. పోలీసులు స్టేషన్‌కు పిలిపించి మాదే తప్పు అయినట్టు మాట్లా దారు. ఆమె చెప్పినట్టు విని కాపురం చేసుకోమని మా అబ్బాయికి సలహా ఇచ్చారు. లేదంటే కేసు నమోదు చేసి కోర్టుకు పంపుతామని హెచ్చ రిక చేశారు. మేము చెప్పే మాటలను సరిగా వినిపించుకోవడం లేదు నిజానికి ఆ అమ్మాయి ప్రవర్తన బాగాలేదు. తొలి రోజు నుంచి ఆహంకారపూరితంగా వ్యవహరిస్తోంది. శోభనంరోజు మా అబ్బాయిని వివిధ రకాలుగా ప్రశ్నించిందట. గతంలో అతనికి ఏవైనా ప్రేమ వ్యవహారాలు ఉన్నాయా అంటూ ఆరా తీసింది. ఇంకా పలు శృంగారపరమైన అంశాలను గూర్చి ప్రశ్నించింది. అయితే అతనితో సహకరించికపోవడంతో శోభనం జరగలేదు. తరువాత రెండు మూడు సార్లు మా అబ్బాయి ప్రయత్నించినప్పటికి ఆమె సహకరించకపోగా అవహేళన చేసింది. నువ్వు సమర్థుడో, అసమర్థుడో పరిశీలించిన తరువాత ఆ ముచ్చట తీరుస్తానని చెప్పింది. అలా ఇద్దరి మధ్య గొడవ కొనసాగింది. ఆమె రోజు ఏదో సాకు చెప్పి మా అబ్బాయితో వాదనలు చేసేది. మాటలతో హేళన చేసి, అవమానపరిచేది. మా అబ్బాయి బలవంతం చేయబోతే గొడవపడి బూతులు తిట్టింది. తాను అంటే ఇష్టంలేకపోతే పెళ్లి ఎందుకు చేసుకున్నా వంటే చాలా నిర్లక్ష్యంగా జవాబు చెప్పింది. అలాగే మూడునెలలు వాదనలు గొడవలు అలకలు కొనసాగించి ఒకరోజు హఠాత్తుగా బట్టలు సర్దుకుని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌కు వెళ్లిపోయింది. మా అబ్బాయి మీద, మా మీద లేనిపోని అబద్దాలు చెప్పి తల్లితండ్రులను మాపై ఉసిగొల్పింది. మేము గొడవ పడటం ఇష్టంలేక సర్దుకోవడానికే ప్రయత్నించాము. అయితే ఆఖరికి ఆమె తప్పుడు కేసుపెట్టి మమ్మల్ని స్టేషన్‌కు లాగింది. పోలీసులు ఎంతసేపు ఆమె వైపే మాట్లాడుతున్నారు తప్ప మా మాటలను పెద్దగా పట్టించుకోవ డం లేదు. ఈ నేపథ్యంలో మాకు మంచి మార్గ దర్శనం చేయండి. **- ఒక సోదరి, మదనపల్లె**

**జవాబు:** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. అసలు కారణాలు ఆరా తీయడంలో మీరు, పోలీసులుకూడ విఫలం అయ్యింటారని నా భావం. కొత్తగా పెళ్లయిన దంప తులలో గొడవలు రావడానికి కొన్నిలోతైన కారణాలు అందులో మానసికలోపాలు, శృంగార సమస్యలు ఎవరూపైకి చెప్పరు. అలాగే ప్రేమ వ్యవహారాలు ఉన్నాపైకి చెప్పరు. అసలు కారణాలను దాచిపెట్టి అందరూ నమ్మే విధంగా కొన్ని అంశాలు కల్పించి చెపుతుంటారు. దానిలో ఎక్కువగా వినిపించేవి, అహంకారం, ఆర్థిక సమస్యలు, కట్నం కోసం భార్యని హింసించడం, అదనపు కట్నం కావాలని వేధించడం లాంటివి ఇప్పుడు బాగా తగ్గిపోయాయి. నా అనుభవంలో ఎక్కువగా మానసిక, శృంగార లోపాలు కనిపిస్తున్నాయి. అయితే ఎవరూ తమ లోపాలు ఉన్న విషయాన్ని ఆమోదించరు, తెలిసినా పైకి చెప్పరు. మీరు చెప్పిన వివరాలలో పూర్తి సమాచారం లేక పోయిన ప్పటికి పరిస్థితులను విశ్లేషిస్తే మీకోడలిలో మానసిక, ప్రవర్తనా లోపాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆమెలో ప్రిజిడిటి (శృంగారం పట్ల భయం) అంటే జడత్వం ఉండవచ్చు. లేదా మరేదైనా మానసికలోపం ఉండవచ్చు. అందుకే ఆమె ప్రవర్తనలో ఉద్వేగలోపాలు కనిపిస్తున్నాయి. లేదా ఆమెకు ఇంతకు ముందే ఎవరితో అయినా ప్రేమ వ్యవహారం ఉండవచ్చు. కొందరు తల్లి దండ్రులకు భయపడి ప్రేమ వ్యవహారాలు దాచిపెట్టి పెళ్లి చేసుకున్న తరువాత ప్రతి కూలంగా ప్రవర్తి స్తుంటారు. అలాగే మీ అబ్బాయిలో కూడా లోపం ఉండవచ్చు. శోభనం రాత్రి అతను విఫలమై ఉండే అవకాశం ఉంది. అయితే అతను తనలోపాన్ని మీకు చెప్పలేక ఆమెదే తప్పు అని చెప్పి ఉండవచ్చు. ఇక పోలీసులు ఫిర్యాదు సెక్షన్లు తప్ప మనసును గూర్చి ఆలోచించడం తక్కువ గత కొన్ని సంవత్సరాలుగా పోలీసు స్టేషన్లలో కౌన్సెలింగ్ కేంద్రాలు ఉన్నప్పటికి పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు. కాబట్టి మీరు అమ్మాయి తల్లిదండ్రులతో అనునయాగా మాట్లాడి కొత్త దంపతులు ఇద్దరికీ కౌన్సెలింగ్ చేయించండి. సైకాలజిస్టు అన్ని విశ్లేషించి పరిష్కారమార్గాలు సూచిస్తారు. ❑



**ఆధ్యాత్మికం**


# ప్రేమ బీజాన్ని నాటిన సాయి





చివుకుల చెల్లయ్య అంటే సాయి భక్తులకు తెలియదు. శుద్ధానంత భారతి అంటే అందరూ గుర్తిస్తారు. తినక్, కపర్దేలతో కలిసి సాయిబాబాను ధర్శించటానికి వచ్చాడు శుద్ధానంత భారతి. తిలక్, కవర్దేలకు తిరిగి వెళ్లిపోవటానికి సాయిబాబా అనుమతిచ్చాడు గాని శుద్ధానందకు మాత్రం ఇవ్వలేదు. ఆయనకు సాయిని వీడి వెళ్లాలనిపించలేదు. ఆయన 3 నెలలు అక్కడే ఉన్నారు. ఎన్నో విశేషాలను తెలిపారు సాయిని గురించి. సాయిబాబా గుప్పెడు వేపాకులను ఆయనకు ఇచ్చారు. వాటిని ఆయన తిన్నాడు. అవి తియ్యగా ఉన్నాయి. చేదు కూడా నీ స్పర్శతో మధురమైనది సాయి అని ఆయన సాయిని కీర్తించారు. ఒక రోజు సాయంకాలం సాయి అతని తలను, చెవులను కప్పుతూ ఒక కాషాయపు బట్టను కట్టారు. అప్పుడు శుద్ధానందులకు ఓంకార స్వరం వినబడింది. ఆయనకు ధ్యానం గాఢంగా కుదిరింది. మరోరోజు సాయంకాలం సాయిబా ఉన్నట్టుండి 'ఘోడాః టీక్ కడో, టీక్ చలో' ( ఓ గుర్రమా! సరిగ్గాం నిలబడు సిగ్గా పో) అన్నాడు. అక్కడున్న వారికి ఏమీ అర్థం కాలేదు అప్పుడు. ఒక గంటగడిచింది. జట్కా బండి నుంచి ఒక సాయి భక్తుడు దిగాడు. ఆ భక్తుడు చెప్పిన దేమిటంటే ఆ జట్కా గుర్రం అదుపు తప్పింది. బండి తిరగబడింది. భక్తుడు కింద పడ్డాడు. అయినా సాయి నామస్మరణ చేస్తున్నాడు. గుర్రం వెంటనే మామూలు అయింది. గుర్రాన్ని బండికి కట్టారు. జయలుదేరి సాయిని దర్శించుకున్నాను ఆ భక్తుడు. బిడ్డా అల్లా తన భక్తులకు కాపాడుతుంటారు. ఆయన చేసే ఆశ్చర్యాలను గమనిస్తూ, ఆయనపై నమ్మకాన్ని మరింత పెంచుకోవటమే మనం చేయవలసినది అని సాయి చెప్పారు. అప్పుడు. శుద్ధానందు లు సాయి మహత్మ్యాన్ని తెలుగు లోను, తమిళం హిందీ మొదలైన భాషలలో వ్రాశారు. శుద్ధానంద భారతి గారి కొన్ని మధుర వాక్యాలు ఆయన మహాసమాధి దినమైన మార్చి 7న స్మరిద్దాం. (ప్రేమించే ప్రతి ప్రాణిలోను వసించు, ప్రియతమ పూజ్య దైవం మన బాబా, మౌనంగా ప్రేమ బీజాన్ని నాటాడు నాలో మహత్తర విశ్వ ప్రేమను చూపాడు మన బాబా ఏది మంచిదో మనకు అది చేస్తాడు, సేవిద్దాం పరిపూర్ణ హృదయంతో దరిచేరుస్తాడుమన బాబా. ❑

- యం.పి.సాయినాథ్



# మోహిత్‌ను మధ్యలో డిస్టర్బ్ చేసిన పాండ్యా

## ఏకిపారేసిన క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్

**అహ్మదాబాద్:** చివరి ఓవర్‌లో మొదటి మూడు నాలుగు బంతులు అద్భుతంగా బౌల్‌చేస్తే మధ్యలో హార్థిక్ పాండ్యావచ్చి మోహిత్‌శర్మను డిస్టర్బ్‌చేసాడని గుజరాత్ టైటాన్స్ ఓటమిపై సునీల్ గవాస్కర్ పాండ్యాను ఏకిపారేసాడు. బౌలరు సరయిన దిశలో వెళుతున్నపుడు అనవసర సలహాలు దేనికి, దూరంనుంచి చూసి మనం ఆతడు అలా బౌల్‌చేస్తున్నాడు. ఇలా చేస్తున్నాడు అని విశ్లేషణలుచేస్తాం. సదరు బౌలర్ ఫామ్‌లో ఉంటే ఎవరైనా అంతవరకే ఆగిపోవాలి. ఆతడి దగ్గరికి వెళ్లి సలహాలుసూచనలు ఇవ్వడం సరికాదు. పాండ్యా అక్కడికి వెళ్లగానే మోహిత్‌ముఖమే మారిపోయింది.

ఆతడు బిత్తరచూపులు చైసాడు. ఆ వాటర్ బాటిల్ ఎందుకో అని టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. చివరిమ్యాచ్‌లో పాండ్యా తీరు ఎంతమాత్రం సరికాదన్నాడు. దీనివల్ల వరుసగా రెండోసారి ఛాంపియన్ కావాలనుకున్న జట్టు పూర్తిగా షాక్ తిన్నదని చెప్పాడు. చివరి ఓవర్‌లో గుజరాత్‌పేసర్ మోహిత్‌శర్మ చేతికి కెప్టెన్ పాండ్యా బంతి ఇచ్చాడు. మొదటి బంతిని సరైన యార్కర్‌గా మిలిచిన మోహిత్ దూబేకు పరుగుతీసే ఛాన్స్ ఇవ్వలేదు.

రెండోబాల్‌కూడా యార్కరే ఈసారి దూబే ఒకే ఒక్కపరుగుతీసాడు. మూడో బంతికి కూడా అద్భుత యార్కర్‌సంధించి సిఎస్కే ఫ్యాన్స్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. అంతలోనే హార్ధిక్‌పాండ్యా వచ్చి మోహిత్‌తో గుసగుసలాడాడు. తర్వాత బంతిని జడ్డూ సిక్సర్గఆ మలిచాడు. విజయానికి ఒక్కబంతికి నాలుగుపరుగులు అవసరం అయితే జడ్డు బౌండరీ బాది సిఎస్కేను ఛాంపియన్‌గా నిలిపాడు. అందుకే సునీల్ గవాస్కర్ చివరి ఓవర్ హైడ్రామాపై పాండ్యాను తిట్టిపోసాడు.

# ప్లేయర్లకు కాసులు కురిపించిన ఐపిఎల్ అవార్డులు!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ విజేత జట్టుకు ప్రైజ్‌మనీ 20 కోట్లు వస్తే ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచిన గుజరాత్ జట్టుకు 13 కోట్లు వచ్చిన సంగతి తెలిసిందే. క్వాలిఫయర్2లో ఓడి మూడోస్థానంలోనిలిచిన ముంబయి ఇండియన్స్ ఏడుకోట్లు దక్కించుకుంది. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఓడిన లక్నో సూపర్‌జెయింట్స్ 6.5 కోట్లు సొంతంచేసుకుంది. ఇక ఈ సీజన్‌లో 17 మ్యాచ్‌లు ఆడి 890 పరుగులుచేసిన గుజరాత్ ఓపెనర్ శుభమన్‌గిల్ అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగా ఆరెంజ్‌క్యాప్‌సొంతంచేసుకున్నాడు. దీనితో ఆతడికి 15 లోలు వచ్చాయి. అత్యధిక వికెట్లుతీసి పర్పుల్‌క్యాప్‌సొంతంచేసుకున్న మహ్మద్‌షమీకి రూ.15 లక్షలు దక్కాయి. ఈసీజన్‌లో అవార్డు గ్రహీతలు వివిధ విభాగాల వారీగా భారీగానే నజరానాలు పొందారు. రాజస్థాన్ బ్యాటర్ యశస్విజైస్వాల్ ఎమర్జింగ్‌ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ గెలుచుకని పది లక్షలు సంపాదించాడు. ఆర్సీబీకి చెందిన గ్లెన్ మాక్స్‌వెల్ ఎలక్ట్రిక్ స్ట్రైకర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచి పదిలక్షలు సాధించాడు. గేమ్‌ఛేంజర్ ఆఫ్‌ది సీజన్ శుభ్‌మన్‌గిల్ 10 లక్షలు సంపాదించాడు. సీజన్ మోస్ట్ వాల్యూబుల్‌ప్లేయర్‌గా గిల్‌కు పదిలక్షలు లభించాయి. అత్యధిక ఫోర్లుకొట్టిన ప్లేయర్‌గా గిల్‌కు పదిలక్షలు వచ్చాయి. లాంగెస్ట్ సిక్స్ ఆఫ్‌ది సీజన్ ఫాఫ్ డుప్లెసిస్‌కు పదిలక్షలు దక్కాయి. సీజన్‌లో బెస్ట్ క్యాచ్‌కు రషీద్‌ఖానకు పదిలక్షలు, ఫెయిర్‌ప్లే అవార్డు ఢిల్లీకేపిటల్స్ టీమ్‌కు పదిలక్షలు, బెస్ట్‌పిచ్, గ్రౌండ్ ఆఫ్‌ది సీజన్ ఈడెన్ గార్డెన్స్, వాంఖేడే ముంబయి స్టేడియాలకు రూ.50 లక్షలుచొప్పున లభించాయి. ఇక సిఎస్కేలోని సూపర్‌స్ట్రైకర్ ఆఫ్ ది ఫైనల్‌కు లక్ష, గేమ్‌ఛేంజర్ ఆఫ్‌ది ఫైనల్‌లో గుజరాత్ సాయిసుదర్శన్‌కు లక్ష, మోస్ట్ బాల్యూబుల్‌ప్లేయర్ ఆఫ్‌ది ఫైనల్ సాయి సుదర్శన్‌కు లక్ష రూపాయలు లభించాయి. అదే సాయిసుదర్శన్‌కు మరోలక్ష రూపాయలు సూపర్‌ఫోర్స్ ఆఫ్‌ది ఫైనల్‌కు లభించాయి. లాంగెస్ట్ సిక్స్ ఆఫ్‌ది ఫైనల్ సాయిసుదర్శన్‌కు లక్ష, క్యాచ్‌ఆఫ్‌ది ఫైనల్ కెప్టెన్‌దోనీకి లక్ష, ప్లేయర్ ఆఫ్‌ది ఫైనల్ డెవాన్‌కాన్వేకు లక్షరూపాయలు లభించాయి.

# డాట్‌బాల్‌కు 500 మొక్కలు

## బిసిసిఐ కొత్తకార్యాచరణకు సంపూర్ణ మద్దతు




**న్యూఢిల్లీ:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనిచెపుతూ బిసిసిఐ కొత్త వ్యవస్థను అమలులోకి తెచ్చింది. ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రతిడాట్‌బాల్‌కు 500 చెట్లు నాటాలని ప్రకటించింది. గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ఐపిఎల్ 16 సీజన్‌ముగిసింది. ప్లే ఆఫ్స్‌లో ఎన్ని డాట్‌బాల్స్ నమోదయ్యాయి? ఎన్నిమొక్కలు నాటాల్సి ఉంటుందో బిసిసిఐ వివరాలను బట్టిచూస్తే లక్షల్లోనే ఉన్నాయి. సిఎస్కే, గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన క్వాలిఫయర్ వన్‌లో 84 డాట్‌బాల్స్ వచ్చాయి.

ముంబయి ఇండియన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌మధ్య జరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఇరుజట్ల బౌలర్లుకలిపి 96 డాట్‌బాల్స్‌వేసారు. గుజరాత్‌ముంబయి మధ్యజరిగిన క్వాలిఫయర్2లో 67 డాట్‌బాల్‌సవేయగా చెన్నై,గుజరాత్‌మధ్య జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో కేవలం 45 డాట్‌బాల్స్ నమోదయ్యాయి. ఈ లెక్కన ప్లే ఆఫ్స్‌లోని నాలుగు మ్యాచ్‌ల్లో మొత్తం 292 డాట్‌బాల్స్‌నమోదయ్యాయి. అంటే 292 డాట్‌బాల్స్‌కు 500 మొక్కలుచొప్పున బిసిసిఐ మొత్తం 1.46 లక్షలమొక్కలు నాటాలి. ఈ డాట్‌బాల్స్‌లో సింహభాగం ఆకాశ్‌మధ్వాల్, మహ్మద్‌షమీ, రషీద్‌ఖాన్, మతీశాపతిరణలదే. బిసిసిఐ చేపట్టిన ఈ కొత్త కార్యాచరణకు అన్ని వర్గాలనుంచి మద్దతు లభిస్తోంది. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలుచేపట్టాలనికోరుతున్నారు. ఐపిఎల్‌ఫైనల్‌లోచెన్నై సూపర్‌కింగ్‌స చివరి బంతికి విజయం సాధించి ఐదో టైటిల్‌ను ముద్దాడిన సంగతి తెలిసిందే.

# 45రోజుల్లో కొత్తకమిటీ వేయకపోతే సస్పెన్షన్!

## రెజ్లర్ల ఆందోళనకు ప్రపంచ సమాఖ్య మద్దతు

**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్‌సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టుచేయాలని అగ్రశ్రేణి రెజ్లర్లుచేస్తున్న ఆందోళనలకు ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య సంపూర్ణ మద్దతుప్రకటించింది. గతనెలరోజులుగా ఢిల్లీలో స్టార్ రెజ్లర్లు చేస్తున్న ఆందోళనలను ఎవరూ పట్టించుకోకపోవడంపై యుడబ్ల్యుడబ్ల్యు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే రెజ్లర్లపై పోలీస్ చర్యను తీవ్రంగా ఖండించింది. టాప్‌స్టార్లపై పోలీస్‌జులుంపై విచారం వ్యక్తంచేసింది. గడచిన కొన్నినెలలుగా భారత్‌లోని రెజ్లర్ల నిరసన కార్యక్రమాలు నిశితంగా గమనిస్తోందని ప్రకటించింది. గతంలోప్రకటించినట్లుగా 45రోజుల్లోగా డబ్ల్యు ఎఫ్‌ఐకి ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం ఏర్పాటుచేయకపోతే సస్పెన్షన్ వేటు తప్పదని ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య హెచ్చరించింది. ఆ తర్వాత రెజ్లర్లు నిష్పాక్షికంగా తటస్థ జెండా కిందకు వస్తారని, రెజ్లర్లనిరసనల దృష్ట్యానే ఈసారి ప్రపంచ రెజ్లింగ్‌సమాఖ్య న్యూఢిల్లీలోనిర్వహించాల్సిన ఆసియా రెజ్లింగ్‌పోటీల వేదికను మార్చాలని నిర్ణయించినట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ప్రకటించింది.



# కోకిలా బెన్ ఆసుపత్రికి ధోనీ

**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్‌కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ త్వరలో ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలోచేరి తన మోకాలి గాయానికి సంబంధించి పలు టెస్టులుచేయించుకోవాలని నిర్ణయించాడు. టెస్టులకు సంబందించిన రిపోర్టులు వచ్చాక ధోనీ సర్జరీకి వెళతాడా లేదా అనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఐపిఎల్‌లో మోకాలి గాయంతో బాధపడుతున్నా కెప్టెన్‌కూల్ జట్టు విజయానికి విశేష కృషిచేసాడు. చేపాక్ మైదానంలో సిస్కే చివరిలీగ్‌మ్యాచ్ ముగిసాక ధోనీ మైదానం అంతా కలియతిరిగాడు. అభిమానులవైపు సియెస్కే జెర్సీలు విసిరాడు. ఈ క్రమంలో దోనీ తన మోకాలికి ఒక క్యాప్ ధరించి కనిపించాడు.

ఇందుకు సంబంధించి ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.ఇటీవలే ఇర్ఫాన్‌పఠాన్ దోనీని మర్యాదపూర్వకంగా కలిసాడు. అప్పుడు కూడా ధోనీ తన మోకాలికి క్యాప్‌ధరించి కనిపించాడు. గాయం నుంచి త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. శరీరం సహకరిస్తే వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉంటానని ధోనీ సూచనప్రాయంగా చెప్పాడు.

# టిటిడి ఆలయంలో ఐపిఎల్‌ట్రోఫీతో సిఎస్కే పూజలు



**చెన్నై:** ఐపిఎల్ 2023 విజేతగా నిలతిచిన చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ సభ్యులు టైటిల్‌ట్రోఫీని తీసుకుని చెన్నైలో టిటిడి నిర్మించిన వెంకటేశ్వరస్వామి గుడికివెళ్లిప్రత్యేక పూజలునిర్వహించారు. ట్రోఫీని ఆ దేవదేవుడి పాదాలచెంత ఉంచి పూజలునిర్వహించారు. గతంలో ముంబయి ఇండియన్స్ ఐపిఎల్ టైటిల్ గెలిచిన సమయంలోకూడా నీతా అంబానీ శ్రీకృష్ణుడి ఆలయానికి వెళ్లిట్రోఫీకి పూజలునిర్వహించారు. తమజట్టు ఐదో టైటిల్ గెలవడంఆస్వామి కృపవల్లనేనని సిఎస్కే మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ నుంచి తిరిగి రాగానే దైవదర్శనానికి వ ఎళ్లారు. టినగర్‌లోని తిరుమల తిరుపతి ఆలయంలో ఐపిఎల్ ట్రోఫీకి పూజలునిర్వహించారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్‌అవుతోంది. అయితే ట్రోఫీతో గుడికి అనవసరం అని కొందరు చెపుతుంటే మరికొందరు వెళితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. చెన్నై జట్టు ఈసారి ఫేవరేట్స్‌కాకపోయినా టైటిల్ గెలిచిందని గుర్తుచేస్తున్నారు. ఈసారి ఆరంభంలో ఓటములు ఎదురైనా కీలక ఆటగాళ్లు గాయాలబారినపడినా ధోనీసేన సమిష్టి పోరాటంతో టైటిల్ గెలిచింది. సిఎస్కే విజయాన్ని ద్రవిడ మోడల్ విజయం అంటూ డిఎంకె మంత్రులు వేడుకలు నిర్వహించారు. ఐపిఎల్‌ట్రోఫీని చెన్నైకి తెచ్చాక టిటిడి ఆలయంలో వెంకటేశ్వరస్వామి ముందు ఉంచి పురోహితులు ప్రత్యేకపూజలు నిర్వహించిన వైనాన్ని విడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువెత్తించారు సిఎస్‌కేఫ్యాన్స్.

# వాణిజ్యం

# పసిడి ధరలకు యుఎస్ డెట్ సీలింగ్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, మే 31:** అమెరికా డెట్ సీలింగ్ ఒప్పందం ఇప్పుడు చాలా కీలకంగా మారింది. ఈ క్రమంలో దాని ప్రభావం బంగారం ధరలపై కూడా భారీగా ఉంటుందని తెలుస్తోంది. అంచనాల ప్రకారం, రానున్న కాలంలో దాదాపు 25శాతం మేర పెరగొచ్చని ఒక అంచనా. డెట్ సీలింగ్ ఖరారు తర్వాత గోల్డ్ ధరలు పెరుగుతాయని గ్లోబల్ స్థూల-పెట్టుబడి సంస్థలో పోర్ట్‌ఫోలియో మేనేజర్ వెల్లడించారు. నిపుణుల అంచనా ప్రకారం, ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకుంటాయని తెలుస్తోంది. ఈ క్రమంలో గ్లోబల్ బ్యాంకులు తమ విదేశీ నిల్వల కోసం బంగారంపై ఎక్కువ మొగ్గు చూపుతాయని, బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌లో గోల్డ్ హోల్డింగ్‌ల వాటాను చారిత్రక సగటు 40శాతానికి పెంచినట్లయితే, బంగారం ధర ఔన్స్‌కి 25శాతం పెరిగి 2500 డాలర్ల వరకు పెరగవచ్చని తెలుస్తోంది. ఇదే సమయంలో డెట్ సీలింగ్ చర్చలు పరిష్కారానికి వస్తున్న తరుణంలో మార్కెట్లో సెక్యూరిటీల కొనుగోలు



ధరలు తగ్గుతాయని, ఇదే క్రమంలో బ్యాంకులపై ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలుస్తోంది. దీర్ఘకాలంలో వడ్డీరేట్లు కూడా పెరిగే అవకాశం ఉంది. 1971లో గోల్డ్‌స్టాండర్డ్ ముగిసిన తర్వాత కూడా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం కొనసాగించిన విషయం విదితమే. అయితే విదేశీ సెంట్రల్ బ్యాంకులు మళ్లీ తమ వైఖరిని మార్చుకున్నాయి. బంగారానికి కొనుగోలుదారులుగా ఉన్నారు. దీనికి తోడు ద్రవ్యోల్బణం సమయంలో అనేక మంది పెట్టుబడిదారులు తమ డబ్బును బంగారం వంటి సేఫ్ మార్గాల్లోకి మళ్లించడం కూడా గోల్డ్ ధరల పెరుగుదలకు కారణంగా నిలిచింది.

# అన్‌రిజిస్టర్డ్ అడ్వయిజర్లకు సెబి వార్నింగ్

**ముంబై, మే 31:** పెట్టుబడిదారుల ఇన్వెస్ట్‌మెంట్‌ను సురక్షించడం కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సందర్భోచితంగా పలు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి సంచలన మార్పువైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సెబి వద్ద రిజిస్టర్ కాకుండా ఇన్వెస్ట్‌మెంట్ సలహాలు ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇండియన్ కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ పరిధిలో నమోదు కాని పెట్టుబడి సలహాదారులపై కొరడా ఝుళిపించేందుకు సెబి రెడీ అవుతున్నట్లు కూడా సమాచారం. ఇందుకోసం కొన్ని ప్రత్యేక నిబంధనలు



అమలు చేసేందుకు సెబి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్ పర్సన్ మధాబి పూరి బుచ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. ముంబైలో అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా కొత్త కార్యాలయాన్ని ప్రారంభం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధాబి మాట్లాడారు. సెబి వద్ద రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైసర్స్‌ను అడ్డుకునేందుకు ఏదైనా విధానం ఉందా అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 'సమ్‌తింగ్ కుకింగ్. వెయిట్ ఫర్ సమ్ టైమ్' అంటూ కొత్త నిబంధనలు ప్రవేశపెట్టనున్నట్లు హింట్ ఇచ్చారు. రెగ్యులేటర్ వద్ద నమోదు కాకుండా సలహాలు ఇస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు, ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లూయెన్సర్‌లపై సెబి కఠినంగా వ్యవహరిస్తోంది. మోసపూరిత విధానాల ద్వారా ప్రజలసొమ్మును ఇష్టం వచ్చినట్లు వివిధ స్టాక్స్‌లోకి మళ్లించడం ద్వారా సలహాదారులు లబ్ధి పొందడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

# మూడో వంతుకు తగ్గిన ట్విట్టర్ విలువలు: ఫిడెలిటీ

**వాషింగ్టన్, మే 31:** గత యేడాది కార్పొరేట్ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశాల్లో ట్విట్టర్ కొనుగోలు ఒకటి. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఈ కంపెనీని 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్నారు. కానీ దాని విలువ ఇప్పుడు కొన్న మొత్తంలో మూడో వంతుకు పడిపోయినట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ ఫిడెలిటీ తెలిపింది. ఈ ఫిడెలిటీకి స్వయంగా ట్విట్టర్‌లో ఈక్విటీ వాటాలున్నాయి. ట్విట్టర్ తాను చాలా ఎక్కువ ధర పెట్టి కొన్నానని స్వయంగా ఎలాన్ మస్క్ గతంలో అన్నారు.



ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ, ట్విట్టర్ విలువ తాను కొన్న మొత్తంలో సగం కూడా ఉండదని బాహాటంగానే చెప్పారు. తాజాగా ఫిడెలిటీ అదే చెప్పింది. అయితే ట్విట్టర్ విలువను ఎలా లెక్కగట్టారనే విషయాన్ని మాత్రం ఫిడెలిటీ వెల్లడించలేదు. ఫిడెలిటీ తొలుత ట్విట్టర్‌లోని తమ వాటాల విలువను కొన్ని ధరతో పోలిస్తే గత నవంబరులో 44 శాతానికి తగ్గించింది. డిసెంబరు, ఫిబ్రవరి వాటాల విలువ మరింత తగ్గినట్లు తెలిపింది. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసే నాటికే కంపెనీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. మస్క్ చేతికి వచ్చిన తర్వాత అవి మరింత ఎక్కువయ్యాయి. ట్విట్టర్‌లో ఆయన చేసిన మార్పుల నేపథ్యంలో కొన్ని కంపెనీలు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ఆపేశాయి. దీంతో అడ్వర్టైజ్‌మెంట్‌ల ద్వారా వచ్చే ఆదాయం 50శాతానికి పడిపోయిందని మస్క్ స్వయంగా అప్పట్లో ప్రకటించారు.

# ఎస్‌బ్యాంకు లోగో మార్పు

**ముంబై, మే 31:** కష్టమర్లకు చేరువయ్యే దిశగా ప్రైవేట్ రంగ ఎస్‌బ్యాంకు మార్కెటింగ్‌పై మరింతగా దృష్టిపెడుతోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి ప్రకటనలపై 30శాతం అధికంగా వెచ్చించనున్నట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిపుణ్ కౌశల్ తెలిపారు. జూన్ 20 నుంచి ప్రారంభించే ప్రచార కార్యక్రమాలు ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరు వరకు కొనసాగనున్నట్లు ఆయన వివరించారు. తమ రిటైల్ కార్యకలాపాలు కీలక స్థాయికి చేరుకున్నాయని, ఇకనుంచి లాభదాయకత పెరగగలదని చెప్పారు. ఎస్ బ్యాంకు కొత్త లోగోను ఆవిష్కరించిన సందర్భంగా కౌశల్ ఈ విషయాలుతెలిపారు. స్వల్ప మార్పులతో ఎస్ బ్యాంకు తమ కొత్త లోగోను ఆవిష్కరించింది. బ్యాంకు ప్రస్తుత ప్రస్థానాన్ని ప్రతిబింబిస్తూ టిక్ స్థానంలో పైకెగిరేపక్షిని తలపించలా మార్పులుచేశారు.




# రెనాల్ట్ ఇండియా అమ్మకాలు రయ్..రయ్..

**ముంబై, మే 31:** ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ ఇండియా విక్రయాల్లో సరికొత్త మైలురాయిని అధిగమించింది. దేశంలో 9 లక్షల వాహనాల విక్రయాలను అధిగమించినట్లు రెనాల్ట్ ప్రకటించింది. తద్వారా ఈ ఘనతను సాధించిన దేశంలోని స్మాలెస్ట్ అండ్ ఫాస్టెస్ట్ కార్‌మేకర్లలో ఒకటిగా అవతరించింది. గత ఫిబ్రవరిలో 8 లక్షల సేల్స్ మార్క్‌కు చేరింది. త్వరలోనే కొత్త డస్టర్ లాంచ్‌కు సన్నద్ధమవుతున్న క్రమంలో ఈకీలక విక్రయ మైలురాయిని చేరుకోవడం విశేషం. పదకొండేళ్ల క్రితం 2012లో భారత దేశంలోకి ఎంట్రీ ఇచ్చింది రెనాల్ట్. కైగర్, ట్రైబర్, క్విడ్‌లాంటి కార్లతో కస్టమర్లను ఆకట్టుకుంటోంది. ముఖ్యం




గా 2015లో క్విడ్ రాకతో మరింత పాపులర్ అయింది. ప్రస్తుతం భారతదేశంలో సేల్ అవుతున్న మూడు రెనాల్ట్ కార్లలో క్విడ్ ఒకటి. త్వరలోనే డస్టర్ ఎస్‌యువిని భారత మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. అంతేకాకుండా రాబోయే సంవత్సరాల్లో భారత దేశంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియా తమకు టాప్ 5 మార్కెట్‌లలో ఒకటి. గత కొన్నేళ్లుగా దేశంలో బలమైన మార్కెట్‌ను సాధించామని రెనాల్ట్ ఇండియా ఆపరేషన్స్ కంట్రీ సిఇఒ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్‌రామ్ మామిళ్లపల్లె తెలిపారు.

# షియామీతో ఫోన్‌ల తయారీకి డిక్సన్ డీల్

**న్యూఢిల్లీ, మే 31:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీ డిక్సన్ టెక్నాలజీస్ చైనా మొబైల్ ఫోన్ బ్రాండ్ షియామీతో భాగస్వామ్యం చేసుకోనున్నట్లు తెలిసింది. షియామీ ఫోన్‌ల తయారీతో పాటు ఎగుమతుల కోసం ఇరు సంస్థల మధ్య భాగస్వామ్యం కోసం చర్చలు జరుగుతున్నాయని, అవి ముగిసిన అనంతరం భాగస్వామ్యం గురించి అధికారికంగా



వెల్లడించనున్నట్లు డిక్సన్ టెక్నాలజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. భారత ఎలక్ట్రానిక్ తయారీ రంగం పుంజుకుంటున్న ధోరణి సానుకూలంగా ఉంది. దేశీయంగానే కాకుండా గ్లోబల్ బ్రాండ్లు కూడా మొబైల్ ఫోన్ తయారీ, సరఫరా కోసం గణనీయంగా పెట్టుబడులను పెడుతున్నాయి. రానున్న కొన్నేళ్లలో దేశీయ ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమ మరింత సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని డిక్సన్ టెక్నాలజీస్ వైస్ ఛైర్మన్, మేడీ అతుల్ బి లాల్ అన్నారు. షియామీ ప్రస్తుతం భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో విజయవంతమైన బ్రాండ్‌గా కొనసాగుతోంది. నాణ్యత, ట్రాక్ రికార్డ్ ద్వారా దేశంలోని వినియోగదారుల నుంచి మంచి ఆదరణ ఉంది. ముఖ్యంగా కేంద్ర మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా సంస్థ కార్యకలాపాలను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. ఇరు సంస్థల మధ్య భాగస్వామ్యం కుదిరించిన తర్వాత డిక్సన్ ఈ యేడాది ఆగస్టు నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని భావిస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 31:** స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల మద్దతు లభించలేదు. ఫలితంగా నెలసిరీస్‌కు మార్కెట్లునష్టాలతో ముగింపు పలికాయి. అమెరికాలో అప్పుల పరిమితి పెంపు బిల్లు బుధవారం రాత్రి ఓటింగ్‌కు రానుండడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అప్రమత్తత నెలకొంది. చివరికి సెన్సెక్స్ 346.89 పాయింట్లు క్షీణించి 62,622.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 99.45 పాయింట్లు నష్టపోయి 18,534.40 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీఎయిర్‌టెల్, ఏసియన్‌పెయింట్స్, టెక్‌మహీంద్రా, టాటా మోటార్స్ కోటక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.